ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 353 పేజీలు: 10+4 వెల: 6.50

పరువునష్టం కేసులో రాహుల్‌కు ఊరట 3

ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష 5



# ట్రంప్ 2.0 పట్టాభిషేకం

సోమవారం కేపిటల్ రొటుండాలో పదవీ ప్రమాణం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

### అమెరికా 47వ అధ్యక్షుడుగా పదవీప్రమాణం చేసిన ట్రంప్

### ఆయనతో ప్రమాణం చేయించిన సుప్రీం చీఫ్ జస్టిస్ జాన్ రాబర్ట్స్

### ఉపాధ్యక్షుడుగా జెడివాన్స్ ప్రమాణం

### కేపిటల్ రొటుండాలో అట్టహాసంగా జరిగిన వేడుకకు హాజరైన మాజీ అధ్యక్షులు ఒబామా, క్లింటన్, జార్జిబుష్, ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్ బర్గ్ తదితరులు

### భారత్ తరపున హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్

**వాషింగ్టన్‌డీసీ, జనవరి 20:** అమెరికా 47వ అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. డొనాల్డ్‌జాన్ ట్రంప్ అనునేను అమెరికా రాజ్యాంగం పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తానని, రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలను పాటిస్తూ అమలుకు చిత్తశుద్ధితోపనిచేస్తానంటూ తన ప్రమాణాన్ని చదివారు. అమెరికా సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్‌ట్రంప్ చేత ప్రమాణం చేయించారు. ఎడమచేతిని పైకి ఎత్తిచూపుతూ మరో చేతిని బైబిల్‌గ్రంథంపై ఉంచి ట్రంప్ తన ప్రమాణం కొనసాగించారు. 1861లో అబ్రహాం లింకన్‌ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలోపట్టుకుని ట్రంప్ ప్రమాణస్వీకారంచేసి బాధ్యతలు స్వీకరిస్తున్నట్లుప్రకటించారు. అంతకుముందు ఉపాధ్యక్షుడు జెడివాన్స్‌చేత సుప్రీం చీఫ్‌జస్టిస్‌ప్రమాణంచేసారు. క్యాపిటల్ హిల్స్‌లోని రోటుండా హాలులో క్రిక్కిరిసిన అతిథులమధ్య డొనాల్డ్‌ట్రంప్‌ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో దేశవిదేశాలనుంచి వచ్చిన అతిథులు, సెనేటర్లు, రిపబ్లికన్ ప్రతినిధులు మొత్తం హాజరు అయ్యారు. అంతకుముందు సాంప్రదాయబద్ధంగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసేందుకు శ్వేతసౌధానికి వెళ్లిన ట్రంప్‌కు బైడెన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. తేనీటి విందు అనంతరం వాషింగ్టన్‌డీసిలోని క్యాపిటల్‌హిల్ రోటుండా ఇండోర్‌కు ఒకే వాహనంలో బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలోపలువురు మాజీ అధ్యక్షులు సతీసమేతంగా వచ్చారు. బిల్‌క్లింటన్,

>>2

## అమెరికాలో ఇక స్వర్ణయుగం


### 'అమెరికా ఫస్ట్' అనేదే మా నినాదం

### అక్రమ వలసదారుల కట్టడికి మెక్సికో సరిహద్దులో అత్యవసర పరిస్థితి

### అధ్యక్షునిగా తొలి ప్రసంగంలో ట్రంప్

**వాషింగ్టన్‌డీసి, జనవరి 20:** అమెరికాలో స్వర్ణయుగం మళ్లీప్రారంభం అయిందని, చరిత్రలో ఈరోజు ఎంతో ముఖ్యమైనదని ప్రజలకు స్వేఛ్ఛా వాయువులు పీల్చుకునే

>>2



## సంజయ్ రాయ్‌కు జీవితఖైదు



### మృతురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు

### దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా హత్యాచారం కేసులో నిందితునికి ఉరిశిక్ష వేయాలని పలువురి డిమాండ్

### అత్యంత అరుదైన కేసు కానందున జీవిత ఖైదు మాత్రమే విధిస్తున్నట్లు తెలిపిన జడ్జి

**కోల్‌కత్తా, జనవరి 20:** నగరంలోని రాధాగోవింద్‌కర్ ఆసుపత్రిలో గత ఏడాదిజరిగిన పిజివైద్యవిద్యార్థిని హత్యాచారం కేసులో ఏకైక నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్‌కు స్థానికకోర్టు జీవితఖైదు శిక్ష విధించింది. ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రానందున నిందితుడికి మరణశిక్ష వర్తించదని న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ అన్నారు. అలాగే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం రూ.17 లక్షలరూపాయలు మృతురాలి తల్లితండ్రులకు ఇవ్వాలని ఆదేశించింది. అయితే కోర్టురూమ్‌లోనే ఉన్న ఆమె తల్లితండ్రులు ముకుళిత హస్తాలతో తమకు పరిహారం వద్దని న్యాయం కావాలని కోరారు. చట్టప్రకారం ఉన్న అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఆదేశాలిచ్చామని ఎప్పుడు అవసరం అనిపించినా ఆ సొమ్ము వాడుకోవచ్చున్నారు. అయితే జడ్జి మరోవివరణ ఇస్తూ మృతురాలి కుటుంబం ఈ మొత్తం తమ కుమార్తె హత్యాచారానికి పరిహారంగా ఇస్తున్న సొమ్ముగా భావించవద్దనిసూచించారు. భారతీయ న్యాయ సంహిత పరిధిలో అత్యాచారం హత్య సెక్షన్ల కింద విచారణ జరిపి శిక్ష విధించారు.

>>2

## జ్యూరిచ్‌లో ఇద్దరు సిఎంల భేటీ

### దావోస్ వెళ్తూ జ్యూరిచ్ విమానాశ్రయంలో దిగిన తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్, చంద్రబాబు

### ఉభయ రాష్ట్రాల అభివృద్ధిపై ఇద్దరు కొద్దిసేపు సమావేశం

### తర్వాత మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి దావోస్ వెళ్లిన సిఎం రేవంత్



సోమవారం జ్యూరిచ్ విమానాశ్రయం వద్ద భేటీ అయిన తెలుగు సిఎంలు రేవంత్, చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి20:** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణ మధ్య పెట్టుబడుల సేకరణ రేస్ మొదలైంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్‌ను టార్గెట్ చేసుకున్నారు. తమ తమ రాష్ట్రాలకు పెట్టుబడులు ఆకర్షించడానికి పోటీపడుతున్నారు. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ రేవంత్ రెడ్డి జ్యూరిచ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా జ్యూరిచ్ విమానాశ్రయంలో చంద్రబాబును రేవంత్ రెడ్డి కలిశారు. ఈ భేటీకి తెలంగాణ ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి ఐటీ.విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు హాజరయ్యారు. రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ముఖ్యమంత్రుల మధ్య చర్చ జరిగింది. జ్యూరిక్ విమానాశ్రయంలో సీఎంచంద్రబాబు నాయుడు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు స్వాగతం పలికారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌కు చేరుకుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి బృందానికి జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యంలోని ప్రతినిధి బృందం కూడా అదే సమయంలో అక్కడికి చేరుకుంది. జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో కలుసుకున్న తెలుగురాష్ట్రాల సీఎంలు,మంత్రులందరూ కాసేపు ముచ్చటించుకున్నారు. రెండు రాష్ట్రాల బృందాలు ఫోటోలు దిగారు. దావోస్ సదస్సు తొలి రోజున పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమవుతారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే నిర్దిష్టమైన భవిష్యత్తు ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రత్యేకంగా దృష్టి సారించింది. అందులో భాగంగానే భారీ పెట్టుబడుల లక్ష్యంతో పలు ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో తెలంగాణ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరుపనుంది. కాగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రతినిధి బృందం జ్యూరిచ్ నుంచి దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుకు రైలులో బయల్దేరి వెళ్లారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి రైలులో పక్కపక్కనే కూర్చొని జ్యూరిచ్ నుంచి దావోస్ వరకు జరిగిన ప్రయాణంలో దారి పొడవునా స్విట్జర్లాండ్‌లోని పలు ప్రాంతాలను వీక్షించారు. ఒక రోజు

>>2

## యాసంగి నుంచే పంటల బీమా

### రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కేంద్రం అమలు చేస్తున్న పంట బీమా పథకాన్ని తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజన్ నుంచి వర్తింపచేసేందుకు రాష్ట్ర సర్కార్ సన్నాహాలు చేస్తున్నది. ఈ నెల 26 నుండి రైతు భరోసా నిధులు జమ చేసిన తదుపరి పంటల బీమాపై కసరత్తు చేయనుంది. ఇందుకు అనుగుణంగా రైతులకు ఉచితంగా పంటల బీమా సదుపాయం కల్పించేందుకు ఫిబ్రవరి మొదటి వారంలో వివిధ బీమా కంపెనీలతో వ్యవసాయ శాఖ సమావేశం కానున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. పంటల బీమా కోసం నిర్వహించే టెండర్లలో బీమా కంపెనీలు కోట్ చేసే ప్రీమియం ధరలను బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. పంటల బీమా కోసం రైతులు చెల్లించే బీమా ప్రీమియం వాటాను కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడానికి ముందుకు వచ్చింది. దీంతో రైతులకు పైసా ఖర్చు లేకుండానే ఉచితంగా పంటలబీమా అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలో అమలు చేసే పంటల బీమా పథకంలో కేంద్ర వాటాకు తోడు, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలతోపాటు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను రాష్ట్రసర్కారే భరించనుంది.వ్యవసాయ శాఖ అంచనాల మేరకు వానా కాలం, యాసంగి రెండు సీజన్లకు కలిపి 1,300 కోట్ల రూపాయల మేర ప్రీమియం రూపంలో బీమా కంపెనీలకు చెల్లించాల్సి ఉంటుందని అంచనా వేస్తోంది. అందుకోసం ఇప్పటికే ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్లో ప్రభుత్వం ఈ మేరకు నిధులు కేటాయించింది. ఈ బీమా ప్రీమియంలో రైతుల వాటాగా దాదాపు రూ.300 కోట్లు మేర ఉంటుందని అంచనా కాగా ఈ ప్రీమియంను కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించి రైతులకు ఉచితంగా పంటల బీమా అమలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కాగా రాష్ట్రంలో

>>2

## 1.5 బి.టబొగ్గు ఉత్పత్తి లక్ష్యం

### 2030 నాటికి అభివృద్ధి లక్ష్యాలు నిర్ణయించినట్లు వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### గత పదేళ్లలో మైనింగ్ రంగాన్ని సంస్కరించాం

### ఒడిశాలోని కోణార్క్‌లో జరిగిన జాతీయ సదస్సులో ప్రసంగించిన కిషన్‌రెడ్డి



కోణార్క్‌లో జరిగిన జాతీయ సదస్సులో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి20:** పారిశ్రామిక అభివద్ధి, మౌలిక సదుపాయాలు, ఆటోమొబైల్, పునరుత్పాదక విద్యుత్, ఆధునిక సాంకేతికత, తయారీ రంగం వంటి వివిధ రంగాల్లో బొగ్గుతోపాటు వివిధ ఖనిజాలు పోషించే పాత్ర అత్యంత కీలకం. గనుల రంగం లేకుండా దేశ ఆర్థిక కార్యకలాపాలు దాదాపు అసాధ్యమని చెప్పొచ్చునని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఒడిశాలోని కోణార్క్‌లో.. రాష్ట్రాల బొగ్గు,గనుల శాఖ మంత్రుల జాతీయ సదస్సులో ఆయన కీలక ప్రసంగం చేశారు. ప్రస్తుతం దేశంలోని 72 శాతం విద్యుదుత్పత్తి బొగ్గు ద్వారానే జరుగుతోందని, దేశంలో ఆర్థిక కార్యకలాపాలు, పారిశ్రామికీకరణ వేగంగా పెరుగుతోంది. దీనికి అనుగుణంగా విద్యుత్ అవసరాలు కూడా పెరుగుతున్నాయని తెలిపారు.అందుకే డిమాండ్లకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి మొత్తం విలువ దాదాపు1.86 లక్షలకోట్లు ఉంటుందని అంచనా. 2024లో 997 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని.2014తో పోల్చుకుంటే ఏకంగా

>>2



## ఒడిశాలో 1600 మె.వా థర్మల్ ప్లాంటు ఏర్పాటు

### నైనీ నుండి బొగ్గు ఉత్పత్తి: డి.సిఎం భట్టి

### కోణార్క్ సమావేశంలో ఒడిశా సిఎంతో భేటీ

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** సింగరేణి ఆధ్వర్యంలో ఒడిశాలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్‌గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం ఒరిస్సాలోని కోణార్క్‌లో సోమవారం జరిగిన జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఓ లేఖను

>>2

## కాళేశ్వరంపై నేటి నుంచి మళ్లీ విచారణ



### ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు హాజరు

### కెసిఆర్, హరీష్, ఈటలపై కూడా విచారణ?

### త్వరలో నోటీసులు ఇచ్చే అవకాశం

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులోని మేడిగడ్డ కుంగుబాటుపై జస్టిస్ పిసిఘోష్ విచారణ మళ్లీ మంగళవారం నుంచి మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేపట్టడమే కాకుండా ఫైనాన్స్ సెక్రటరీ ఐఎఎస్ అధికారిని మంగళవారం విచారణకు రావాలని నోటిసులు జారీచేసింది. గత సంవత్సరం

>>2


## చట్టసభల స్వల్ప సమావేశాలపై లోక్‌సభ స్పీకర్ అసంతృప్తి

### పాట్నాలో జరిగిన సమావేశంలో ఓమ్‌బిర్లా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** శాసన సభల సమావేశాల సంఖ్య తగ్గుతుండడం పట్ల లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయవలసిందిగా స్పీకర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. బిహార్‌లోని పాట్నాలో సోమవారం 85వ అఖిల భారత సభాపతుల సమ్మేళనం (ఎఐపిఒసి) ప్రారంభ సమావేశంలో బిర్లా ఆ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ శాసనసభ తన పూర్తి ఐదు సంవత్సరాల హయాంలో కేవలం 74 సమావేశాలు నిర్వహించిందనే వార్తల మధ్య ఆయన ఆ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పార్లమెంట్,రాష్ట్ర శాసనసభల్లో అంతరాయాల యోచన పట్ల కూడా లోక్‌సభ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సభ గౌరవాన్ని పరిరక్షించేందుకు మార్గదర్శక సూత్రాలు రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీలకు ఆయన విజ్ఞప్తి చేశారు. స్టాండింగ్ కమిటీలు మినీ పార్లమెంట్‌లు. వాటి పని తీరును పటిష్ఠం చేయవలసిన ఆవశ్యకత ఉంద్ధి అని ఓమ్ బిర్లా

>>2



పదవీ విరమణ చేసిన బైడెన్ దంపతులతో కొత్త అధ్యక్షుడు ట్రంప్ దంపతులు

# అమెరికాలో ఇక స్వర్ణయుగం

>> రోజు వచ్చిందని రెండోసారి అధ్యక్షపదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికాను ప్రపంచ వేదికపై మరింత గొప్పదేశంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని, అమెరికా ఫస్ట్ మా నినాదం ఎప్పటికీ మారదని ట్రంప్ అన్నారు. తాను ప్రమాణస్వీకారంచేసిన రోజును జాతీయ విముక్తిదినో త్సవంగా ఆయన అభివర్ణించారు. అనేక ఆటుపోట్లను తట్టుకుని మనదేశం నిలిచిందని,సమస్యలు సవాళ్లు అనేకం ఎదురయినా తట్టుకుని ధైర్యంగా నిలిచామన్నారు. నేటినుంచి అమెరికా ప్రజలకుస్వర్ణయుగం ప్రారంభం అయిందన్నారు. అమెరికా ఇక ప్రపంచదేశాలనుంచి మరింత గౌరవం పొందుతుందని, ముందు దక్షిణ అమెరికా సరిహద్దుల్లో జాతీయ అత్యవసరపరిస్థితిని ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. అక్రమ వలసలను అరికట్టి పత్రాలు లేని అక్రమవలసదారులందరినీ ఎంతటి ఒత్తిడి వచ్చినా సరే వెనక్కి పంపించేస్తామని, పత్రాలు లేనివారు అమెరికాలో నేరస్తులేనని నేరస్తులకు ఇక్కడ తావులేదన్నారు. విద్యా ఆరోగ్యరంగాల్లో అనేక సంస్కరణలు తీసుకురావాల్సి ఉందన్నారు. నేరాలుచేస్తున్నముఠాలతో మరింత కఠినంగా చర్యలుచేపడతామన్నారు. ఇకపై రెస్టారెంట్లలో కూడా కాల్పులు ఘటనలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలుంటాయన్నారు. ఉత్పత్తిరంగం ఏదేశ అభివృద్ధికి అయినా కీలకంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం అరికట్టి, దేశ ఆర్థికవృద్ధిని మరింతగాపెంపొందించేందుకు ఉత్పత్తిరంగానికి మరింత వెన్నుదన్నుగా నిలుస్తామని, దేశంలో విద్యుత్ వాహనాల తయారీని మరింతగా పెంచుతామన్నారు.

ప్రతిభావంతులకు మా ప్రోత్సాహం ఎంతో ఉంటుందని, ఎలాంటి వివక్షను చూపించబోనన్నారు. పర్యావరక్షణ పరిరక్షణ, వాతావరణంలో కాలుష్యఉద్గారాలు తగ్గింపుదిశగానే వెళతామని, ఆదిశగానే విద్యుత్ వాహన తయారీని చేపడతామన్నారు. అలాగే దేశం ఇంధనరంగపరంగా స్వయంసమృద్ధిని సాధించడంతోపాటు ప్రపంచ దేశాలకు అమెరికానుంచే చమురు, సహజవాయు ఎగుమతులు సాగే విధంగా మన ప్రణాళికలు ఉంటాయని, దిగుమతులకు చెక్‌పెట్టి ఎగుమతిచేసే స్థాయికి మన ఉత్పత్తులు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా అందరూ ఊహించనట్లుగానే ప్రపంచస్థాయిలో పది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల జారీని ప్రస్తావించారు. అమెరికాలో కేవలం రెండేరెండు వర్గాలు కొనసాగుతాయని, పురుషులు, మహిళలని మరో లింగ ఉత్పత్తికి తావులేదన్నారు. క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లను మహిళా క్రీడలకు అనుమతించనన్నారు. దేశరక్షణరంగాన్ని మరింతగా బలోపేతంచేస్తానని శపథంచేసారు. న్యాయవ్యవస్థనుప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఆ వ్యవస్థను కొందరు దుర్వినియోగంచేసారన్నారు. అందరికీ సమన్యాయం పద్ధతిలో సంస్కరణలు తెస్తామనిచెప్పారు. ఆ భగవంతుడు, అమెరికాప్రజల ఆశీస్సులతోనే ప్రాణాలనుంచి బయ టపడగలిగానని, అమెరికా ప్రజలమద్దతుతోమరిన్ని సంస్కరణల దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తానన్నారు.

ముందు అత్యవసరంగా మెక్సికో సరిహద్దుల్లో జాతీయ అత్యవసరస్థితిని ప్రకటిస్తు న్నట్లు ట్రంప్ అన్నారు. ఆప్రాంతానికి సాయుధ బలగాలను పంపిస్తామని, కోర్టు విచారణ తేదీలకు వేచి ఉండాలని, ఆశ్రయం పొందేవారికి హుకుం జారీ అవుతుందని అన్నారు. అలాగే బర్త్‌రైట్ పౌరసత్వం కూడా రద్దుచేస్తామని, న్యాయనిపుణుల సలహాలు తీసుకుని ఈజన్మతహ పౌరసత్వ నిర్ధారణపై కార్యాచరణకు వెళతామన్నారు. ముందుగా అమెరికా పారిస్ వాతావరణ ఒప్పందంనుంచి బయటకు వస్తామన్నారు. విదేశీ ఉత్పత్తులపై సుంకాలు తప్పవని అమెరికా పాలసీ ప్రకారం కేవలం రెండేరెండు లింగనిష్పత్తులకు గుర్తింపు ఉంటుందన్నారు. చమురు సహజవాయు ఉత్పత్తికిగాను జాతీయ ఇందన అత్యవసర స్థితిని కూడా అమలులోకి తెస్తామన్నారు. ఇప్పటికిప్పుడు గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ఆఫ్ అమెరికాగా నామకరణంచేస్తామని స్పష్టంచేసారు. అదేవిధంగా పనామాకాలువ, గ్రీన్‌ల్యాండ్‌లను వెనక్కితీసుకుంటామని ప్రకటించారు. అభివృద్ధిలో అమెరికా క్షీణతకు ఇక కాలం చెల్లిందని అతివాద, అవినీతి వ్యవస్థలను పూర్తిగాప్రక్షాళన చేసి అభివృద్ధిలో ముందుకు నడిపిస్తామని ట్రంప్ ప్రకటించారు.

## అమెరికా అధ్యక్షుని వార్షిక వేతనం 4 లక్షల డాలర్లు

**వాషింగ్టన్, జనవరి 20:** ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరిస్తున్న అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షడుగా డొనాల్డ్‌ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఇపుడు ఆయన జీతభత్యాలపై అందరికీ ఉత్కం ఠపెరిగింది సోషల్‌మీడియా సైట్లలో కూడా వీటిపైనే ఎక్కువ సెర్చింగ్‌కని పిస్తోంది. అధ్యక్షుడికి వచ్చే జీతభత్యాలు, ఇతర అలవెన్సులపై నెట్టింట సెర్చింజన్లు ఖాళీలేకుండా కొనసాగుతున్నాయి. దేశాధ్యక్షపదవి చేపట్టిన వారికి ఏడాదికి నాలుగు లక్షల డాలర్లుగా జీతం వస్తుంది. అంటే భారత కరెన్సీలో 3.36 కోట్ల రూపాయలు. నెలకు 28 లక్షలరూపాయ లు వేతనంగా అధ్యక్షుడికి లభిస్తుంది. ఇతర ఖర్చుల కింద మరో 50 వేల డాలర్లు అంటే రూ.42 లక్షలరూపాయలు లభిస్తుంది. ప్రయాణ ఖర్చులుగా లక్షడా లర్లు అంటే సుమారు 84 లక్షలు వినో దంకోసం 19 వేల డాలర్లు అంటే రూ.16 లక్షలు దేశాధ్యక్షుడికి చెల్లిస్తారు. అధ్య క్షుడుగా ఎన్నికైన వెంటనే కొత్త అధ్యక్షుడు వైట్‌హౌస్ అధికారిక నివాసంలోకి మారతారు. వారికి నచ్చినవిధంగా మార్చుకోడానికి ప్రభు త్వం లక్షడాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 84 లక్షలుచెల్లిస్తుంది. ఇక అధ్యక్షుడి అధికారిక పర్యటనలకోసం ఆదునిక సాంకేతికత, భద్రత కలిగిన ది బీస్ట్‌కారు, మెరైన్‌వన్ హెలికాప్టర్, ఎయిర్‌ఫోర్స్ వన్ విమానాన్ని ఉపయోగిస్తారు. దేశాధ్యక్షుడికి వంటచేసి పెట్టేందుకు ఎగ్జిక్యూ టివ్ చెఫ్ ఉంటారు. ప్లంబర్, ఫ్లోరిస్ట్ హౌస్ కీపింగ్ ఇలా ఇతర పనులుచేసేందుకు కనీసం 100 మందిసహాయకులు కూడా ఉంటారు. ఇక అధ్యక్షుడి పదవీకాలం పూర్తి అయిన తర్వాత మాజీ అధ్యక్షులకు ఏటా 2.30 లక్షల డాలర్లు అంటే సుమారు రూ.1.93 కోట్లు భారత కరెన్సీలోచూస్తే ఆ మొత్తం డాలర్లలో చెల్లిస్తారు. అది కేవలం పింఛన్ మాత్రమే. దీనితోపాటూరోగ్యబీమా, ప్రయాణసౌకర్యాలు లభిస్తాయి. ఇక దేశ ఉపాధ్యక్షుడుగా వచ్చిన నాయకుడికి 2.35 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.1.97 కోట్లు వార్షిక వేతనం లభిస్తుంది.

## పట్టుదలే అస్త్రంగా రెండోసారి పదవిలోకి డొనాల్డ్‌ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 20:** ఎన్నో ఆటుపోట్లు ఓటమి చవిచూసినా మళ్లీ ఓడినచోటే గెలవాలన్న ధైర్యం, కసి పట్టుదలతో రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్‌ట్రంప్ రెండోసారి అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించారు. ప్రచారంలోనూ వివాదాస్పద ప్రకటనలు, హామీలతో ట్రంప్ నిరంతరం వార్తల్లో నిలిచారు. మెక్సికో, కెనడాలపై 25శాతం సుంకాలు, మెక్సికోతో సరిహద్దు గోడనిర్మాణం, అక్రమ వలసలను కట్టడిచేస్తానని, గ్రీన్‌లాండ్‌ను కొనేస్తామని, కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగాచేరాలని ఇలా విభిన్న ప్రకటనలతో నిత్యం వార్తల్లో నిలిచిన ట్రంప్ ఎట్టకేలకు భారీ మెజార్టీతో గెలిచి రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా శ్వేతసౌధం లోకి అడుగుపెట్టారు. గ్రీన్‌లాండ్‌పనామాలను కొనుగోలుచేస్తామని, గల్ఫ్ ఆఫ్ మెక్సికోను గల్ఫ్ ఆఫ్ అమెరికా మారుస్తామన్న ప్రకటనలు ఇప్పటికీ ఆదేశాల్లో చిచ్చురేపాయి. మంచి వ్యాపారవేత్తగా కూడా పేరున్న డొనాల్డ్ ట్రంప్ కుటుంబనేపథ్యం కూడా విచిత్రంగానే ఉంది. న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో మేరీ, ఫ్రెడ్ దంపతులకు 1946 జూన్ 14వ తేదీ ట్రంప్ జన్మించారు. తండ్రి ఫ్రెడ్‌ట్రంప్ ఒక ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి. ఐదుగురు సంతానంలో ట్రంప్ నాలుగో కుమారుడు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలోని వార్టన్‌స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్‌లో 1968లో పట్టా పొదారు. తండ్రికంపెనీలోనే 1971లో బాధ్యతలుస్వీకరించిన ట్రంప్ అనంతరం ట్రంప్ ఆర్గనైజేషన్‌గాపేరుమార్చారు. హోటల్స్, రిసార్టులు,నిర్మాణ రంగం, క్యాసినోలు, గోల్ఫ్‌కోర్సుల్లో ప్రవేశించి తన వ్యాపార సామ్రాజ్యం దశదిశలా విస్తరించారు. 2004లో ది అప్రెంటిస్ రియాల్టీ టివిషోతో దేశం మొత్తం పాపులర్ అయిపోయారు. క్రీడాకారిణి మోడల్ ఇవానా జెలింకోవాను మొదట పెళ్లిచేసుకున్న ట్రంప్ 1990లో ఆమెకు విడాకులిచ్చారు. వీరికి డొనాల్డ్ జూనియర్, ఇవాంకా, ఎరిక్‌లు సంతానం. ఆ తర్వాత నటి మార్లా మార్పెల్స్‌ను 1993లో పెళ్లిచేసుకున్న ట్రంప్ 1999లో ఆమెతో విడాకులు తీసుకున్నారు. వీరి కుమార్తె టిఫానీ ట్రంప్. స్లోవేనియాకు చెందిన మాజీ మోడల్ మెలానియాను 2005లో ట్రంప్ పెళ్లాడారు. వీరికుమారుడు బారన్ విలియమ్‌ట్రంప్. కాగారిపబ్లికన్ పార్టీ తరపున 2016 అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన ట్రంప్ డెమొక్రటిక్ నేత హిల్లరీ క్లింటన్‌పై విజయం సాధించారు. 2020 ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓటమి చెందినట్రంప్ 2024లోనూ బరిలోకి దిగారు. డెమొక్రట్ అభ్యర్థి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై విజయం సాధించి రెండోసారి అధ్యక్షపీఠం కైవసంచేసుకున్నారు.

## 1.5 బి.ట బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

>> 76శాతం మేర ఉత్పత్తి పెరిగిందని పేర్కొన్నారు..2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా ఎలక్ట్రానిక్ వాహనాలు, క్లీన్ టెక్నాలజీ కోసం లిథియం, కోబాల్ట్, కాపర్ వంటి ఖనిజాలకు డిమాండ్ పెరుగుతోంది. అందుకే బొగ్గు,గనుల రంగంలో భారత ఆత్మ నిర్భరత సాధించడం మనకు అత్యంత అవసరమని తెలిపారు. 2015 కన్నా ముందు బొగ్గు, గనుల రంగం తీవ్ర సంక్షోభంలో ఉండేది. గనుల కేటాయింపులో న్యాయపరమైన సమస్యలు ఉండేవి. ప్రభుత్వానికి ఆదాయం కూడా సరిగ్గా ఉండేది కాదని పేర్కొన్నారు. కానీ మోడీ హయాంలో పరిస్థితి మారింది. 10 ఏళ్లలో ఈ రంగాన్ని పూర్తిగా సంస్క రించాం. దీని కారణంగా.. ఇవాళ బొగ్గు గనుల రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక రంగంగా మారిపోయిందన్నారు. వేలం వ్యవస్థను తీసుకురావడం వల్ల గనుల రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం వచ్చింది. ఇప్పటివరకు దాదాపు 442 బ్లాకులకు వేలం జరిగిందని తెలిపారు. 2015 నుంచి ఇప్పటివరకు వేలం (ఆక్షన్ ప్రీమియం) ప్రీమియం, రాయల్టీ రూపంలో దాదాపు 2.69 లక్షల కోట్లు రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాకు వెళ్లాయి. అదే 2004-2014 మధ్య కాలంలో.. రాష్ట్ర ప్రభుత్వాలకు సమకూరిన ఆదాయం రూ. 55,636 కోట్లు మాత్రమే. ఇదే కాకుండా గనుల పరిసరాల్లో ఉండే వారి సంక్షేమం కోసం 2015లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) పేరిట ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలకు పైగా డబ్బు జమ చేశామన్నారు.బొగ్గు ఉత్పత్తయ్యే రాష్ట్రాలకు రూ.31 వేల కోట్లు షేర్ చేశాం. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్టు ద్వారా 23 రాష్ట్రాల గనులు, జియాలజీ విభాగాలను మరింత పటిష్టం చేసేందుకు రూ.90 కోట్లు సాయం చేశాం. అలాగే రూ.40 కోట్లు గ్రాంట్ల రూపంలో కూడా ఇచ్చామని తెలి పారు. గనుల రంగంలో స్వయం సమృద్ధి తీసుకొచ్చేందుకు ఎంఎండీఆర్‌లో చాలా సంస్కరణలు తీసుకొచ్చింది. అదేవిధంగా క్యాప్టివ్ గనులు, మర్చంట్ గనుల మధ్య విబేధాలు తొలగించాలని చెప్పారు. తక్కువ సమయంలోనే..మేం 48 క్రిటికల్ మినరల్ బ్లాక్స్ కోసం వేలం పాటను ప్రారంభించాం. ఇందులో 24 బ్లాక్స్‌కు వేలం విజయవంతంగా పూర్తయింది. ఇప్పుడు ఐదో దశ వేలం ప్రారంభం కానుంది. అన్ని విడతల వేలంలోనూ మొత్తం ఇండస్ట్రీ ఉత్సాహంగా పాలుపంచుకుంది. రానున్న రోజుల్లోనూ ఈ ఉత్సాహాన్ని కొనసాగించాలి. దీంతోపాటుగా క్రిటికల్ మినరల్ మిషన్‌ను కూడా త్వరలోనే ప్రారంభించు కోబోతున్నామని తెలిపారు. ఇటీవల రియాద్ లో ఫ్యూచర్ మినరల్స్ ఫోరమ్-2025పేరుతో జరిగిన అంతర్జాతీయ సదస్సులో.. వివిధ దేశాల బొగ్గు, గనుల శాఖ మంత్రులందరూ కలిసి.. వాతావరణంలో సానుకూల మార్పులకోసం సుస్థిర మైనింగ్ అవసరంపై ప్రత్యేకంగా మాట్లాడాని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారతదేశ ప్రతినిధిగా తాను పాల్గొని గనుల్లో భద్రతతోపాటుగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వంటి అధునాతన సాంకేతికతను మన దేశంలో వినియోగిస్తున్న తీరును వివరించినట్లు తెలిపారు.

## కాళేశ్వరంపై నేటి నుంచి మళ్లీ విచారణ

>> డిసెంబరు మూడోవారం వరకు విచారణ ప్రక్రియ కొనసాగింది. 4 వారాల తరువాత ఆదివారం జస్టిస్ పిసిఘోష్ తిరిగి హైదరాబాద్ వచ్చారు. మేడిగడ్డతోపాటు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని అక్రమాలపై కూలకంశంగా విచారణ జరపడానికి ఎన్‌డిఎస్‌ఎ, విజిలెన్స్,కాగ్ నివేదికలు కూడా ఆయన స్వీకరించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజిలతోపాటు మల్లన్నసాగర్ వంటి ఇతర మౌళిక నిర్మాణాలపై కూడా జస్టిస్ పిసిఘోష్ సమగ్రసమాచారం సేకరించి క్రోడికరించినట్లు తెలిసింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన సమగ్ర నిర్మాణాలపై విచారణ ప్రక్రియ కొనసాగిస్తునే నివేదిక తయారీపై జస్టిస్ పిసిఘోష్ దృష్టిపెట్టారని తెలిసింది. ఇప్పటి వరకు జరిగిన విచారణపై ప్రాథమిక నివేదికను 253పేజీలతో కమిషన్ చైర్మన్ పీసీ చంద్రఘోష్ నివేదికను సిద్ధం చేశారు. విచారణ పూర్తయిన తర్వాత తుది నివేదిక ఇచ్చేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తున్నారు. ఫిబ్రవరినెల వరకు అధికారులు, కాంట్రాక్టు సంస్థల విచారణ పూర్తిచేయాలని నిర్ణయించింది. అనంతరం మార్చినెలలలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, నీటిపారుదల మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌ను కమిషన్ విచారణకు పిలవనుందని ప్రచారం జరుగుతోంది.పిసిఘోష్ విచారణ ముందుహాజరైన ఇంజనీర్ అధికారులు,మాజీఐఎఎస్‌లు, ప్రస్తుతం సర్వీసులో ఉన్నఐఎఎస్‌లు కాళేశ్వరం నిర్ణయాలకు బాధ్యులు ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బాధ్యుడని అతనివైపు వేలెత్తిచూపుతుండటంతో ఆయనకు కూడా నోటిసులు ఇచ్చి పిలవాలని భావిస్తున్నారు.

చివరకు మార్చినెలలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారణకు పిలిచే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. విచారణలో భాగంగా కాళేశ్వరం ఇంజనీర్లు, అధికారులు కేసీఆర్ పేరు చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకే నిర్ణయాలు తీసుకున్నామని ఒప్పుకున్నారు. దీంతో కేసీఆర్‌ను కూడా ప్రశ్నించాలని కమిషన్ నిర్ణయం తీసుకుంది. మార్చి నెలాఖరి కల్లా ప్రభుత్వానికి నివేదిక అందించేలా కమిషన్ చైర్మన్ కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు ఇంజనీర్లు, ఐఎఎస్ అధికారులు, డిజైనర్లను విచారించి స్టేట్‌మెంట్లను జస్టిస్ పిసిఘోష్ రికార్డు చేశారు. ఇక ఆనాటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలపై దృష్టిసారించింది. అందులో ప్రధానంగా కేసీఆర్ మంత్రి మండలిలో కీలకమైన ఆ ఇద్దరిని, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్, ఆనాడు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ ముఖ్యకార్యదర్శి ఐఎఎస్ అధికారి రామకృష్ణారావుకు సోమవారం నోటిసులు జారీచేశారు వాటర్ రిసోర్స్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వి. ప్రకాశ్‌ను మాజీ ఇఎన్‌సిలను కూడా మరోమారు బహిరంగ విచారణకు పిలువబోతున్నట్లు తెలిసింది.

## సంజయ్ రాయ్‌కు జీవితఖైదు

>> అంతకుముందు కోర్టులో రాయ్ తరపున తుదివిడత వాదనలు విన్నారు. తానీ నేరం చేయలేదని, తనను ఈకకేసులో ఇరికించారని, అనేక అంశాలను, సాక్ష్యాలను ధ్వంసంచేసారని, తానేకనుక ఈ నేరం చేసి ఉన్నట్లయితే నా రుద్రాక్షమాల తెగిపోయి ఉండేదని, నన్ను ఇరికించింది లేనిదీ మీరే నిర్ణయించాలని కోర్టుకురాయ్ నివేదించాడు. తనతో బలవంతంగా సంతకాలుచేయించుకున్నారని కూడా చెప్పాడు. నాకు వచ్చిన సాక్ష్యాధారాల ఆధారంగా నేను ఇపుడు తీర్పు ఇవ్వడానికి సిద్ధం అయ్యానని, నేను మీ వాదనను మూడు గంటలపాటు విన్నానని, మీన్యాయవాది మీకేసును వాదించారని, మీపై అభియోగాలు రుజువయ్యాయని, శిక్షపై మీ అభిప్రాయం మాత్రమే నేను వింటానని న్యాయమూర్తి అన్నారు. కోల్‌కత్తాపోలీసులనుంచి కేసును స్వీకరించి దర్యాప్తుచేపట్టిన తర్వాత సిబిఐ రాయ్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్‌చేసింది. ఆసుపత్రికి తరచూ వస్తూపోతూ ఉండే సివిక్‌వలంటీర్ అని సిబిఐ తరపున వాదించిన న్యాయవాది తన వాదనల్లో ఇది అత్యంత అరుదైన కేసుల్లోనే అరుదైనదని అందువల్ల రాయ్‌కి మరణశిక్ష వేయాలనికోరారు. డాక్టర్లు, సిబ్బంది, మానవహక్కుల సంఘాలప్రతినిదులు ఇతర అనేకమంది అన్నివర్గాలకు చెందినవారితో కోర్టు ఆవరణ మొత్తం నిండిపోయింది. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటుచేసారు. కోర్టు హాలులో మృతురాలి తల్లితండ్రులు మాట్లాడుతూ సిబిఐ దర్యాప్తుతో తమకు సంతృప్తిలేదని మరికొందరు కుట్రదారులను వెలికితీయలేదని న్యాయంముందుకు వారుసైతం రావాల్సిఉందేనని అన్నారు. కేవలం ఒకే ఒక్క వ్యక్తి ఈసంఘటనలో పాల్గొనలేదని సిబిఐ ఇతరులను పట్టుకోవడంలో విఫలం అయిందని అన్నారు. ఇలాంటి నేరస్తులకు జీవించే హక్కులేదని, అందువల్లనే ఇలాంటినేరాలు సొసైటీలో పునరావృతం కాకుండా మనం నిరోధించాలని మృతురాలి తల్లి అన్నారు. 34 ఏళ్ల పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో విగత జీవిగా అర్థనగ్నంగా పడింది. ఈసంఘటన దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. వైద్యులు, సిబ్బంది నిరవధిక సమ్మెలకు సైతం దిగారు. కాగా ఈకేసులో అరెస్టు అయిన కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పాండే, కళాశాల వద్ద ఉన్న పోలీస్ ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌ను పోలీసులు అరెస్టుచేసినా తర్వాత 90 రోజుల్లోపు ఛార్జిషీటు దాఖలుచేయకపోవడంతో వారికి బెయిల్ మంజూరయింది.

## జ్యూరిచ్‌లో ఇద్దరు సిఎంల భేటీ

>> ముందు తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్(జిఐఐఎస్) స్కూల్ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి విచ్చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస రెడ్డి, డీసీసీ ప్రెసిడెంట్ రోహిణ్ కుమార్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్, తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సింగపూర్ తెలుగు ప్రజల సమక్షంలో ఆహ్వానించారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనతో, స్వాగత గీతంతో ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో పలు రంగాలలో చేస్తున్న అభివృద్ధిని, తెలంగాణ ఔన్నత్యాన్ని భావితరాలకు అందించే ప్రణాళికను, ప్రపంచ దేశాలు రాష్ట్రం వైపు తలెత్తి చూసే సమయం ఆసన్నమైందని తెలిపారు. దానికి విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ, తెలుగు ప్రజల సహాయ సహకారాలు ఉండాలని చెప్పారు. ఆ తర్వాత ఐటీ మంత్రి శ్రీధర్ బాబు డిజిటల్ రంగంలో చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర సభ్యులు అతిథిలు అందరినీ తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) కమిటీ, సాంస్కృతిక కళాసారథి అధ్యక్షుడు కవుటూరు రత్నకుమార్, జీఐఐఎస్ ఛైర్మన్ అతుల్ తెముర్ణికల్ ఘనంగా సత్కరించారు. అంతకు ముందు తెలంగాణ కల్చరల్ సొసైటీ(సింగపూర్) అధ్యక్షులు గడప రమేశ్ స్వాగత ప్రసంగంతో తెలంగాణ కల్చరల్ సొసైటీ స్థాపన, తెలుగు సంప్రదాయాలు, ఆచారాలు, ఆధ్యాత్మిక తత్వాలను భావితరాలకు అందించే కృషిలో సొసైటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ మీద ప్రేమను చూపించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఇతర సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ వెన్నంటి ముందుండి నడిపించి, తమ సహాయ సహకారాలను ఎల్లవేళల అందించే వ్యవస్థాపక అధ్యక్షులు బండ మాధవ రెడ్డి, పూర్వ అధ్యక్షులు నీలం మహేందర్, ఎన్ఆర్ఐ సెల్ మంద భీంరెడ్డి, జీఐఏ గ్లోబల్ ఛైర్మన్ కల్వల విశ్వేశ్వర్ రెడ్డి తదితరులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. 2025 క్యాలెండర్( సింగపూర్ కాలమానం ప్రకారం)ను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారు.



సోమవారం పాట్నాలో జరిగిన స్పీకర్ల సదస్సులో లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా, అయ్యన్న పాత్రుడు, గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు

## లోక్‌సభ స్పీకర్ అసంతృప్తి

>> సూచించారు. 85వ ఎఐపిఒసికి రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, బీహార్ అసెంబ్లీ స్పీకర్ నంద్ కిశోర్ యాదవ్, బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, దేశం అంతటి నుంచి రాష్ట్ర శాసనసభల అధిపతులు హాజరయ్యారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సోమవారం ఉదయం ఓమ్ బిర్లాతో భేటీ అయ్యారు. కానీ '75వ రాజ్యాంగ వార్షికోత్సవం' రాజ్యాంగ విలువల పటిష్ఠతలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల కృషి అంశంపై రెండు రోజుల సమ్మేళనానికి ఆయన విచిత్రంగా గైర్‌హాజరయ్యారు. పిఆర్ఎస్ లెజిస్లేటివ్ అధ్యయనం ప్రకారం, కాలపరిమితి ముగుస్తున్న ఢిల్లీ శాసనసభ తన ఐదు సంవత్సరాల హయాంలో 74 సమావేశాలు నిర్వహించింది. అంటే సగటున ఏడాదికి 15 రోజుల సమావేశం అయిందని చెప్పారు. సభ సమావేశమైన రోజుల్లో అది సగటున మూడు గంటలు భేటీ అయింది. సభ తన హయాంలో కేవలం 14 బిల్లులు ఆమోదించింది. పూర్తి కాలం పనిచేసిన గత ఏ అసెంబ్లీకైనా అది అత్యల్ప సంఖ్య అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పాట్నాలో జరుగుతున్న 85వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ (ఎఐపిఓసి)లో తెలంగాణ శాసన బృందంపాల్గొంటున్నది. అఖిల భారత సభాపతుల సమ్మేళనంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి.నరసింహాచార్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ప్రారంభానికి ముందు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాసన బృందాలు మర్యాదపూర్వకంగా కలిశాయి.

## యాసంగి నుంచే పంటల బీమా

>> గ్రామం, ప్రాంతాన్న యూనిట్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పంటల బీమా అమలు చేయనున్నారు. అకాల వర్షాలతో నష్టం జరిగితే ఒక రకంగాను, కోత కోసి కల్లాల్లో ఉన్నప్పుడు నష్టం జరిగితే మరో రకంగా, స్వల్పంగా దిగుబడి వస్తే పరిహారం అందించేందుకు ఇంకో రకంగా ఆయా గ్రామాల పరిస్థితులకు అనుగుణంగా బీమా పరిహారాన్ని అమలు చేయాలని వ్యవసాయ శాఖ ఆలోచన చేస్తోంది. ఈ ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి గాను అవసమైన విధివిధానాలు ఖరారు చేయనుంది. ఇక ఈ యాసంగి సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రకృతి విపత్తులతో నష్టం జరిగితే రైతులకు పరిహారం అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తద్వారా యాసంగిలో ప్రకృతి వైపరీత్యాలు, నీళ్లు లేక పంటలు ఎండిపోయినా, అకాల వర్షాలు, వరదలు తో నష్టం జరిగినా ఈ పంటల బీమా ద్వారా ఆదుకునే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## దిగిపోతూ కూడా క్షమాబిక్ష ప్రసాదించిన బైడెన్

**వాషింగ్టన్, జనవరి 20:** అమెరికా అధ్యక్షపదవీకాలం మరికొన్ని గంటల్లో ముగుస్తున్న వేళ జోబైడెన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ట్రంప్ పదవిలోకి వచ్చిన తర్వాత బైడెన్ హయాంలోపనిచేసిన వారిపై కక్షసాధింపు చర్యలకు దిగకుండా పదవినుంచి దిగిపోయే కొన్ని గంటలముందుకూడా ఉత్తర్వులపై జోబైడెన్ సంతకాలుచేసారు. గతంలో ట్రంప్‌ను విమర్శించిన అమెరికా వైద్యనిపుణుడు డాక్టర్ ఆంటోని ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ తదితరులకు ముందస్తుక్షమాబిక్ష ఆదేశాలు జారీచేసారు. వీరితోపాటు క్యాపిటల్ హిల్ దాడులపై విచారణజరిపిన హౌస్‌కమిటీసభ్యులకూ ఉపశమనం కల్పించారు. ట్రంప్ అదికారంలోకి వచ్చిన తర్వాత వీరిపై ప్రతీకార చర్యలు తీసుకునేందుకు వీలులేకుండా చర్యలు తీసుకు న్నట్లు జోబైడెన్ తెలిపారు. కాగాట్రంప్ అధ్యక్షుడుగా సోమవారం పదవీబాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

## ట్రంప్ 2.0 పట్టాభిషేకం

>> హిల్లరీ క్లింటన్, జార్జిడబ్ల్యుబుష్, లారాబుష్ తదితరులు హాజరుకాగా బరాక్ ఒబామా హాజరయినప్పటికీ మిషెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందేప్రకటించారు. ప్రమాణస్వీకారం సందర్భంగా ముందుగా సంగీతకచేరిలు, మిలిటరీ పెరేడ్‌లు, ట్రంప్ మద్దతుదారుల ర్యాలీలతో క్యాపిటల్‌హిల్స్ మార్గాలన్నీనిండిపోయాయి.

### వారం - వర్జ్యం

తేది : 21-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి మ.12.40
చిత్త రా.11.36
వర్జ్యం : ఉ.5.53-7.41
దు.ఉ.9.04-9.49, 2) రా.10.34-11.19
శుభసమయం: ఉ.7.45-8.15
సా.4.50-5.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** గృహప్రవేశాది శుభకార్యాలను అనుకున్న విధంగా పూర్తి చేయగలుగుతారు. వస్తులాభం.

**వృషభం:** ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. పుణ్య క్షేత్రాలను సందర్శిస్తారు. మిత్రుల కలయిక.

**మిథునం:** ఉన్నతాధికారులతో మాట్లాడే టప్పుడు సంయమనం పాటించండి. విదేశీ పర్యటనలు.

**కర్కాటకం :** కొన్ని సందర్భాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నా యి. ధనలాభం.

**సింహం:** అన్యభాషలు నేర్చుకోవాలనుకునే మీ అభిలాష ప్రయుత్నం మీద సానుకూల పడుతుంది.

**కన్య :** వృథా ఖర్చులను సూచిస్తోంది. సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటారు. వాహన సౌఖ్యం

**తుల :** క్లిష్టతరమైన కార్యక్రమాలు మినహా తేలికగా సాగేటటువంటి వ్యవహారాల పైన దృషిని సారిస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు:** వ్యాపారస్థులకు మధ్యస్థ ఫలితాలు గోచరిస్తున్నాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** కీలకమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోండి.

**కుంభం:** అగ్రిమెంట్లు ముఖ్యమైన సంతకాలు చేసేటప్పుడు సాంకేతిక లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడండి.

**మీనం :** కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనా శైలి ఉంటుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఒడిశాలో 1600 మె.వా థర్మల్ ప్లాంటు ఏర్పాటు

>> ఆయనకు అందజేశారు. ఒడిశాలోని నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని అన్నారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉందని, దీంతో లాజిస్టిక్స్‌లో చాలా ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఆ లేఖలో తెలిపారు. ఎలక్ట్రికల్ పవర్ సర్వే నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్‌కు భారీ డిమాండ్ ఉంటుందన్నారు. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ, తుకుడ, హండప్ప, బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవని వెల్లడించారు. ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతో పాటు, సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కాల్పుల విరమణ ఒప్పందం షురూ

## బందీల మార్పిడి ప్రారంభం

### ముగ్గురు బందీలను విడుదల చేసిన హమాస్



**డెయిర్ అల్ బలా(గాజాస్ట్రిప్), జనవరి 20:** అమెరికా ఈజిప్టుఖతార్‌దేశాల మధ్యవర్తిత్వంతో అమలుకు వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందంలోభాగంగా హమాస్ తమ చెరలో ఉన్న ముగ్గురు ఇజ్రాయెల్ మహిళలను ఆదివారం విడుదలచేసింది. స్థానిక కాలమానం ప్రకారం8.30 గంటలకు ప్రారంభం కావాల్సిన ఖైదీల మార్పిడి మూడు గంటలు ఆలస్యం అయింది. హమాస్ బందీలపేర్లును వెల్లడించలేదని ఇజ్రాయెల్ మొండికేసింది. చివరకు 24 ఏళ్ల రోమి గోనెన్, 28 ఏళ్ల ఎమిలి దమారి, 31ఏళ్ల డోరాన్ స్టెయిన్ బ్రెచర్‌లను విడుదలచేస్తున్నట్లు హమాస్ ప్రకటించ చడంతో ఇజ్రాయెల్ హమాస్‌మధ్య కాల్పులు 11.15 గంటలసమయంలో ఆగిపోయాయి. ఆరువారాలపాటే ఈ తొలిదశ కాల్పుల విరమణలో తమ చెరలోని బందీలున్న ఉన్న 98 మందిలో 33 మందిని హమాస్ విడతలవారీగా విడుదల చేస్తుంది. ఇందుకు ప్రతిగా సుమారు రెండువేలమంది పాలస్తీనా ఖైదీలను నిర్బం ధంలో ఉన్న గాజా వాసు లను ఇజ్రాయెల్ వదిలి పెట్టనున్నది. తొలిరోజు ముగ్గురు మహిళా బందీలను గాజా సిటీలోని అల్‌సరాయ స్క్వేర్‌వద్ద రెడ్‌క్రాస్‌కు హమాస్ మిలిటెంట్లు అప్పగిం చారు. ఆ సమ యంలో మాస్కులు ధరిం చిన మిలిటెంట్లు భారీ సంఖ్యలో అక్కడకు చేరిన పాలస్తీనియన్లను నియం త్రిస్తూ దర్శన మిచ్చారు. బందీలను రెడ్‌క్రాస్ తమకు సురక్షి తంగా అప్ప గించినట్లు ఇజ్రా యెల్ సైన్యం ధ్రువీకరిం చింది. అందుకు బదు లుగా ఇజ్రాయెల్ విడుదల చేయనున్న 90 మంది పాలస్తీనా ఖైదీలకోసం రెడ్‌క్రాస్ వాహనాలు ఇజ్రాయెల్‌లోని ఓఫెర్ కారాగారానికి చేరాయి. ఆరువారాల్లో హమాస్ 33 మంది, ఇజ్రాయెల్ సుమారు రెండువేలమంది ఖైదీలను విడుదల చేయనున్నాయి. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందాన్ని నెతన్యాహూ ప్రభుత్వ భాగస్వామి ఓట్జా యెహుదిత్‌పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రభుత్వంనుంచి వైదొలిగింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు నేతలు మంత్రిపదవులకు రాజీనామా చేసారు. కాల్పుల విరమణతో గాజాస్ట్రిప్‌లో ఆనందం వెల్లివిరిసింది. వలస వెళ్లిన పాలస్తీనియన్లు భారీగా గాజాకు తిరిగొస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం వరకూ ఇజ్రాయెల్‌సైన్యం గాజాపై దాడులు కొనసాగించింది. దాంతో ఆదివారం ఒక్కరోజే 26 మంది మృతి చెందారు.

# పరువునష్టం కేసులో రాహుల్‌కు సుప్రీంలో ఊరట



**న్యూఢిల్లీ, జనవరి 20:** కాంగ్రెస్ అగ్రనాయకుడు లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరటలభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బిజెపిపై చేసిన వ్యాఖ్యలకు గాను దాఖలు యిన పరువునష్టంకేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018లో బెంగళూరులోజరిగిన మీడియా సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలుచేసారు. అమిత్‌షా ఓ హత్యకేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఈ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్‌కేసు బుక్‌చేసారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి కార్యకర్త నవీన్‌ఝా పరువునష్టంకేసు దాఖలుచేసారు. దీనిపై ట్రయల్‌కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీనితో రాహుల్ జార్ఖండ్ హైకోర్టుకు వెళ్లారు. ఈ విషయంలో జోక్యంచేసుకోడానికి జార్ఖండ్ కోర్టు నిరాకరించింది. దీనితో రాహుల్‌గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్‌కోర్టులో తనపై విచారణను రద్దుచేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ పిటిషన్‌పై విచారణజరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం ట్రయల్ కోర్టులో ఈకేసు విచారణపై స్టే విదించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బిజెపినేత నవీన్‌ఝాకు నోటీసులు జారీచేసింది. నాలుగు వారాల్లోగా జవాబివ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# నేడు కెఆర్ఎంబి సమావేశం

**హైదరబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం మంగళవారం జలసౌధలో జరుగుతుందని మెంబర్ సెక్రటరీ రాయపుర తెలిపారు. డిసెంబర్ 23నాటి సమావేశంలోని ఎజెండానే ఈ మీటింగ్ ఎజెండా ఉంటుంని బడ్జెట్ ప్రిపరేషన్‌పై ఈ మీటింగ్‌కు రెండు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు రావాలని ఆయన కోరారు. ఉదయం 11 గంటలకు జలసౌధలోని ఐదవ అంతస్తులో సమావేశం జరుగుతుంది.

# చిరుత దాడిలో పెయ్యదూడ మృతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** చిరుత దాడిలో పేయ్యదూడ మృతి చెందిన సంఘ టన సోమవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన రాస మల్ల రాజు తన పేయ్యదూడ దూడను చింతలచెరువు సమీపంలోని వ్యవసాయ పాకలో కట్టేసి తెల్లవారి వెళ్లి చూసేసరికి పే దూడ మృతి చెందింది. అక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు ఉండడంతో తక్షణం అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న బీట్ అధికారి రమేష్, డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

చిరుత సంచరించిన ఆనవాళ్లను గుర్తించారు. అక్కడే పేయ్యదూడ దూడకు పోస్టుమార్టం నిర్వహించారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలి ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవిచిరుత సంచారంతో రాత్రి సమయాల్లో వ్యవసాయదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి కల్పనా దేవి అన్నారు. చిరుత దాడిలో పేయ్యదూడ దూడ మృతి చెందిన సంఘటనపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. వ్యవసాయదారులు తమ తమ పశువులను రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్ద కట్టెయ్యకుండా కొద్ది రోజులు ఇంటి వద్దనే కట్టేసే విధంగా జాగ్రత్తపడాలని సూచించారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చీకటి పడే వరకు ఉండకుండా ముందుగానే ఇంటికి చేరుకోవాలని కోరారు. చిరుత సంచారంతో ప్రజలు రైతులు ఎలాంటి భయాందోళన చెందవద్దని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ రేంజ్ అధికారి అంజలి, బీట్ అధికారి రమేష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు, వేల గొంతుల భారీ ర్యాలీ

## వర్గీకరణపై మాట ఇచ్చి తప్పొద్దు

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

**హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త, జనవరి 20:** సోమవారం హనుమ కొండ జిల్లా వేయి స్తంభాల గుడి దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వేల గొంతుల లక్ష డప్పుల భారీ ప్రదర్శనతో దద్దరిల్లింది. మాదిగ దండోరా ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం మంద కృష్ణ మాదిగ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలతో సత్కరించారు. మిట్టపల్లి సురేందర్ అధ్యక్షతన ప్రారంభమైన సభలో తాటికొండ రాజయ్య మాదిగ మాట్లాడుతూ లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమంలో పాల్గొని కృష్ణ మాదిగ తయారు చేసిన బాణాన్ని నేనని అన్నారు. మాదిగ అస్తిత్వాన్ని కాపాడడానికి కృష్ణన్నతో మాదిగ రిజర్వేషన్ కోసం కలిసి ప్రయాణం చేశానన్నారు. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ దేశంలో ఒక్క మాల కులం తప్ప అన్ని కులాలు ఎబిసిడి వర్గీకరణకు మద్దతు తెలిపాయని అన్నారు. ధర్మం న్యాయం సమాజం మొత్తం మాదిగల వైపు ఉన్నదని, ఒక మాల కులం మాత్రమే ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేక పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఎబిసిడి వర్గీకరణ చేసి చేరుతామని గత నోటిఫికేషన్‌లోనే ఎబిసిడి వర్గీకరణతో ఉద్యోగ నియామకాలు చేస్తామని ప్రకటించి మాట తప్పారని అన్నారు. కానీ మాట నిలబెట్టుకోకపోగా మాల కులస్తుల ఒత్తిడికి తలొగ్గి ఏబిసిడి వర్గీకరణ చేయలేకపోతున్నారని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కవి గాయకులు మిట్టపల్లి సురేందర్, పృథ్వీరాజ్ యాదవ్, మంద కుమార్ మాదిగ, బొట్ల బిక్షపతిమాదిగ ,మంద కుమార్ మాదిగ, ఏపూరి సోమన్న, చెలిమల సుధాకర్ మాదిగ, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నమిండ్ల శ్రీనివాస్ ,ఆరూ రీ రమేష్ కొండేటి శ్రీధర్ ,తాటికొండ రాజయ్య ,మెట్టు శీనన్న మాదిగ , గోనెప్రకాష్ రావు, బుర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న బడే చొక్కారావు

## తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న గ్రేహౌండ్స్ బలగాల పహారా

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఛత్తీస్ గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకెర్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత పార్టీ తెలంగాణ కార్యదర్శి బడే చొక్కారావు తప్పించుకున్నట్లు ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణ పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. మొదట ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు మరణించినట్లు వార్తలు రావడం తెలిసిందే. అయితే దీనిని తెలంగాణ పోలీసులు ధృవీకరిం చకపోగా ఛత్తీస్‌గఢ్ పోలీసులు మౌనం వహిం చారు. కాగా ఈ ఎన్‌కౌంటర్‌లో చొక్కారావు పోలీసులకు దొరకకుండా తప్పించుకున్నట్లు తాజాగా ఇరు రాష్ట్రాల పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చొక్కారావు మరణిం చాడన్న ఊహాగానాలకు పుల్‌స్టాప్ పడింది. ఇదే సమయంలో పూజారి కాంకెర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారిలో చొక్కారావు వున్నట్లు మావోయిస్టు పార్టీ తరపున గంగ పేరిట విడుదలైన లేఖ నకిలీదని పోలీసులు నిర్ధారిం చారని సమాచారం. ఈ లేఖ ఎవరు రాశారనే దానిపై అటు తెలంగాణ ఇటు ఛత్తీస్‌ఘడ్ పోలీసులు విచారణ చేస్తున్నారు.


మరోవైపు తెలంగాణలోని ములుగు జిల్లా కాల్వపల్లిలో నివసించే చొక్కారావు తల్లి బతుకమ్మ కూడా తన కుమారుడు పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు వస్తున్న వార్తలను నమ్మడం లేదు. ఇదే విషయమై తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తన కుమారుడు పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్లు వస్తున్న వార్త లు నిజం కావని తెలిపారు. ఇదంతా అబద్దపు ప్రచారంగా ఆమె అన్నారు. ఆమెతో పాటు కాల్వపల్లిలో వుండే చొక్కారావు స్నేహితులు సైతం ఇది నిజం కాదని, మా వోయిస్టు పార్టీ పేరిట విడుదలైన లేఖ నకిలీదని అంటున్నారు. ఇదంతా స్థానిక పోలీసుల ఎత్తుగడగా వారంటున్నారు. మరోవైపు పూజారి కాంకెర్‌లో జరిగిన ఎన్‌కౌంట ర్ దరిమిలా సరిహద్దు జిల్లాలలో తెలంగాణ పోలీసు శాఖ ప్రకటించిన హైఅలర్ట్ కొనసాగుతోంది. ఛత్తీస్‌ఘడ్‌కు సరిహద్దులు పంచుకుంటున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలలో గ్రే హౌండ్స్ పోలీసుల పహారా కొనసాగుతోంది. ఛత్తీస్‌ఘడ్ నుంచి రాష్ట్రంలోకి నక్సలైట్లు ఎవరు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. సరిహ ద్దులో చెక్‌పోస్టుల్లో తనిఖీలు చేయడంతో పాటు అనుమానిత వ్యక్తులు రాకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

# కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని విజయవాడలోనే ఏర్పాటు చేయండి

## కృష్ణా జలాల కేటాయింపుల్లో ఆంధ్రా నీటి హక్కులను కాపాడాలి

### ఎపి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** కృష్ణానదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని వైసిపి ప్రభుత్వం విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలన్న అసంబద్ధ నిర్ణయాన్ని పునఃసమీక్షించి కృష్ణా బేసిన్ విజయవాడలోనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యుడు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన హైదరాబాద్ జలసౌధలోని కెఆర్ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో అన్ని రకాల మానిటరింగ్ చేయటానికి ఏర్పాటు చేయగానే 2018 జనవరిలో విజయ వాడలోని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భవనాలను కూడా పరిశీలించారని ఆయన వివరించారు. 2020 అక్టోబరులో కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వ ర్యంలో జరిగిన 2వ ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కె.ఆర్. ఎం.బి కార్యాలయం ఆంధ్రప్రదేశ్‌లోని విజయ వాడలో ఏర్పాటుపై తెలు గు రాష్ట్రాల అధికారులు చర్చించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కృష్ణా నదిపై నిర్మించిన బహుళార్థ సాధక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రకాశం బ్యారేజిపై ఆధారపడి ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో 30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని కృష్ణానది ఒడ్డున ఉండే విజయవాడ కెఆర్ఎంబికి సరైన స్థలం అని ఆయన తెలిపారు. విజయవాడకు రైలు, రోడ్డు, విమాన సౌకర్యం కలిగి ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ప్రభుత్వ అధికారులు, ఆయకట్టుదారులు, నీటి సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను కె.ఆర్.ఎం.బి దృష్టికి తీసుకురావటానికి అనుకూలంగా విజయవాడ ఉంటుందన్నారు. ఇన్ని సానుకూల అంశాలు ఉన్న విజయవాడలో కాకుండా కృష్ణా డెల్టాకు 400 కి.మీ, ఎన్.ఎస్.పి కి 700 కి.మీ, శ్రీశైలంకు 800 కి.మీ లకు దూరంగా గోదావరి బేసిన్ అవతల వున్న విశాఖ పట్నంలో మూడు రాజధా నుల్లో భాగంగా కార్య నిర్వాహక రాజధాని నెపంతో కె.ఆర్.ఎం.బి కార్యాలయాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని గత వై.సి.పి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో కేంద్ర జలశక్తి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014-2019, 2019-2024 మధ్య జరిగిన నిర్ణయా లను పరిగణనలోనికి తీసుకుని విజయవాడలోనే కార్యా లయాన్ని ఏర్పాటు చేయటానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కె.ఆర్.ఎం.బి ఛైర్మన్ అతుల్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు.



హైదరాబాద్ జలసౌధలోని కెఆర్ఎంబి కార్యాలయంలో బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు తదితరులు

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** చైల్డ్ పోర్నోగ్రఫీని సోషల్ మీడియాలో అదేపనిగా ప్రచారం చేస్తున్న కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి దార కవిత సోమవారం వివరాలను వెల్లడించారు. చైల్డ్ పోర్నోగ్రఫీపై ని ఘా వుంచేందుకు కేంద్ర హోం శాఖ పరిధిలో ఏర్పాటైన విభాగం ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాలకు సంబంధించిన విభాగాలపై వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, స్నాప్‌చాట్ తదిత ర సోషల్ మీడియా విభాగాలపై నిరంతరం నిఘా వుంచుతాయి. ఇందులో భాగంగా మెదక్ జిల్లాకు చెందిన 35 ఏళ్ల వ్యక్తి చైల్డ్ పోర్నోగ్రఫీ వెబ్‌సైట్ల ద్వారా డౌన్ లోడ్ చేసుకుని వాటిని అదేపనిగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, స్నాప్‌చాట్ తదితర సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయసాగాడు. ఈ కేసులో ఇతన్ని అరెస్టు చేశారు. ఇ తనితో పాటు హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తి, 22 ఏళ్ల వి ద్యార్థిని కూడా ఇదే నేరంపై అరెస్టు చేశారు. వీరిని రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా నే రాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని డిసిపి కవిత హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ తరహా ప్రచారంపై పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు.

# పిరమిడ్, మల్టీలెవెల్ మార్కెటింగ్ పథకాల గోల్‌మాల్‌పై ప్రజలు అప్రమత్తం కావాలి

## సిఐడి చీఫ్ శిఖాగోయల్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా జరుగుతున్న పిరమిడ్ మోసాలతో పాటు మల్టీలెవెల్ మార్కెటింగ్ పథకాల గోల్‌మాల్ విషయంలో అన్ని వర్గాల వారు నిరంతరం జాగ్రత్తగా వుండాలని సిఐడి చీఫ్ శిఖా గోయెల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఆకర్షణీయమైన ప్రకటనలు చేయడంతో పాటు అందమైన కర పత్రాలు, గోడ పత్రికలు ముద్రించి, దీనిపై అంతకు మించిన స్థాయిలో సమావేశాలు, సదస్సు లు నిర్వహించే సంస్థల పట్ల జాగ్రత్త గా వుండాలని ఆమె కోరారు. ఈ సమావేశాల సమయంలోనే అమాయకులను తెలివిగా మోసం చేయడం ద్వారా వారి వద్ద నుంచి లక్షలాది రూపాయలు వసూలు చే సి, ఆనక బిచాణా ఎత్తేసే సంస్థలు దేశ వ్యాప్తంగా అనేకం వున్నాయని, ఒకసారి ఈ సంస్థల మాయలోపడి డబ్బులు చెల్లిస్తే అంతే సంగతులన్నారు.

# అమెరికాలో కాల్పులు.. హైదరాబాద్ యువకుడి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 20, ప్రభాతవార్త:** అమెరికాలో జరిగిన కాల్పుల్లో హైదరాబాద్ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. వాషింగ్టన్ ఏవోలో దుండగులు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహేశ్వ రం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్‌నెంబర్ 2లో నివాస ముండే కొయ్యడ చంద్రమౌళి కుమారుడు రవితేజగా గుర్తించారు. భువనగిరి యాదాద్రి జిల్లా కొయ్యలగూడానికి చెందిన చంద్రమౌళి స్థానికంగా క్యాబ్‌డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా 2022 మార్చి నెలలో రవితేజ అమెరికాకు వెళ్లి ఎమ్మెస్ పూర్తిచేసి ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. తమ కుమారుడు రవితేజ అమెరికాలో కాల్పుల్లో మరణించాడని వార్త తెలియడంతో చంద్రమౌళి కుటుంబసభ్యులు విలపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రవితేజ మృతదేహాన్ని నగరానికి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బంధువులు, స్నేహితులు అక్కడికి చేరుకొని కుటుంబసభ్యులను ఓదారుస్తున్నారు.



రవితేజ(ఫైల్)


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**EST24O0113** — Procurement of inverter for 10 KWp roof top solar panel at STPP, Jaipur, Mancherial, Telangana — **04.02.2025 — 12.01 PM.**

**EST24O0114** — Rebabbiting of journal bearings and thrust pads of main turbine and TDBFP at STPP, Jaipur, Mancherial, Telangana — **04.02.2025 — 12.01 PM.**

**EST24O0115** — Procurement of LED Television for 400kV Switchyard control room at STPP, Jaipur, Mancherial, Telangana — **04.02.2025 —12:01 PM.** **GM (E&M), STPP**

**E0224O0339** — Procurement of Tooth points, Adapters and Locks for HEMM Buckets under Rate Contract for a period of 2 years — **30.01.2025 — 17:00 Hrs.**

**E1524O0340** — NDT of Steel Bunkers, Gantries and Civil Structures of various CHPs of SCCL — **30.01.2025 — 17:00 Hrs.**

**E1524O0338** — Procurement of MS Pipe HFIW 5.4MM THICK 139.7MM OD — **30.01.2025 — 17:00 Hrs.**

**E1724O0343** — Comprehensive AMC for CCTV Cameras for a period of Two years — **03.02.2025 —17:00 Hrs.**

**E1424O0350** — Excavation, Loading, Transportation and Delivering of Godavari River Sand from Janagama Village Lease area to Stowing Bunkers of GDK No.1 and 3 incline and GDK No.2 and 2A incline for a period of 2 years — **05.02.2025 — 15:00 Hrs.**

**E0524O0349** — Procurement of HQ, NQ Wireline Drill Rods pertaining to Exploration division of KGM and RGM regions — 05.02.2025 — 17:00 Hrs.

**E0824O0341** — Procurement of Plastic Pedastals for Coal Tubs under RC for 2 years — **06.02.2025 — 17:00 Hrs.** **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**BHP/CVL/ET-37/2232/2024-25, Dt.11.01.2025** — Maintenance and Repair works to public buildings at Pilot colony, Bhupalpalli Area for one year period - Rs. 29,85,204/- — **31.01.2025 — 04.30 PM.** **DGM (Civil)/BHPL**

**MMR/CVL/E-MM/T-78/2024-25** — M and R works to D-type quarters at II nd zone, Mandamarri area for the year 2024-25. ("Invited under earmarked work Waddera/Sagara/Uppara Community are eligible to participate"), Mancherial (Dist)-T.S. — Rs.39,42,721/- — **01.02.2025 — 04:30 PM.** **GM (MMR)**

**CW/KGM/e-51/2024-25, Dt.17.01.2025** — M & R Works for Section No.4K/B i.e., BC, SPL-C, Chummerys, T-2 type & DD type Quarters etc., for the year-2024-25 at Ganeshpuram area, Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State **("Invited under ear-marked works — SCCL registered contractors belonging to ST Community only are eligible to participate")** — Rs.36,71,820/- — **03.02.2025 — 04.00 PM.** **GM (Civil)**

**RG.I/CVL/ET-145(10)/2024-25, Dt. 13-01-2025** — Maintenance of filter beds at GDK.11 Incline For the years 2024-25 and 2025-26 (2 years) in RG-I Area, GDK — Rs. 28,15,890/- — 06.02.2025 — 04.00 PM. **GM (RG-1)**

PR/2025/ADVT/STPP/MP/BHPL/MMR/CVL/RG1/05

**DIPR.No.9369-PP/CL/Advt/1/2024-25, Dt: 20.01.2025**


# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డ్రగ్స్ వ్యాపారం

## ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన నిందితుడు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 20, ప్రభాతవార్త:** లక్షల్లో జీతాలు. సంఘంలో స్టాఫ్టవేర్ ఇంజనీర్ అనే గౌరవం. వస్తున్న లక్షల జీతాలు, సంఘంలో లభించే గౌవరం కాదని, డ్రగ్స్ వ్యాపారం చేసి మరింతగా సంపాదిం చాలనే అలోనచలతో డ్రగ్స్ అమ్మకాలు చేపడుతూ తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు డ్రగ్స్‌ను సరపరా చేయడానికి పూణే నుంచి హైదరాబాద్‌కు వాహనంలో ఎండిఎంఎ కిస్టల్స్ డ్రగ్స్‌ను తీసుకవస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ ను సోమవారం సంగారెడ్డి, డి టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులకు పట్టుకున్న ఉదంతమిది. జమ్ముకాశ్మీర్‌కు చెందిన హర్జత్ సింగ్ (35) అనేవ్యక్తి హైదరాబాద్‌లో సాఫ్ట్వేర్ ఇంజనీరు తొలుతగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. తన జీతామంతా డ్రగ్స్‌కే ఖర్చువుతుండడంతో తానే డ్రగ్స్ వ్యాపారీగామారి తోటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు, ఇతరులకు డ్రగ్స్‌ను సరపరా చేసే స్థాయికి ఎదిగాడు. డ్రగ్స్ కోసం మహారాష్ట్ర పుణే ప్రాంతానికి టాటా కారులో వెళ్లి అక్కడి నుంచి 120మి.గ్రా.ఎండిఎంఎ క్రిస్టల్స్ డ్రగ్స్‌ను తీసు కొని హైదరాబాద్‌కు వస్తున్న క్రమంలో సంగారెడ్డి డీటీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు కలిసి సంగారెడ్డి మల్కాపూర్ ఫ్లైఓవర్ తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో తనిఖీలు నిర్వహించగా వాహనంలో 120మిల్లీ గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ డ్రగ్స్ లభించాయి. డ్రగ్స్, వాహనం విలువ రూ. 21.06 లక్షలుంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తెలిపారు.

# కింగ్‌ఫిషర్ బీర్లు మళ్లీ వచ్చేస్తున్నాయ్

## యుబి బీర్ల సరఫరా పునరుద్ధరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 20:** మద్యం ప్రియులకు గుడ్ న్యూస్. తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్ల సరఫరాపై యునైటెడ్ బ్రూవరీస్ సంస్థ యు టర్న్ తీసుకుంది. రాష్ట్రంలో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ఈ అంశంపై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించింది. ధరల పెంపు, బకాయిల చెల్లింపులపై తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్‌తో చర్చలు జరిగిన తర్వాత సంస్థ నుంచి ఈ ప్రకటన వచ్చింది. సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ బీవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ హామీ ఇచ్చింది. వినియోగదారులు, కార్మికులు, వాటదారులు ప్రయోజనం దృష్ట్యా మధ్యంతర నిర్ణయం తీసుకున్నామని సంస్థ పేర్కొంది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ నెల 8వ తేదీన నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన చేసిన యుబీఎల్ సోమవారం నుంచి సరఫరా పునరుద్దరణ చేస్తున్నట్లు ప్రకటన చేసింది.

బీర్ల ధరల పెంపు, పాత బకాయిల చెల్లింపులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం హామీ ఇవ్వడంతో తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుబీఎల్ యాజమాన్యంవారు వివరించారు. మార్కెట్‌లో 69శాతం వాటా ఉన్న ఈ సంస్థ సరఫరా చేసే కింగ్‌ఫిషర్‌తోపాటు ఏడు బ్రాండ్ల బీరు సరఫరా ఆగిపోయింది. దీంతో కొరత ఏర్పడుతుందని భావించిన ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంది. అదే విధంగా యుబీఎల్ ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గదని కూడా ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మొదట్లో స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో అటు ప్రభుత్వం, ఇటు యుబీఎల్ అధికారుల మధ్య జరిగిన చర్చల్లో పురోగతి ఉండడం, త్వరలో బకాయిల చెల్లింపులతోపాటు ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని హామీ తమకు వచ్చిందని యుబీఎల్ వెల్లడించింది.

ఇరు పక్షాల మధ్య అంతర్గత ఒప్పందం మేరకు తాము పునరుద్దరణ చేస్తున్నట్లు యుబీఎల్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. వినియోగ దారులు, కార్మికులు, వాటాదారుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్:- connect@niwashfc.com CIN Number:- U65990MH2016PTC271587 సంప్రదించవలసిన నం:- శ్రీ దేవేంద్రబాబు-9700003700 , రాజు కండే- 9849012735
NIWAS HOUSING FINANCE

[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే బకాయిల మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంటన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్‌లు కోరబడుతున్నవి. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| ఋణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
|---|---|---|---|
| LNMRP0HL-10220026779 బ్రాంచ్ : మీర్‌పేట్ ఋణగ్రహీత: యాదగిరి జి సహ-ఋణగ్రహీత(లు): యాదమ్మ గౌరిదేవి | 10/11/2023 రూ.7,61,285/-(రూపాయలు ఏడు లక్షల అరువై ఒక్క వేల రెండు వందల యెనభై ఐదు మాత్రమే) 09/11/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | రూ.48,60,000/- రూ. 4,86,000/- రూ.10,000/- | 05/02/2025 సమయం : ఉ.10.30గం. నుండి మ.12.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| ఆస్తి కలిగి వున్నది : రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలో హైదరాబాద్ మహానగర పాలక సంస్థ క్రింద సరూర్‌నగర్ రెవిన్యూ మండలం, కర్మాన్‌ఘాట్ పాత గ్రామం వద్ద వున్న కంట్రీ టైల్స్‌తో 400చ.అడుగుల ఫ్లింత్ ఏరియా కలిగిన 100చ.గ లేదా 81.61 చ.మీటర్ల కొలత (Ptin No. 1030801125, ఇం.నం.8-1-114/1 ప్రాంగణం కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు:- ఉత్తరంచే : 10 అడుగుల వెడల్పు రోడ్. దక్షిణం : ఇం.నం.8-1-137, తూర్పు: ఇం.నం.8-1-127, పడమర : ఇం.నం.8-1-114/1 (పార్ట్). | | | |
| LNBODLAP-10220026573 బ్రాంచ్ : బోడుప్పల్ ఋణగ్రహీత : ప్రభాకర్ వొంకి సహ-ఋణగ్రహీత(లు): రజిని వొంకి | 10/11/2023 రూ.7,90,500/-(రూపాయలు ఏడు లక్షల తొంభై వేల అయిదు వందలు మాత్రమే) 09/11/2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | రూ.10,00,000/- రూ. 1,00,000/- రూ.10,000/- | 05/02/2025 సమయం : ఉ.10.30గం. నుండి మ.12.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| ఆస్తి కలిగి వున్నది : సిద్ధిపేట జిల్లా-502336 వర్గల్ మండలం, అనంతగిరిపల్లి గ్రామం, సర్వే నం. 223/Ee, లో ఉన్న ఇల్లు కలిగిన ఆస్తి అది మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు:- తూర్పు: విక్రేత యొక్క బహిరంగ స్థలం. పడమర : సి.శ్రీకాంత్ ఇల్లు. ఉత్తరం : కె.చంద్రయ్య ప్లాట్. దక్షిణం : రోడ్ | | | |

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auctions.inventon.in యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాబోయే బిడ్డర్‌లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెలి.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా manoj.das@inventon.net లేదా NHFPL, యొక్క అధీకృత అధికారి శ్రీ దేవేంద్రబాబు- 9700003700/రాజు కండే-9849012735 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను ఋణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : హైదరాబాద్, సిద్దిపేట, తెలంగాణ
తేదీ : 21.01.2025

సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

స్నేహం నిదానంగా వికసించేది. నెమ్మదిగా వర్ధిల్లేది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల, త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది.

-నెపోలియన్

# ట్రంప్ తొలి అడుగులపై ఉత్కంఠ!

ప్రపంచదేశాలు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. అమెరికా 47వ అధ్యక్షుడుగా రిపబ్లికన్‌నేత డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసారు. అందులో కొత్తేమీ లేదు. ఎన్నికైన అధ్యక్షుడు ప్రమాణంచేసి శ్వేతసౌధంలోకి అధికార లాంఛనాలతో అడుగుపెడతారు. అయితే ఎటొచ్చీ పదవీబాధ్యతలు తీసుకున్న మరుక్షణంలోనే కొత్త అధ్యక్షుడు చేసే సంతకాలపైనే ఇపుడు అన్ని వర్గాల ఫోకస్ అంతా. అందులోనూ రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తీసుకునే నిర్ణయాలపైనే ఇపుడు ప్రపంచదేశాలు దృష్టి సారిస్తున్నాయి. అన్నింటికంటే వీటిలో అక్రమవలసల కట్టడి అంశం చర్చకు వస్తోంది. వీటితోపాటు తనముందున్న అధినేత జో బైడెన్ జారీచేసిన ఉత్తర్వులన్నింటినీ రద్దుచేస్తానని ప్రకటించిన ట్రంప్ అధ్యక్షుడుగా తొలి సంతకం చేసిన తర్వాత సుమారు 200కిపైగా ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై సంతకాలు చేస్తారని అంచనా. వీటిలో ముందుగా పది ఉత్తర్వులు ఇపుడు ప్రజల్లో నలుగుతున్నాయి. అన్నింటి కంటే అత్యంత విస్తృత స్థాయిలో ప్రచారంలోకి వచ్చింది సామూహిక అక్రమ వలసదారుల కట్టడి. అక్రమ పత్రాలతో అమెరికాలో నివసించే అర్హతలేని వారందరినీ వెనక్కి పంపించేస్తామని, అవసరమైతే ఇందుకు ప్రత్యేక బలగాలను నియమించి కూడా అక్రమవలసలు నిర్మూలిస్తామని తెగేసి చెపుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు స్పష్టం చేసిన ట్రంప్ ఇపుడు ఈ సామూహిక అక్రమ వలసల కట్టడి నిర్ణయం ఏకపక్షంగా చేస్తున్నారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడుగా కొనసాగిన సమయంలో కూడా అమెరికా ఫస్ట్, అమెరికన్ ఫస్ట్ నినాదంతో భారీ మెజార్టీతో గెలిచారు. అలాగే ఇపుడు రెండోసారి కూడా మేడిన్ అమెరికా నినాదాన్ని కూడా ప్రచారంలోకి తెస్తున్నారు. అక్రమవలసల నిరోధం పేరిట కఠిన చర్యలు ప్రారంభిస్తే ముందుగా మెక్సికో, కెనడా, చైనా, ఇతర గల్ఫ్‌దేశాలకు చెందిన వారిపై ప్రభావం పడుతుందని అంచనా. ఈకోవలో భారతీయులపైనా ఈ ప్రభావం పడుతుంది. ఇక అక్రమ వలసలతోపాటు జన్మతహ పౌరసత్వ విధానాన్ని కూడా రద్దు చేస్తామని ప్రకటించారు. దీనివల్ల అమెరికాలో పుట్టిన విదేశీ పిల్లల తల్లితండ్రులకు ఇపుడు చిక్కులు ఎదురయ్యే ప్రమాదాలు మెండుగా ఉన్నాయి. వీటితోపాటు ట్రాన్స్ జెండర్లను మహిళా క్రీడల్లో అనుమతించే ప్రశ్నేలేదని, వారిని కేవలం పురుషులకు సంబంధించిన క్రీడల్లోనే అనుమతించేవిధంగా రూపొందించిన కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేస్తామని ప్రమాణస్వీకారానికి ముందు నుంచే ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అంతటితో ఆగలేదు. అమెరికన్లలో విశ్వాసం మరింత పెంచుకునే దిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు జాన్‌ఎఫ్ కెనడీ, రాబర్ట్ ఎఫ్‌కెడనీ, మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌ల హత్యకేసు ఫైళ్లను బహిర్గతం చేస్తానని ప్రకటించారు. ప్రభుత్వంలో పారదర్శకత పేరిట ట్రంప్ అనుసరిస్తున్న వ్యూహం భారీ ప్రయోజనాలే చేకూరుస్తుందని అంచనా. మెక్సికో, కెనడా దిగుమతులపై 25శాతం సుంకాలు తప్పవని అదే దిశగా మరికొన్ని దేశాలపైనా సుంకాల విధింపు ఉంటుందని ముందుగానే హెచ్చరించిన ట్రంప్ కచ్చితంగా అమలు చేస్తారన్న భయాలు కూడా పెరిగాయి. వీటితోపాటుగా మూడో ప్రపంచ యుద్ధం రాకుండా అడ్డుకట్ట వేస్తానన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన గంటలోపే ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ జారీచేసిన ఉత్తర్వులు అమలుకాకుండా చూస్తామన్నారు. రెండోసారి ఎన్నికల్లో తన ఓటమిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మద్దతుదారులు క్యాపిటల్ హిల్స్‌పై దాడులు చేసారు. ఈ దాడుల్లో ఇప్పటికీ నిందితులుగా ట్రంప్ మద్దతుదారులు జైళ్లలో ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ముందు 1500 మందికిపైగా మద్దతుదారులకు క్షమాభిక్ష ప్రసాదించాలని నిర్ణయించారు. విదేశీ కంపెనీలు ఏవైనా సరే కనీసం 50శాతం వాటా అమెరికా ఇన్వెస్టర్ల చేతుల్లో ఉండాలన్న షరతులు విధిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు తీసుకువస్తున్నారు. అలాగైనా కూడా కొన్ని విదేశీ కంపెనీలు అమెరికాలో సేవలకు ముందుకు వస్తున్నాయి. వాటిలో చైనాకు సంబంధించి టిక్‌టాక్ ప్రధానంగా నిలిచింది. వీటితోపాటు ట్రంప్ తన తొలి విడత హయాం నుంచి కూడా క్రిప్టోకరెన్సీపై మక్కువ చూపించారు. అందుకు అనుగుణంగా ఆయన సతీమణి మెలానియా ట్రంప్ సొంతంగా మీమ్ కాయిన్‌ను విడుదల చేస్తున్నారు. అప్పటికే ట్రంప్‌కు సొంత మీమ్ కాయిన్ ఉంది. అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేసిన తరుణంలో ఈ బిట్‌కాయిన్ విలువలు గణనీయంగా పెరిగాయి. అలాగే ఇంధన దిగుమతులకు చెక్‌పెట్టాలని నిర్ణయించిన ట్రంప్ స్వదేశంలో చమురు వెలికితీతను మరింత విస్తృతంచేయాలని నిర్ణయించారు. సొంతంగానే చమురు నిల్వలను పెంచుకుంటే దిగుమతి వ్యయం తగ్గుతుందని, వృధా ఖర్చును తగ్గించుకోగలుగుతామని ట్రంప్ చెపుతూ వస్తున్నారు. అన్నీ సవ్యంగా జరిగితే ట్రంప్ అనుకున్నట్లుగా కేవలం 100 మాత్రమే కాదు బైడెన్ పాలనలో జారీ అయిన కార్యనిర్వాహక ఉత్తర్వులన్నీ కలుపుకుంటే సుమారు 200కిపైగా ఉత్తర్వులపై సంతకాలు చేయవచ్చని శ్వేతసౌధం అధికారులే పేర్కొంటున్నారు. పదవి చేపట్టకముందే ఏడాదిగా జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయగలిగారు. ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధకాండకు తెరపడింది. అదేవిధంగా ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను కూడా నిలిపివేయగలిగితే ట్రంప్‌పై ప్రపంచదేశాల్లో కూడా గౌరవం మరింత పెరుగుతుంది. బాధ్యతలు చేపట్టిన తొలివారంలోనే ట్రంప్ ఈ రెండుదేశాలపై దృష్టిసారిస్తే మరో మారణహోమానికి ఫుల్‌స్టాప్ పెట్టిన వారవుతారని నిస్సందేహంగా చెప్పవచ్చు.

జీవితం అంతకంతకూ తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

ఇతరులకు మంచి చేసే వ్యక్తి, తనకు తాను మంచి చేసుకున్న వాడు అవుతాడు.



సెనెకా

# ప్రజావాక్కు



### పరిస్థితి చేయి దాటిపోతుంది!

తెలుగు దేశంపార్టీ సభ్యత్వనమోదు కోటిమందికి చేరుకున్న సందర్భంగా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, కార్యకర్తే అధినేత, కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారుఅని కీర్తించారు. అయితే ఇదే సందర్భంలో కొంతమంది ఎమ్మెల్యేలు తప్పులు చేస్తున్నారు అనికూడా చెప్పటం జరిగింది. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే కార్యకర్తల పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్యంగా ఎన్నికల ముందు,తర్వాత పార్టీ కండువా కప్పుకున్న ఇతర పార్టీలనేతలు కార్యకర్తలతో సఖ్యతగా ఉండకపోగా వారినే వేధింపులకు గురి చేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరల 2019 ఫలితాలు పునరావృతం అవుతుంది! కనీసం మండల స్థాయిలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి వాస్తవాలు తెలుసుకుంటే నష్ట నివారణకు అవకాశం ఉంటుంది!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### యుద్ధానికి ముగింపెప్పుడు?

ఇజ్రాయెల్ పాలన , రష్యా ఉక్రెయిన్ యుద్ధాలు ముగిసి శాంతి నెలకొంటున్ననేపథ్యంలో ఒకశాంతి రేఖ వీస్తుంది. అది ప్రపంచ ఆహార సరఫరా గొలుసులు పైన పాజిటివ్ లైన్‌లో ప్రయాణంచేయాలి. ఈశాంతి రేఖలువల్లఇండియా మిడిల్ ఈస్ట్ ఎకనామిక్ కారిడార్ అబివృద్ధిలోకి రావచ్చు. అయితే యుద్ధం వల్ల ఇండియా ఆడిబుల్ ఆయిల్ మిషన్ ప్రారంభించింది. కానీ యుద్ధం మూలంగా ఆ నాలుగు దేశాలు కోల్పోయిన మానవ వనరులు అపారం అయినవి. ఆయిల్‌కొరతతో ఆఫ్రికా యూరప్‌దేశాలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఇప్పటికైన శాంతి వెల్లివిరియాలి.

- భారత అవినాష్, జనగామ

### రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇవ్వబోయే రేషన్ కార్డులలో పిల్లల పేర్లు చేర్చండి. గత 10 సంవత్సరాల క్రితంనుండి దరఖాస్తు చేసిన పిల్లలపేర్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. పిల్లల పేర్లు రేషన్‌కార్డులలో లేకపోవడం వలన కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, నివాసం సర్టిఫికెట్,ఇతర స్టడీఅవసరాల నిమిత్తం చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. పెండింగ్‌లోఉన్న పిల్లలపేర్లు చేర్చి నూతన రేషన్ కార్డులను ఇవ్వాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### మూడో శనివారం హాలిడే?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి మూడవ శనివారం అన్ని ఆఫీసులకూ నోవర్కింగ్ డేఅని స్కూల్స్ కూడా నో టీచింగ్ డే అని పరిశుభ్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని అందరూ ఉద్యోగులు కూడా పరిశుభ్రతను పాటించాలని, మొత్తం చెత్తను తీసివేయాలని, ఒక మంచి సందేశాన్ని ఇచ్చారు. ఇది చాలా సంతోషించదగ్గవిషయం. అయితే ప్రైవేటు పాఠశాలలో ఈఅంశాన్ని పాటించరు. ఎందుకంటే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న పిల్లలు పరిశుభ్రంగా ఉంటారు. వారు డబ్బున్నవారు.చెత్తనితీయడానికి అక్కడ యాజమాన్యం ఆయాలను పని మనుషులని పెడతారు.ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న పిల్లలు చేత చెత్తను ఎత్తడం, చదువు చెప్పకుండా వారి చేత ఈ పనులు చేయించడం కొంచెం బాధాకరంగా అనిపిస్తుంది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఉరే సరి

గత కొన్ని నెలల కిందట కోలకత్తాలో జూనియర్ వైద్యురాలు దారుణ హత్యాచారానికి గురై మరణించింది. ఆమె మరణానికి కారకుడైన నిందితుడికి కోర్టు తీర్పు ఇవ్వబోతుంది. దేశ ప్రజలు ఈ తీర్పు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిందితుడికి ఉరి శిక్ష విధించాలని దేశం మొత్తం కోరుతుంది. మహిళలపై ఎక్కడ మరోసారి ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కోర్టు తీర్పు ఇవ్వాలని దేశంలో మహిళలంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. తీర్పు కాస్త ఆలస్యమైనా కానీ నిందితుడు కచ్చితంగా చట్టం చేసిన శిక్షలను తప్పించుకోలేదు. అని ఈ తీర్పు నేరస్తులకు భయం కలిగించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికిందరాబాద్

### సోమరులను తయారు చేయకూడదు

ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో జరగబోయే ఎన్నికలలో ఇటు ఆప్ పార్టీ, అటు బి.జె.పి, కాంగ్రెసు పార్టీలు పోటా పోటీగా విచక్షణారహితంగా ఉచితాల మీద ఉచితాలను,ఇతర సదుపాయాలను యిస్తామని వాగ్దానాలను ప్రవహింపజేస్తున్నారు.ఇవి పూర్తిగా లంచాల వంటివే. ఇవి పన్నుల రూపేణా చెల్లించే ప్రజల సొమ్ము. ఈ ఉచితాలను నిత్యం విమర్శించే బి.జె.పి. కూడా ఈ రొంపిలోకి దిగిపోయింది. ఏంచేస్తాం? ఈ ఉచితాల వాగ్దానాల మీదనే కదా రాజకీయ నాయకులు తమ ప్రభుత్వాలను నిర్మించుకొనిఆపైప్రజలను లంచాలతో పీడించుకుతినేది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

# ఇజ్రాయెల్-గాజా కాల్పుల ఒడంబడిక ఫలించేనా?

***అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపు లా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరంపెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశం ఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు.***



రావులపాటి సీతారాంరావు

పాలస్తీనీయన్లు గాజాలో పండుగ సంరంభాలు జరుపుకోవడానికి కారణం ఇజ్రాయిల్-హమాస్ మధ్య సీజ్‌ఫైర్ ఒడంబడిక జరగడం వల్ల. గాజా ప్రాంతంలో కనీసం కొన్నాళ్లయినా శాంతితో సుఖంగా బాంబులూ, రాకెట్ల గొడవ లేకుండా ప్రాణాలు క్షణాల్లో గాలిలో కలిసిపోకుండా బతకొచ్చని! బతుకు విలువ తెలిసిన గాజా ప్రాంత వాసులకు అంతకంటెగొప్పవరం ఏముంటుంది? అమెరికా ప్రసిడెంట్ ట్రంప్, అధ్యక్ష పీఠాన్ని అలంకరించబోయే ముందు అంటే జనవరి 15, 2025 నాడు ఈ ఒడంబడిక సాధ్యపడేలా చేశారు. పదవి నుంచి దిగబోతున్న జోబైడెన్ పూర్తి సహకారం అందించడం వల్లనే ఈసంధి కుదిరిందని అభిజ్ఞుల భోగట్టా! ఖతార్ స్టేట్ మధ్యవర్తిత్వంతో చర్చలు ఒక రకంగా ఫలవంతమయ్యాయి. అందుకనే జనవరి 19 నుంచి ఈ ఒడంబడిక అమలులోకి వస్తుందని ఖతార్ ప్రకటించింది. పట్టుబడ్డ ఇజ్రాయిలీ వాసులనూ, పాలస్తీనీ ఖైదీలను ఇచ్చి పుచ్చుకోవటాలు జరగటమే ఈ ఒడంబడిక మరొక ముఖ్యాంశంగా భావించాలి. 2023 సంవత్సరంలో మొదలైన ఇజ్రాయిల్ దాడి-హమాస్ దాడులకు ప్రతిగా, దాదాపు 15 నెలల తర్వాత ఆగిపోయే సూచనలు ఈ ఒడంబడిక ద్వారా కనపడుతున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజిమెన్ నెతన్యాహు ఒక విధంగా ట్రంప్ ధోరణి వల్ల ఆశాభంగం పొందక తప్పలేదు. ట్రంప్ అధికారంలోకి వస్తే హమాస్‌పై దాడులను వ్యతిరేకించడని నెతన్యాహూ ఆశించాడు. కానీ ట్రంప్ తన రాజకీయ అవసరాల దృష్ట్యా నెతన్యాహు ఆశించిన విధంగా ఈ దాడులను కొనసాగించడానికి ఒప్పుకున్నట్లు లేదు. బైడెన్ బలహీన ధోరణి వల్ల ఇజ్రాయిల్ ఈ దాడులను కొనసాగించిందని రాజకీయ వర్గాలు నమ్మాయి. తర్వాత ట్రంప్ నిర్ణయం ఒక విధంగా ఈ ప్రాంతంలో శాంతికి దారితీసిందిగా భావించవచ్చు. ఎన్నాళ్లు ఈ ప్రశాంతత పాలస్తీనీయులకు దక్కుతుందో కాలమే నిర్ణయిస్తుంది. నెతన్యాహూ రాజకీయంగా నష్టాన్ని ఎదుర్కొన్నాడనే చెప్పాలి. హమాస్‌ను పూర్తిగా అణచివేయడంలో ట్రంప్ సహకరిస్తాడని ఆశించాడు. కానీ అలా జరగకపోవడం వల్ల అతని దేశంలో తీవ్ర వ్యతిరేకతను కొద్ది రోజుల్లో ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు కూడా ఉండొచ్చు. ఇజ్రాయిల్ చిన్నదేశమైనా, అమెరికా లాంటి రాజ్యాల అండతో మడమతిప్పని విధంగా పాలస్తీనీయుల పట్ల, గాజా పట్ల దాడులతో బాంబులతో, ఆధునిక ఆయుధ సంపత్తితో విపరీత నష్టాన్ని కలగచేసింది. పూర్తిగా అణిచివేసే ప్రయత్నం ట్రంప్ రాజకీయ ఎత్తుగడతో ప్రస్తుతానికి భగ్నమయింది. అయితే లెబనాన్‌లోని హెజబొల్లా, హమాస్ బలం,బలగాలు పెద్దఎత్తున ఈసంవత్సర కాలంలో ఇజ్రాయిల్ చేతిలో చాలావరకు దెబ్బతిన్నాయి. కానీ ఇజ్రాయిల్ ఈ సీజ్‌ఫైర్ ఒడంబడికతో పూర్తిగా శత్రువులను రాజకీయంగా మట్టుపెట్టలేకపోయింది. దీనివల్ల ఏనాటికైనా గాజా కూడగట్టుకున్న బలగాలతో, సానుభూతిపరులతో హమాస్, పాలస్తీనా రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. శాంతి పూర్తిగా సాధ్యపడుతుందని నమ్మటం అందువల్ల కుదరకపోవచ్చు. రెండు రాజ్యాల ఏర్పాటుకు హమాస్, ఇజ్రాయిల్ ఒప్పుకొనే అవకాశాలు



చాలా తక్కువ. ప్రపంచ దేశాలు ఎంతగా ప్రయత్నించినా శాంతికోసం ఎన్నిపాట్లు పడ్డా ఈ పరిస్థితి ప్రస్తుత పరిస్థితులలో సుగమం కాకపోవచ్చు. ఒకవేళ హమాస్ వైపు నుంచి దాడులు మొదలవుతే ఇజ్రాయిల్ ఆ నెపంతో సీజ్‌ఫైర్‌ను కాదని తెగింపు ధోరణితో ప్రతిదాడులు పెద్దఎత్తున చేయొచ్చు. హమాస్ దాడుల సాకుతో ట్రంప్ సపోర్టును ఇజ్రాయిల్ సాధించి, ప్రతీకారం తీసుకొనే అవకాశాలు కూడా ఉన్నాయి. హమాస్ పట్టుబడ్డ ఇజ్రాయిలీలను (అందులో ఎక్కువ మంది అమెరికన్లు ఉన్నారు) వదలకపోతే ప్రసిడెంట్‌కాక ముందు ట్రంప్, హమాస్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరిక చేయడం అంత తేలిగ్గా మర్చిపోవడం కష్టం. హమాస్ (హరకత్ అల్-ముఖ్వామా అల్ ఇస్లామియా) పాలస్తీనా ప్రాంతంలోని మిలిటెంట్ గ్రూప్. గాజా ప్రాంతంలోని పడమర భాగాన్ని హస్తగతం చేసుకొని ఇజ్రాయిల్‌తో పాలస్తీనీయుల తరపున దాడులు చేస్తున్న మిలిటెంట్ సంస్థగా భావించవచ్చు. ఇజ్రాయిల్ రాజ్యాన్ని డిఫాక్టోగా గుర్తిస్తుందని కొందరు చెబుతున్నా పాలస్తీనీయులను, గాజాను పూర్తిగా విముక్తి చేయడానికే తీవ్రంగా పాటుపడుతున్నది. ఖతార్ ఆర్థిక సహకారాన్ని హమాస్‌కు అందిస్తుందనే సమాచారం నమ్ముతున్నారు. అంతేగాదు ఎంతవరకు నిజమోకానీ ఖతార్‌కు అమెరికా గుట్టుచప్పుడు కాకుండా ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని కూడా అంటారు. విదేశాంగ విధానాలూ, ఎత్తుగడలూ దౌత్యసంబంధాలు సామాన్యులకు ఒకపట్టాన అంతుపట్టవు. అందుకనే ఎవరు ఏ దేశానికి సహకారం అందిస్తున్నారో ఎవరు ఎవరికోసం పోరాడుతున్నారో మామూలు జనానికి అర్థంకావు. అయితే ఒకటి మాత్రం నిజం. ఇస్లామిక్ దేశాలతో ఇజ్రాయిల్‌కూ- ఇజ్రాయిల్‌తో - ఇస్లామిక్ దేశాలకూ ఏళ్లతరబడి శత్రుత్వం ఉన్న మాటవాస్తవం. అమెరికా యూరప్ దేశాలు ప్రపంచ శాంతి పేరుతో కొన్నాళ్లు తటస్థంగా, యుద్ధాల నివారణకు జోక్యం అవసరమని మరి కొన్నాళ్లు ఇలాంటి దేశాల మధ్య పొగరాజేస్తుంటారు. సీజ్‌ఫైర్ పేరిట సంధి ఒడంబడికలు కొన్నాళ్లు నిప్పును ఆర్పేస్తూనే ఉంటారు. రాజకీయాలు శాశ్వతం కానీ శత్రుత్వాలు శాశ్వతం కావని అంతర్జాతీయ వ్యవహారాలలో నమ్మక తప్పదు. హమాస్ ఇజ్రాయిల్ కనుక రెండు దేశాల ఏర్పాటులో సహకరిస్తేనే శాశ్వతంగా ఈ పోరాటాలకు విముక్తి కలుగుతుంది. రాజకీయ అవసరాలూ, దేశాలమధ్య ఏర్పడుతున్న అనేక ఇబ్బందులు ప్రక్కనపెట్టి నిజాయితీతో ఈ దురదృష్ట ప్రజల అవస్థలు, రెండువైపుల నుంచీ గమనిస్తే హృదయ విదారకమైన దారుణాలతోపాటు, కన్నీరు తెప్పించే వాస్తవాలు బయటకు వస్తాయి. గాజా ప్రాంతంలోని ప్రజలు తిండికి మొహంవాచి అల్లలాడుతున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడ్తున్నారు. రోగాల బారిన పడి దేవుడా మాకెవరు దిక్కు అని విలపిస్తున్నారు. పాలస్తీనా ప్రాంతంలోని ప్రజలకు ఏదో ఒక విధంగా ప్రపంచ దేశాలు దారి చూపించకపోతే ఈ సీజ్‌ఫైర్‌లూ, శాంతిమాటలు కల్లిబొల్లి కబుర్లుగానే మిగిలిపోతాయి. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ బలమైన దేశాలమాటకు కట్టుబడిన సంస్థగానే మిగిలిపోతుంది. ఎప్పుడో ఏమూలనో యు.యన్ తరపున వ్యవహరించే యు.యన్ పీస్ కీపింగ్ ఫోర్స్ నామమాత్రంగానే సహాయపడ్తుంది. అరబ్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ముఖ్యంగా ఇజ్రాయిల్-లెబనాన్‌ల మధ్య శాంతి తీరాలు సుదూరాన కూడా కనపడటంలేదు. ఎడతెగని దాడులు, ఎన్నిసార్లు ఒడంబడికలు జరిగినా ఇరువైపులా జరుగుతూనే ఉంటాయి. ఈ నిరంతరం నిప్పుల కొలిమిని ఆర్పేదెవరు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో బాటు రష్యా, చైనా, ఇండియా లాంటి దేశాల అధినేతలు,అరబ్బు దేశాలు- ఇజ్రాయిల్ లెబనాన్ దేశాల మధ్య అంతర్జాతీయంగా యు.ఎన్ ఆర్గనైజేషన్‌ను బరిలోకి దింపి ఏకాగ్రతతో, రాజకీయాలనూ, పాతవైరాలనూ దూరం పెట్టి నిజమైన, కొన్నేళ్లపాటు నిలిచిపోయే శాంతి మార్గాన్ని ఏర్పరుస్తేనే ఈ జాతుల వైరం సమిసిపోయే అవకాశంఉంది. అంతటి మహత్తరమైన అసాధారణ ప్రయత్నం అంతర్జాతీయంగా సాధ్యపడుతుందా? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు జవాబు ప్రస్తుతానికి కనపడటం లేదు. అయినా సరే ఆశను ఆవిరి కానివ్వకుండా నిరంతరం శ్రమిస్తూ ప్రయత్నించక తప్పదు. ●

# వ్యాపార ప్రయోజనాలు..ఉద్యోగుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం

మహమ్మద్ ఆరిఫ్

ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా డ్యూటీకి వెళ్లాలని ఎల్ అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఎంతసేపు ఇంట్లో కూర్చుంటారు? ఎంతసేపు భార్యలను చూస్తూ ఉండగలరు? అని ప్రశ్నించారు. గతంలో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, ఓలా సీఈఓ భవిష్ అగర్వాల్ సైతంఇలాంటి వ్యాఖ్యలే చేశారు. వారానికి 70గంటలు పనిచేయాలనిచెప్పుకొచ్చారు. అంతేకాకుండా 'బాగా తినండి. దృఢంగా ఉండి. అలాగే, రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఈఓ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం అవుతున్నది. ఉద్యోగుల ఆరోగ్యాల గురించి పట్టించుకోకుండా కేవలం లాభాన్నే పరమావధిగా భావించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే 55 గంటలకంటే ఎక్కువ పని చేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి ఎనిమిది లక్షల మంది మృతిచెందుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత 90గంటలు పని చేయాలన్న సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని బాలివుడ్ కథనాయిక దీపిక పదుకొణె పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలను, కంపెనీ వివరణను తప్పుపట్టారు. 90 గంటలు పని చేయాలనే ఆలోచన మాత్రం ఆమోదయోగ్యం కాదని పారిశ్రామిక వేత్త హర్ష్ గోయెంకా స్పందించారు. పనిని,వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయాల్సిన అవసరముందన్నారు. ఎక్కువ గంటలు పని చేసినంత మాత్రాన ఉత్పాదకత ఏమీపెరగదని, కుటుంబం, మానసిక ఆరోగ్యం ప్రతీ వ్యక్తికి ముఖ్యమని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ,ఎండీ రాధికా గుప్తా అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ స్పందిస్తూ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ విషయంలో అనుసరిస్తున్న విధానాలను ఇతరులపైకి రుద్దొద్దని ప్రముఖులకు సూచించారు. ఎక్కువసేపుపనిలో నిమగ్నమైతే భార్యకూడా పారిపోతుందని పేర్కొన్నారు. ఇక్కడ ఎవరూ శాశ్వతంగా ఉండిపోవడానికి రాలేదని, ఈ విషయం అర్థమైనప్పుడు మన జీవితం సరళంగా మారుతుందన్నారు. కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాల కోసం కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎన్ని గంటలు పని చేశామనేది కాదు. ఎంత క్వాలిటీగా పని చేశామనేది ముఖ్యమని ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా అభిప్రాయపడ్డారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీయే ముఖ్యమని, ఆదివారాలుతనను చూస్తూ ఉండడమే తన భార్యకు ఇష్టమని సీరమ్ ఇనిస్టిట్యూట్ సీఈఓ అదర్ పూనావాలా పేర్కొన్నారు. పనితో పాటు జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవాలని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. విద్యావంతులు, ప్రముఖ కంపెనీల్లో ఉన్నత స్థాయిలో ఉన్నవ్యక్తులే ఇలా మాట్లాడడం సబబు కాదని మాజీ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా పేర్కొన్నారు. వారానికి 90 గంటలు అంటే ప్రతి రోజు 12 గంటల పాటు పని చేయాల్సిందే. ఒక్కరోజు కూడా సెలవుకూడా ఉండదు. అదే సండే లాంటి రోజుల్లో సెలవుతీసుకొని 90గంటలు భర్తీ చేయాలంటే ఆరురోజుల పాటు13గంటలు పనిచేయాలి. వారానికి 70గంటలు పని చేయాలంటే ఏడు రోజులపాటుసెలవు తీసుకోకుండా రోజుకు పదిగంటలపాటు పనిచేయాల్సి ఉంటుంది. ఆరు రోజుల్లో 70 గంటలు పనిచేస్తే రోజుకు దాదాపు 12 గంటలు పని చేయాల్సిఉంటుంది. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పని చేయిస్తున్నారనే చర్చఉన్నది. వారానికి 70 గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు పెరుగుతుందని న్యూరా లజిస్టులు హెచ్చరిస్తున్నారు. 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడం వల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా అధికబరువు, ప్రీడయాబెటిస్, టైప్ 2 మధుమేహంవంటి ప్రమాదంకూడా ఉంటుందని పేర్కొంటున్నారు. అంతేకాకుండా అధిక పని గంటలు అమలు చేస్తే మహిళా కార్మికులపై ఇంకా తీవ్ర ఒత్తిడి పెరిగే అవకాశముంది. ●

# ఉద్యోగ అవకాశాలపై సంక్షోభాల ప్రభావం

డి జె మోహన రావు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉందని కార్మిక మార్కెట్లు పూర్తిగా కోలుకోవడం కష్టమని జనవరి 16వ తేదీనాడు విడుదల చేసిన ప్రపంచ ఉపాధి సామాజిక దృక్పథం పోకడలు 2025 నివేదిక తెలిపింది. ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలను అతివ్యాప్తి చేయడం వల్ల ఏర్పడే కార్మిక మార్కెట్ అంతరాయ పరిధి పరిణామాలను నివేదిక కవర్ చేస్తుంది. కార్మికుల సమూహాలలో ప్రపంచ నమూనాలు, ప్రాంతీయ వ్యత్యాసాలు ఫలితాలను విశ్లేషిస్తుంది. ఉత్పాదకత,ఉద్యోగ నాణ్యత, ఉద్యోగ అవకాశాలపై వివిధ సంక్షోభాల ప్రభావం ఈ పోకడలు ప్రపంచవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని ఎలా దెబ్బతీస్తాయనే దానిపై నివేదిక ప్రత్యేక శ్రద్ధచూపుతుంది. 2024లో శ్రామిక శక్తికి అనుగుణంగా ప్రపంచ ఉపాధివృద్ధి చెందిందని,నిరుద్యోగ రేటును 5శాతంగా ఉందని నివేదిక పేర్కొంది. యువత నిరుద్యోగం స్వల్పంగా మెరుగుపడి 12.6 శాతంగా ఉంది. అనధికారిక పని, పని పేదరికం మహమ్మారి పూర్వ స్థాయికి తిరిగి వచ్చాయి. తక్కువ ఆదాయ దేశాలు మంచి ఉద్యోగాలను సృష్టించడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాతావరణ మార్పుల వ్యయాలు, అపరిష్కృత రుణసమస్యలు వంటి సవాళ్లను నివేదిక ఎత్తి చూపింది, ఇవి కార్మిక మార్కెట్లను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. 2023, 2022లో వరుసగా 3.3, 3.6 శాతంగా ఉన్న ఆర్థికవృద్ధి 2024లో 3.2శాతానికి పడిపోయింది. 2025లో కూడా ఇదే స్థాయిలో వృద్ధి నమోదవుతుందని మధ్యకాలికంగా క్రమంగా క్షీణత నమోదవుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉంది. వేతనాల విలువను తగ్గిస్తుంది, నివేదిక కనుగొంటుంది. వాస్తవ వేతనాలు కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు ఇప్పటికీ మహమ్మారి ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి కోలుకుంటున్నాయి. ద్రవ్యోల్బణం తగ్గినప్పటికీ అది ఎక్కువగానే ఉందని ఇది వేతనాల విలువను తగ్గిస్తుందని నివేదిక పేర్కొంది. కొన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో నిజమైన వేతనాలు మాత్రమే పెరిగాయి. చాలా దేశాలు మహమ్మారి, ద్రవ్యోల్బణం ప్రభావాల నుండి ఇంకా కోలుకుంటున్నాయి. తక్కువ ఆదాయ దేశాలలో కార్మిక శక్తి భాగస్వామ్య రేట్లు తగ్గాయని, అధిక ఆదాయ దేశాలలో, ప్రధానంగా వృద్ధ కార్మికులు, మహిళల్లో పెరుగుతున్నాయని నివేదిక కనుగొంది. ఏదేమైనా, లింగ అంతరాలు విస్తృతంగా ఉన్నాయి. శ్రామిక శక్తిలో తక్కువ మంది మహిళలు ఉన్నారు. ఇది జీవన ప్రమాణాలలో పురోగతిని పరిమితం




చేస్తుంది. యువతలో భాగస్వామ్యం గణనీయంగా పడిపోయింది. చాలా మంది విద్య, ఉపాధి,శిక్షణ (నీట్)లో లేరు. ఈ ధోరణి ముఖ్యంగా అల్పాదాయ దేశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ యువకుల నీట్ రేట్లు మహమ్మారికి ముందు చారిత్రక సగటు కంటే దాదాపు 4శాతం పాయింట్లు పెరిగాయి. ఇది వారిని ఆర్థిక సవాళ్లకు గురిచేస్తుంది. తక్కువ ఆదాయ దేశాలలో నీట్ రేట్లు 2024లో పెరిగాయి. యువకులు 15.8 మిలియన్లు (20.4 శాతం), యువతులు 28.2మిలియన్లు (37.0 శాతం) చేరుకున్నారు. ఇది 2023 నుండి వరుసగా 5 లక్షలు,7లక్షలు, పెరుగుదలను సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 2024లో 8.58 కోట్ల యువకులు (13.1 శాతం), 17.33 కోట్ల యువతులు (28.2 శాతం) నీట్‌కు హాజరయ్యారు. పని చేయాలనుకుని ఉన్నా కానీ ఉద్యోగం లేని వ్యక్తుల అంచనా సంఖ్య 2024లో 40.2 కోట్లకు చేరుకుంది. వీరిలో 18.6 కోట్ల మంది నిరుద్యోగులు, 13.7 కోట్ల మంది తాత్కాలికంగా పనికి అందుబాటులో లేనివారు,7.9 కోట్ల మంది నిరుత్సాహపరులైన కార్మికులు ఉద్యోగాల కోసం వెతకడం మానేశారు. మహమ్మారి తర్వాత ఈ అంతరం క్రమంగా తగ్గుతున్నప్పటికీ వచ్చే రెండేళ్లలో ఇది స్థిరపడుతుందని భావిస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ,డిజిటల్ టెక్నాలజీల్లో ఉద్యోగ వృద్ధికి ఉన్న అవకాశాలను ఈ అధ్యయనం గుర్తించింది. సోలార్, హైడ్రోజన్ విద్యుత్ పెట్టుబడులతో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన ఉద్యోగాలు 1.62కోట్లకు పెరిగాయి. ఏదేమైనా ఈ ఉద్యోగాలు అసమానంగా పంపిణీ చేయబడ్డాయి. దాదాపు సగం తూర్పు ఆసియాలో ఉన్నారు. డిజిటల్ టెక్నాలజీలు కూడా అవకాశాలను అందిస్తున్నాయని,అయితే ఈ పురోగతి నుండి పూర్తిగా ప్రయోజనం పొందడానికి చాలా దేశాలకు మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు లేవని నివేదిక పేర్కొంది.సామాజిక న్యాయం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గౌరవప్రదమైన పని, ఉత్పాదక ఉపాధి అవసరమనిఐఎల్వో పేర్కొంది. ఇప్పటికే దెబ్బతిన్న సామాజిక ఐక్యత, పెరుగుతున్న వాతావరణ ప్రభావాలు, పెరుగుతున్న అప్పులను నివారించడానికి, కార్మికమార్కెట్ సవాళ్లను ఎదుర్కోవడానికి, న్యాయమైన, మరింత సుస్థిరమైన భవిష్యత్తును సృష్టించడానికి ఇప్పుడు చర్యలు తీసుకోవాలి అని తెలిపింది. ఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనకు తోడ్పడేందుకు నైపుణ్య శిక్షణ, విద్య, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టాలి. అసమానతలను తగ్గించడానికి సామాజిక భద్రత, సురక్షితమైన పని పరిస్థితులకు మెరుగైన ప్రాప్యతను అందించాలి. తక్కువ ఆదాయ దేశాలు స్థానిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి రెమిటెన్స్‌లు, దయాస్పోరా నిధులనుఉపయోగించుకోవచ్చు. దక్షిణాసియాలో సాపేక్షంగా అధిక వృద్ధి రేట్లను సూచిస్తూ నివేదిక భారతదేశవృద్ధి పనితీరు ద్వారా నడపబడుతుందని పేర్కొంది. 2024లో జీడీపీ 6.2శాతం, 2025లో 5.8 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసిన దక్షిణాసియాలో జీడీపీ పనితీరుకు భారత్ వృద్ధి ఊతమిస్తోంది అని తెలిపింది.2024లో 6.9శాతంగా, 2025లో 6.4 శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. మానిటరీ పాలసీ సడలింపు, బలమైన దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులే భారత్ వృద్ధికి కారణమని అంతర్జాతీయ మానిటరింగ్ ఫండ్ వంటి అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. ●

మనవి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: tpage@vaartha.com)

# కుమారుడు పోషణ బాధ్యత తల్లికే సొంతం

## అతుల్ సుభాష్ ఆత్మహత్య కేసులో సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ, జనవరి 20:** తన భార్య తనను మానసిక వేధింపులకు గురిచేస్తోందని 40 పేజీల లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్‌సుభాష్ ఏకైక కుమారుడు ఆతనిభార్య నికితా సింఘానియాతోనే ఉంటాడని సుప్రీంకోర్టు ప్రకటించింది. జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎస్సీ శర్మల బెంచ్ ఈకేసును విచారించి సోమవారం తీర్పు వెలువరించింది. సుభాష్ తల్లి అంజుదేవి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించారు. తమ మనవడిని తమకు అప్పగించాలని, వారు ఎక్కడ దాచి ఉంచింది కూడా చెప్పడంలేదని, గోప్యంగా ఉంచుతున్నారని కోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. అలాగే దిన్నారితో వీడియోల లింక్‌లో మాట్లాడిన తర్వాత కోర్టు సింఘానియా న్యాయవాదిని ఈ బాలుడిని తమముందు హాజరుపరచాలని చెప్పారు. ఇదిలా ఉండగా పిటిషనర్లు ఒక వారం రోజులు వ్యవధి ఇస్తే సమగ్ర అఫిడవిట్ దాఖలు చేస్తామని కోరారు. అయితే జస్టిస్ నాగరత్న ఆ విజ్ఞప్తిని తిరస్కరించారు. ఇదొక హెబియస్‌కార్పస్ పిటిషన్ అని మేం పిల్లాడినిచూడాలనుకుంటున్నామని, ముందు ఆతడిని కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించింది మరో తేదీన ఈ కోర్టు విచారణచేస్తుందని అన్నారు. అనేకసార్లు విచారణల్లో బెంచ్ ఆ బాలుడిని చూపించాలని ఆదేశించింది. అంతకుముందు ఇదే నెలలో సింఘానియా కోర్టుకు పిటిషన్ చెపుతూ బోర్డింగ్ స్కూలు విద్యార్థి తనకుమారుడుని హర్యానాలోని ఫరీదాబాద్ స్కూలులో చదువుకుంటున్నాడని తెలిపింది. అతుల్‌భార్య సింఘానియా అరెస్టు తర్వాత అతుల్ తల్లిదండ్రులు అంజుదేవి, పవన్‌కుమార్‌లు తమ మనవడిని తమకు అప్పగించాలని డిమాండ్‌చేసారు. సింఘానియాకు కానీ ఆమె కుటుంబీకులు కానీ తమ మనవడి వివరాలు తెలియకుండా గోప్యంగా ఉంచుతున్నారని వాదించారు. అయితే సింఘానియా మాత్రం తన కుమారుడు తన మేనమామ సుశీల్ సింఘానియా వద్ద ఉన్నాడని తెలిపింది. ఆతర్వాత ఎక్కడ ఉన్నాడో కూడా చెప్పకపోవడంతో కర్ణాటక,ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల పోలీసుశాఖలనుబాలుడి ఆచూకీతో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. తన బామ్మతో బాలుడు కనీససమయం కూడా గడపలేదని కోర్టు అంగీకరించింది. అయితే ఈకేసులో బాలుడు పిటిషనర్ నానమ్మ వెంటనే ఉండాలని లేదని జస్టిస్ నాగరత్న చెప్పారు. అంతేకాకుండా సరైన దిగువకోర్టులో బాలుడి కస్టడీ కోసం పిటిషన్ వేసుకోవాలని సూచించారు. 2019లో అతుల్ సుభాష్, నికితా సింఘానియాలు పెళ్లి అయింది. 2020లో కుమారుడు జన్మించాడు. 2021లో సింఘానియా దంపతులు బెంగళూరుకు మారిపోయారు. 2022లో సుభాష్‌పై ఆమె కుటుంబ కలహాల కోర్టులో కేసులు నమోదు చేసారు. రెండేళ్ల తర్వాత సుభాష్ తన బెంగళూరు ఫ్లాట్‌లో గత ఏడాది డిసెంబరు 9న చనిపోయాడు. 81నిమిషాల వీడియో, 24 పేజీల స్యూసైడ్‌నోట్ రాసి చనిపోయిన అతుల్ సింఘానియా ఆమె కుటుంబం తనపై తప్పుడు కేసులు నమోదు చేసిందని, తనపైనా, తన తల్లిదండ్రులపైన కేసులు వేసి మూడు కోట్లు డిమాండ్ చేస్తోందని వాదించారు. ఇలాంటి 'కేసుల్లో' న్యాయవ్యవస్థ కూడా మహిళల పక్షపాతిగా మారుతోందని, చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని, మహిళల రక్షణకున్న చట్టాలను ఇతర మార్గాల్లో దుర్వినియోగపరుస్తున్నారని వాదించారు.



# పరిహారం సొమ్ము వద్దన్న ఆర్జీకర్ మృతురాలి తల్లిదండ్రులు

**కోల్‌కతా, జనవరి 20:** ఆర్జీకర్ ఆసుపత్రిలో పిజిట్రైనీవైద్యురాలిపై హత్యాచారంకేసులో ఏకైక నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు శిక్ష విధించిన న్యాయస్థానం హతురాలి కుటుంబానికి 17 లక్షలరూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అయితే మృతురాలి తల్లిదండ్రులు తమకు ఎలాంటి పరిహారం వద్దని కోర్టుకు నివేదించారు. న్యాయమూర్తి అనిర్బన్‌దాస్ ఈ కేసును విచారించి సీల్డాకోర్టులో సోమవారం తీర్పును వెలువరించారు. యావజ్జీవఖైదు శిక్షను విధించడంతోపాటు మృతురాలి కుటుంబానికి రూ.17లక్షలు చెల్లించాలని ఆదేశించారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసులు వంటి కోవలోకిరాదని అందువల్లనే మరణశిక్షను విధించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. తీర్పు వెలువరించే సమయంలో కోర్టుహాలులో ఉన్న మృతురాలి తల్లిదండ్రులు తమకు ఎలాంటిపరిహారం వద్దని న్యాయం కావాలని అన్నారు. జడ్జి స్పందిస్తూ తాను ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసానని, వారికి ఇష్టమైన సమయంలో ఈ సొమ్మును వినియోగించుకోవచ్చని, అయితే ఈ పరిహారం హత్యాచారం జరిగినందుకు ఇచ్చింది కాదని, న్యాయపరంగా ఉన్న అంశాలను పరిగణనలోనికి ఇచ్చినదని అన్నారు. అయితే నిందితుడిపై నమోదయిన అభియోగాలు రుజువు అయ్యాయని అందువల్లనే ఆతడిని సాక్ష్యాల ఆధారంగానే దోషిగా తేల్చినట్లు తెలిపారు. ప్రాసిక్యూషన్ నిందితుడికి మరణశిక్ష సరైనదని వాదించింది. సమాజంలో న్యాయంపై ఉన్న విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి నిందితులకు మరణశిక్ష వేయాలని కోరారు. అయితే ఈకేసు అత్యంత అరుదైన కేసుల కేటగిరీలోకి రాదని అలాంటి కేసులకు మరణశిక్ష విధించడం జరుగుతుందని జడ్జి తిరస్కరించారు.



# శబరిమల అయ్యప్ప ఆలయం మూసివేత!

## వెల్లడించిన ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు

**తిరువనంతపురం, జనవరి 20:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకరవిళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థానమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండునెలల పాటు జరిగే మండల, మకరవిళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండలపూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజుల పాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టిడిపి తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని, ఆ తర్వాత మేల్శాంతి అరుణ్‌కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. హరివరాసనం పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

# ప్రియుడిని హతమార్చిన యువతికి మరణశిక్ష

## కేరళ కోర్టు సంచలన తీర్పు



**తిరువనంతపురం, జనవరి 20:** తన చెలికాడికి కూల్‌డ్రింక్‌లో విషం ఇచ్చి హత్యచేసిన నేరం రుజువుకావడంతో 24 ఏళ్ల మహిళకు కేరళ కోర్టు సోమవారం మరణశిక్ష విధించింది. గ్రీష్మ అనే మహిళ తనతో ఉన్న 23 ఏళ్ల ప్రియుడు షారోన్‌రాజ్‌ను అంతంచేయాలనినిర్ణయించుకుని ఈ ఘాతుకానికి పాల్పడింది. వారి మధ్యఉన్న బంధం తెంచుకోడానికి ప్రియుడిని అంతమొందించడమే ఏకైకమార్గంగా ఆమె భావించింది. స్థానిక కోర్టు గ్రీష్మ ఆమె మేనమామలను దోషులుగా నిర్ధారించింది. ఈకేసులో నిందితురాలి వయసును చూసి క్షమించాల్సిన అవసరం లేదని నేర తీవ్రత దృష్ట్యా వారికి మరణశిక్ష విదించాల్సి వస్తోందని అలాగే ఆమె విద్యాపరమైన ఉన్న తలక్ష్యాలను కూడా పరిగణనలోనికి తీసుకోలేమని వెల్లడించింది. అయితే అంతకుముందు ఎలాంటి నేరచరిత్రలేకపోయినా ఆమె తల్లి తండ్రులకు ఒక్కతే కుమార్తె అని చూసినా కూడా నేర తీవ్రతముందు అవన్నీ పరిగణనలోనికి తీసుకోలేమని న్యాయమూర్తి అన్నారు. క్రమానుగతంగా సాక్ష్యాలు, శాస్త్రియ ఆధారాలను చూపించి నేరం రుజువుపరిచింది. కేరళలో అతిపిన్న వయసులో మరణశిక్ష పడిన మొట్టమొదటి ఖైదీగా గ్రీష్మ నిలిచింది. బాధితురాలి న్యాయవాది మాట్లాడుతూ సాక్ష్యాలను కోర్టు అంగీకరించిందని తాను కోర్టులో వాదనలు వినిపిస్తున్న సమయంలోనే గుర్తించానని, కోర్టు సాక్ష్యాలను విశ్వసించిందని, అయితే ఈ తీర్పు అత్యంత అరుదైన కేసుగా పరిగణించి శిక్షను తగ్గించాలని కోరామన్నారు. అంత తీవ్రస్థాయి తీర్పు బాధితురాలికి అవసరంలేదని మరణశిక్షను జీవితఖైదుగా మార్చాలని కోరినట్లు తెలిపారు. అయితే నేరం చేసిన తీరును పరిగణనలోనికి తీసుకుంటే నిందితురాలికి మరణశిక్షే కరెక్టని ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ విఎస్ వినీత్‌కుమార్ తెలిపారు. 2022లో గ్రీష్మ తన బాయ్‌ఫ్రెండ్‌కు ఒక ఆయుర్వేదిక్ టానిక్‌లో విషం కలిపి తాగించింది. 11రోజుల తర్వాత అన్ని అవయవాలు దెబ్బతిని చనిపోయినట్లు తేలింది. రాజ్ తనతో ఉన్న బంధాన్ని తెంచుకునేందుకు ఇష్టపడకపోవడంతోనే ఈదుశ్చర్యకు పాల్పడింది. తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తితో తన పెళ్లి కుదిరిందని అయినా కూడా రాజ్ తన వెంటపడుతుండటంతో ఈ దురాగతానికి పాల్పడింది. పారాసిటమాల్ మాత్రలు పండ్లరసంలో కలిపి తాగించేందుకు ప్రయత్నించింది. అయితే ప్రియుడు ఆ రసం రుచి లేకపోవడంతో తాగడానికి నిరాకరించాడు. తిరువనంతపురం జిల్లాలోని పరస్సల గ్రామానికి చెందిన రాజ్ బిఎస్‌సీ రేడియాలజీ విద్యార్థి. ఈకేసులో గ్రీష్మ ఐపిసిలోని హత్య, హత్యకు కుట్ర, నమ్మకద్రోహం వంటి అభియోగాల కింద శిక్షార్హురాలని ప్రాసిక్యూషన్ వాదించింది. సాక్ష్యాలు ధ్వంసం చేసేందుకు కూడా యత్నించిందని మరో సెక్షన్ పెట్టారు. నిందితురాలి తల్లిని కూడా కస్టడీలోకి తీసుకున్నప్పటికీ ఆధారాలు సాక్ష్యాలు లేనందున ఆమెను విడుదల చేసారు.



# డొనాల్డ్ ట్రంప్ డిన్నర్‌లో నీతా అంబానీ చీరె ప్రత్యేకతలు!

**వాషింగ్టన్, జనవరి 20:** డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరయ్యేందుకు దేశ విదేశాల నుంచి అతిరథమహారథులు వాషింగ్టన్‌కు తరలివచ్చారు. వారికోసం ట్రంప్ ప్రత్యేక డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ విందుకు రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీతో పాటు ఆయన భార్య నీతా అంబానీ హాజరయ్యారు. అయితే ఈ డిన్నర్‌లో నీతా అంబానీ ధరించిన చీరె అందరినీ ఆకర్షించింది.
కాంచీపురం నేతతో నలుపు రంగు చీరలో నీతా అంబానీ మెరిసిపోయారు. అలాగే బ్లాక్ కలర్ ఫ్లవర్ బ్లౌజ్‌తోపాటు శతాబ్దాల నాటి ఆభరణాలను సైతం ఆమె ధరించారు. ప్రముఖ కళాకారుడు బి.కృష్ణమూర్తి ఈ చీరెను నేశారు. అలాగే బ్లౌజ్‌ను ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్‌మల్హోత్రా డిజైన్ చేశారు. చెవులు, మెడ, చేతికి పచ్చని పూసలు, రాళ్లతో పొదిగిన ఆభరణాలను ఆమె ధరించారు.
అలాగే చేతి మణికట్టుకు సైతం పచ్చని రాయితో చేసిన ఆభరణాన్ని ధరించి.. ఈ డిన్నర్‌లోనే నీతా అంబానీ మెరిసిపోయారు. మొత్తం స్వదేశీ వస్తువులను ఇలా ధరించడం ద్వారా నీతా అంబానీ భారత్‌పై ఉన్న తన అనుబంధాన్ని మరింత ధృడపరుచుకొన్నారు.
ట్రంప్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఈ నెల 18న ముకేష్ అంబానీ దంపతులు అమెరికాకు చేరుకున్నారు. తర్వాత ట్రంప్‌ను కలిసి.. ఈ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ట్రంప్ సారథ్యంలో భారత్, అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త పుంతలు తొక్కుతాయన ముకేష్ అంబానీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# జెఎంఎం ఉపాధ్యక్షురాలిగా కల్పనా సోరెన్



**గాండీ(జార్ఖండ్), జనవరి 20:** గాండీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ సతీమణి కల్పనాసోరెన్‌ను పార్టీ ఉపాధ్యపదవికి నియమితులవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోజరిగే పార్టీ జాతీయ కన్వెన్షన్‌లోనే సోరెన్ ఈనిర్ణయం ప్రకటిస్తారని అంచనా. కల్పన కూడా పార్టీ బాధ్యతలు స్వీకరించి మరింత పటిష్టం చేయాలన్న ఉత్సాహంతో ఉన్నారు. ఈ కన్వెన్షన్‌లో జెఎంఎం ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన రికార్డుస్థాయి మెజార్టీని మరింతపెంచేదిశగా చర్చలు కూడా జరపాలని నిర్ణయించింది. జెఎంఎం 34స్థానాలను గెలిచిన సంగతి తెలిసిందే. బీహార్,అసోం, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌ఘర్, తమిళనాడునుంచి వచ్చే ప్రతినిధులు కూడా ఈసారి కన్వెన్షన్‌లో పాల్గొంటారని పార్టీప్రతినిది ఒకరు తెలిపారు. జెఎంఎం గతంలో 2021లో కన్వెన్షన్ నిర్వహించింది. కొవిడ్‌కారణంగా నామమాత్రంగానే ఈ సదస్సును పూర్తిచేసుకుంది. అయితే ఈసారి భారీస్థాయిలో నిర్వహించాలని నిర్ణయించింది. దీనివల్ల పార్టీ ఇతర రాష్ట్రాల్లో విస్తరించే అవకాశంకూడా ఉంటుందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. అయితే పార్టీ కన్వెన్షన్ రాంచీలోనా లేక దుంకాలోనా అన్నది నిర్ధారణకాలేదు. స్టార్ క్యాంపెయి నర్‌గా కల్పనా సోరెన్ ఈసారి ఎన్నికల్లో వందకుపైగా ర్యాలీల్లో ప్రసంగించారు. ఇండియా కూటమి విజయంలో ఆమె కూడా కీలకపాత్రపోషించారు. పార్టీ వెల్లువలాంటి విజయానికి ఆమె కీలకంగా నిలిచారు. అందుకోసమే ఇపుడు పార్టీలో ఆమెకు క్రియాశీలక భూమిక ఇవ్వాలని నిర్ణయించారు. పార్టీ ఉపాధ్యక్షపదవికి ఆమెను నామినేట్ చేస్తారని అంచనా. అంతకుముందే కల్పనా సోరెన్ రాష్ట్ర మహిళా శిశు అభివృద్ధిసంక్షేమకమిటీకి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. స్పీకర్ రవీంద్ర నాథ్ ఆధ్వర్యంలో మొత్తం 25 హౌస్‌కమిటీలు కూడా ఏర్పాటుచేసారు. ఇండియాకూటమి ప్రచారంలో కూడా జార్ఖండ్ ఝుకేగానహీ ఇండియా రుకేగా నహీ అన్ననినాదాన్ని బహుముఖ ప్రచారంలోకి తెచ్చారు.

# భారత్ ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు..



**న్యూఢిల్లీ, జనవరి 20:** ఈ నెల 26న జరిగే 76వ గణతంత్రదినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతో పాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పనితీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ వన్యప్రాణి సంరక్షులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎతైన మానవ పిరమిడ్‌ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్‌ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈటీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్‌రికార్డ్స్ సహా 33ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1934 నుంచి ఇప్పటి వరకు డేర్‌డెవిల్స్ టీమ్ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీడే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.



# భయపెడుతోన్న మౌంట్‌ఇబు అగ్నిపర్వతం

## 20 రోజుల వ్యవధిలో 1000 సార్లు విస్ఫోటం!

**జకార్తా, జనవరి 20:** ఇండోనేసియా ప్రజలను మౌంట్ ఇబు అగ్నిపర్వతం వణికిస్తోంది. ఒక్క జనవరి నెలలోనే వెయ్యిసార్లు విస్ఫోటం చెందిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండొచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నార్త్ మలుకు ప్రావిన్స్‌లోని హల్మహేరా ద్వీపంలోని మౌంట్ ఇబు జనవరి నుంచి విస్ఫోటం చెందుతూనే ఉంది. ఇప్పటివరకు దాని నుంచి గాలిలోకి 0.3 కి.మీ. వరకు బూడిద ఎగసిపడింది. తాజాగా ఆదివారం 1.5కి.మీ. మేర పైవరకు బూడిద కనిపించింది. మౌంట్ ఇబు అబ్జర్వేషన్ పోస్ట్ వరకు శబ్దం వినిపించిందని ఇండోనేసియా జియోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. ఇక ఒక్క ఆదివారమే 17సార్లు అగ్నిపర్వతం బద్ధలైందని తెలిపింది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా చుట్టుపక్కల ఆరు గ్రామాల్లోని మూడు వేల మంది గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు ఖాళీ చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే పలువురు గ్రామస్థులు అధికారుల హెచ్చరికలను పాటించేందుకు నిరాకరిస్తున్నారు. తమ పంటలను మధ్యలో వదిలి వచ్చేయడానికి వారు సిద్ధంగా లేరు. అయితే అధికారులు మాత్రం వారికి నచ్చజెబుతున్నారు. ఇండోనేసియాలోని క్రియాశీలక అగ్నిపర్వతాల్లో మౌంట్ ఇబు కూడా ఒకటి. అది గత జూన్ నుంచి మరింత క్రియాశీలకంగా మారింది.

# నిర్లక్ష్య డ్రైవింగ్‌తో 35 మంది బలి

# చైనా వృద్ధుడికి మరణశిక్ష అమలు

**బీజింగ్, జనవరి 20:** చైనాలో ఇటీవల ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారు నడిపి 35 మంది ప్రాణాలు పొట్టన బెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో నిందితుడికి మరణశిక్ష పడగా న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి శిక్ష అమలు చేశారు. మరో కేసులో ఓ యువకుడికీ ఇదే విధంగా మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా సిసిటివి వెల్లడించింది. చైనాకు చెందిన ఫాన్ వీకియూ (62) అనే వ్యక్తి గతేడాది నవంబరు 11న ఝుహాయ్ నగరంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ బయట నిర్లక్ష్యంగా కారు నడిపాడు. అక్కడ వ్యాయామం చేస్తున్న వారిపై దూసుకెళ్లిన ఘటనలో 35 మంది మరణించగా మరో 43 మంది గాయపడ్డారు. తర్వాత కారులో తనను తాను కత్తితో పొడుచుకుని ప్రాణాలు తీసుకునేందుకు యత్నించాడు. కోమాలోకి వెళ్లిన అతడిని ఆస్పత్రిలో చేర్చారు. ఇటీవలే విడాకులు తీసుకున్నాడని, భార్యతో జరిగిన ఆస్తి పంపకంలో అసంతృప్తికి గురవడంతోనే అతడు ఈ ఘోరానికి పాల్పడ్డాడని ప్రాథమిక విచారణలో తేలింది.
ఈ కేసుపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఘటన అత్యంత ఘోరమైనదిగా పేర్కొంటూ నిందితుడికి మరణశిక్ష విధించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడికి మరణశిక్ష అమలు చేసినట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. చైనాలో ఇటువంటి దారుణాలు అరుదే అయినప్పటికీ గతేడాది అక్కడ ఈ తరహా ఘటనలు వరుసగా చోటుచేసుకోవడం గమనార్హం. జియాంగ్సు ప్రావిన్సులో గత నవంబరులో ఓ యువకుడు కత్తులతో దాడికి పాల్పడిన ఘటనలో 8 మంది మృతి చెందగా 17 మంది గాయపడ్డారు. ఈ కేసులో స్థానిక న్యాయస్థానం నిందితుడికి మరణశిక్ష విధించింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ఈ 21 యేళ్ల యువకుడికి కూడా మరణశిక్ష అమలు చేశారు.



# ఐకమత్యం, లౌకికవాదం వైపే ఎన్సీపి

## మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్

**ముంబయి, జనవరి 20:** లౌకిక రాజకీయాలకు తమ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్రంలో మతపరమైన విద్వేషాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలను సహించబోమని మహారాష్ట్ర డిప్యూటీ సిఎం, ఎన్సీపి చీఫ్ అజిత్ పవార్ అన్నారు. సోమవారం ఆయన జల్నాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సారథ్యంలోని ఎన్సీపిలో కళంకిత వ్యక్తులకు చోటు ఉండదని తేల్చి చెప్పారు. మహారాష్ట్ర ఎప్పుడూ ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక సామరస్యానికి నిలయం. ఎన్సీపి ఐక్యమత్యం, లౌకికవాదం వైపే నిలబడుతుంది. వివిధ వర్గాల్లో విద్వేష బీజాలను నాటే వారిని, విభజన రాజకీయాల్లో పాల్గొనేవారిని మేం సహించం, కళంకిత వ్యక్తులను మన పార్టీలో చేర్చుకోవద్దు అని పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మాఝీ లడ్కీ బెహన్ యోజన ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసమే. ఆదాయపు పన్ను చెల్లించే వారు సైతం నెలవారీ నగదు బదిలీ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. తమకు తాముగా వారంతా ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలి. అర్హులైన లబ్ధిదారులు వచ్చే నెల నుంచి రూ.1500 చొప్పున అందుకుంటారు అని అన్నారు. ఇవిఎంలపై విపక్షాల ఆరోపణలు అర్థంలేనివని కొట్టిపారేసిన అజిత్ పవార్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

# 'ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు' మమతా బెనర్జీ




**కోల్‌కతా, జనవరి 20:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి సంజయ్‌రాయ్‌కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సిబిఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు అని విలేకరుల ఎదుట సిఎం మమతా పేర్కొన్నారు. కాగా గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసు బెంగాల్ పోలీసుల నుంచి సిబిఐకి బదిలీ అయింది. దీనిలో భాగంగా విచారణ అనంతరం ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌పేరును మాత్రమే చార్జిషీట్‌లో చేర్చింది. ఆసుపత్రి ఆవరణలోని సిసిటివిలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. శిక్ష ఖరారు చేయడానికి ముందు సంజయ్ తన వాదనలు వినిపించాడు. తాను ఏ నేరం చేయలేదని ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించారని అన్నాడు. తాజాగాకోర్టు అతడికి జీవిత ఖైదును విధించింది.



# తెరపైకి మాయావతి రెండో మేనల్లుడు

**లక్నో, జనవరి 20:** బహుజన్ సమాజ్ పార్టీ అధినాయకురాలు, యూపి మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన రెండో మేనల్లుడు ఇషాన్ ఆనంద్ (26)ను రాజకీయ తెరపైకి తెచ్చారు. రెండు రోజుల కిందట లక్నోలో జరిగిన బిఎస్పీ సమావేశంలో ఇషాన్‌ను ఆమె లాంఛనంగా పార్టీ నాయకులకు పరిచయం చేశారు. దీంతో పార్టీలో ఇషాన్ క్రియాశీలక పాత్ర పోషిస్తారనే ఊహాగానాలు ఊపందుకొన్నాయి. తన 69వ పుట్టిన రోజు వేడుకల మరుసటిరోజు జనవరి 16న మాయావతి పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిచయం చేసిన ఇషాన్ లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్‌నుంచి న్యాయవిద్య అభ్యసించారు. ఇషాన్ అన్న ఆకాశ్ ఆనంద్ ఇప్పటికే బిఎస్పీ జాతీయ కన్వీనర్‌గా ఉన్నారు. ఇటీవలి హర్యానా అసెంబ్లీ ఎన్నికల బాధ్యతలను పర్యవేక్షించిన ఆకాశ్ ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆకాశ్, ఇషాన్ ఇద్దరూ మాయావతి సోదరుడైన ఆనంద్‌కుమార్ సంతానం.

# సైఫ్‌పై దాడి కేసు..కోర్టులో ఇద్దరు న్యాయవాదుల గొడవ



**ముంబై, జనవరి 20:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవ పడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే..సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి నిందితుడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలో మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యంచేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒకటీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు న్యాయవాదులు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీసు కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్‌దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ పనులు చేసేవాడు. ఆ ఇల్లు సైఫ్‌అలీ ఖాన్‌దని తనకు తెలియదని, కేవలంచోరీ కోసమే వచ్చినట్లు పోలీసువర్గాలు వెల్లడించాయి.

# ఇప్పటివరకూ 18 లక్షల టన్నుల పత్తి సేకరణ

## తప్పు జరిగితే అధికారులు, జిన్నింగ్ మిల్లులపై చర్యలు

### వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల టన్నుల పత్తి సేకరణ లక్ష్యానికిగాను, ఇప్పటి వరకూ మద్దతు ధరకు 18 లక్షల టన్నులు సేకరించినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మిగిలి ఉన్న పత్తిని కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేకరించాలని సూచించారు. హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖ పనితీరుపై సోమవారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్తి మాత్రమే కాకుండా, ఇతర పంట ఉత్పత్తుల అమ్మకాలలో రైతుల పక్షాన ఉండి, వారికి గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో చొరవ చూపాలని ఆదేశించారు. ఫిర్యాదుల విభాగానికి అందే సమస్యలను వెంటనే పరిష్కారం చూపించే బాధ్యత తీసుకోవాల్సిందిగా స్పష్టం చేశారు. అదేవిధంగా ఫిర్యాదులలో తప్పని తేలితే అందుకు కారకులైన కమిషన్ ఏజెంట్స్, జిన్నింగ్ మిల్లుల లైసెన్సులు రద్దు చేస్తామని, అందులో ఉద్యోగస్తుల ప్రమేయం ఉన్నట్లు తేలితే వారిమీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్లకి సంబంధించి వార్తలు వచ్చినప్పుడు స్పందించాల్సిన బాధ్యత ఉందని, ఒకవేళ పరిష్కారం వారి స్థాయిలో లేనట్లయితే ప్రభుత్వ దృష్టికి తేవాలని సూచించారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉద్యోగులందరు సమన్వయంతో పనిచేసినప్పుడే రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మార్కెటింగ్ ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన పనుల పురోగతి అంత ఆశాజనకంగా లేవని, ప్రతి నెలకోసారి పనుల పురోగతిని సమీక్షించి, నివేదిక ఇవ్వా ల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా, ప్రాముఖ్యతను బట్టి పనులను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా ఉద్యోగస్తులకు కావాల్సిన సహాయ సహకారాలు అందించే బాధ్యత తమదని, అదే సమయంలో రైతుల హక్కుల పరిరక్షించే బాధ్యత మార్కెటింగ్ శాఖ అధికారుల మీద ఉందని వెల్లడించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయాలని హితవు పలికారు. వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు ఉదయ్ కుమార్ గత డిసెంబర్ వరకు మార్కెటింగ్ ఫీజు వసూళ్లలో వివిధ మార్కెట్ల పురోగతి, పత్తి సేకరణ వివరాలతో పాటు మార్కెటింగ్ శాఖ ద్వారా వివిధ మార్కెట్లలో చేపట్టిన పనుల పురోగతిని గూర్చి వివరించారు.





నాచారం డిపిఎస్‌లో ట్రాఫిక్ చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి ఈటల, ఎమ్మెల్యే బిఎల్ఆర్ తదితరులు

# రహదారి భద్రతే కాదు.. బాధ్యత కూడా అందరిదీ

## నాచారం డిపిఎస్‌లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కును ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (నాచారం), జనవరి 20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు. నాచారం ఢిల్లి పబ్లిక్ స్కూల్ ఆవరణలో నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్కు ప్రారంభోత్సవానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రవాణామంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, డిపిఎస్ సంస్థ నిర్వాహకులు, చైర్మన్ మల్కా కొమ రయ్య, డైరెక్టర్ పల్లవి, సీఈవో, డైరెక్టర్ యశస్వి మల్కా, డైరెక్టర్ త్రిభువన, సీనియర్ ప్రిన్సిపల్, డైరెక్టర్ సునీతా రావు తదితరులు కలిసి సోమవారం ప్రారం భించారు. గవర్నర్ మాట్లాడుతూ ఇది కేవలం భద్రత కాదు, 'రోడ్ బాధ్యత' అని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోడ్డు మీద బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు స్కూళ్లలో చేపట్టడం చాలా ముఖ్యమని, ఒక జీవితాన్ని కూడా రక్షించగలిగితే అది స్ఫూర్తిదాయకమని చెప్పారు. డిపిఎస్ నాచారం పాఠశాల ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంచి పని చేస్తున్నదని ఆయన ప్రశంసించారు. జై జవాన్, జై కిసాన్ నినాదాలతో పాటుగా జై విజ్ఞాన్, జై కిసాన్ డిపిఎస్ విద్యార్థులు ట్రాఫిక్ పార్క్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

**ట్రాఫిక్ పార్కు ప్రతి పాఠశాలలో అవసరం: మంత్రి పొన్నం**

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతి స్కూల్లో నిర్వహించాలన్నారు. విద్యార్థులు తమ కుటుంబాలల్లో ఈ అవగాహన కార్యక్రమాన్ని విస్తరించడానికి ప్రయత్నించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపి ఇటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, పట్నం మహేందర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, స్కూల్ చెర్మన్ మల్కా కొమురయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్, స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి రవాణా శాఖ ఉన్నతాధికారులు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

# ఒకే ఓటు, ఒకే ఎన్నిక విధానంతో ప్రాంతీయ పార్టీలకు ముప్పు

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం తేవాలి

### సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర. రాష్ట్ర విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం సిపిఎం కార్మిక, కర్షక నూతన భవానిన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో ఉద్యమాలు, త్యాగాల ద్వారా లేబర్ చట్టాలను సాధించుకుంటే వాటిని కుదించి నాలుగు చట్టాలు తీసుకరావడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కేంద్రం తీసుకవచ్చే చట్టాలను తిప్పికొట్టడానికి కార్మికులు కలిసికట్టుగా ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే ఓటు ఒకే ఎన్నిక విధానాన్ని తీసుకరావడానికి ప్రయత్నిస్తుందని దీంతో ప్రాంతీయ పార్టీలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం తేవాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే కోర్టు వెళ్తాం లేదంటే నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పివదన్నారు. దేశంలో, రాష్ట్రంలో అత్యాచారాలు, అక్రమాలు పెరిగిపోతున్నాయన్నారు.


తిరుపతి తొక్కిసలాట ఘటనలో గాయపడిన జిల్లెలగూడ పోరెడ్డి బుచ్చమ్మకు రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్న టిటిడి ధర్మకర్తలు పనబాక లక్ష్మి, నన్నూరి నర్సి రెడ్డి

# తిరుపతి తొక్కిసలాట బాధితురాలికి నష్టపరిహారం రూ. 2 లక్షలు అందజేత

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 20, ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం కోసం టిటిడి వారు తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ల జారీ కేంద్రం వద్ద ఈ నెల 8వ తేదీన రాత్రి జరిగిన తొక్కిసలాటలో గాయపడిన హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడకు చెందిన బాధితురాలు పోరెడ్డి బుచ్చమ్మకు రూ.2 లక్షల నష్టపరిహారం చెక్కును టిటిడి అందజేసింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిస లాటలో 6 మంది దుర్మరణం చెంది 51 మంది గాయపడిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే గాయపడిన బాధితుల్లో మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడకు చెందిన పోరెడ్డి బుచ్చమ్మ ఉన్నారు. ఆనాడు జరిగిన తొక్కిసలాటలో ఆమె గాయపడి అక్కడ చికిత్స కూడా తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలైన కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, నన్నూరి నర్సిరెడ్డి సోమవారం జిల్లెలగూడలోని ఓల్డ్ వెంకటేశ్వర కాలనీలో ఉంటున్న బుచ్చమ్మ నివాసానికి వచ్చి టిటిడి తరపున రూ.2 లక్షల చెక్కును అందజేశారు. అంతకు ముందు పనబాక లక్ష్మి బాధితురాలు బుచ్చమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# బియ్యంతోపాటు నిత్యావసరాల సరఫరాకు కసరత్తు

### ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** చౌకధరల దుకాణంలో రేషన్ బియ్యం తో పాటు నిత్యావసర సరుకులు కూడా పేదలకు సరఫరా చేసేందుకు పౌరసరఫరాల శాఖ కసరత్తు చేస్తున్నదని బిఆర్ఎస్ సన్నాసులు అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో చూడండని విప్ రామచంద్ర నాయక్‌అన్నారు. సోమవారం సిఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమం,హామీలు సమపాళ్లలో అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ నేతలు ప్రజలను పక్కదారి పట్టించేందుకు తోక తెగిన నక్కల్ల గాయి చేస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్లలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు,పెన్షన్ ఇచ్చారా..? అని ఆయన నిలదీశారు.

బిఆర్ఎస్ పాలనలో దేశంలో నే ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రభాగాన ఉన్నప్పుడు హరీష్ రావు, కేటీఆర్ నోరు మెదపలేదని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారని దుయ్యబట్టారు. మిమ్మల్ని ప్రజలు నమ్మబోరు అని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నేతలను గ్రామాల నుంచి ప్రజలు తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి కార్యాచరణకు అడ్డంకులు సృష్టించి రాద్ధాంతం చేస్తున్నారని ఆవేదన చెందారు.

# బిసిలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## ఫిబ్రవరి 6, 7వ తేదీల్లో ఢిల్లీలో ఒబిసి జాతీయ సదస్సు: ఆర్.కృష్ణయ్య


మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో జాతీయ నాయకుడు గుజ్జ కృష్ణ, ఎపి సంఘం అధ్యక్షుడు బోను దుర్గానరేశ్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** బి.సిలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ బిసి వర్గాల డిమాండ్‌పై ఫిబ్రవరి 6,7వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, బిసి అగ్రనేతలు పెద్ద ఎత్తున పోల్గొంటారని తెలిపారు. ఈ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబం ధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం నగరంలో ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బోను దుర్గా నరేశ్, గుజ్జ కృష్ణ అధ్యక్షత వహించారు. ఆ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లా డుతూ అన్ని రాజకీయ పార్టీలు బి సి లను ఓటు బ్యాంకుగా వాడు కుం టున్నారు. 75 సంవ త్సరాల కాలంలో 121 సార్లు రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టారు కానీ బీసీలకు రాజ్యాధికారం లో వాటా కల్పించడానికి పార్లమెం టులో బీసీ బిల్లు పెట్టలేదు' అని అన్నారు. బిసిల విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలని, త్వరలో జరుపబోయే జనాభా గణనలో కులాల వారి లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు.

# మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి


గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

## మైలారం గ్రామస్తుల ఆందోళన

### పోలీసులతో వాగ్వాదం.. పురుగుమందు డబ్బాలతో హెచ్చరిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 20, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా బాల్మూర్ మండలం మైలారం గ్రామంలోని సర్వే 121 లోని భూమిలో క్వర్జ్ తవ్వకాలకు కేటాయించిన మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. గ్రామంలోని సర్వే నంబర్ 121 లో 120 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో గుట్టగా ఉన్న 35 ఎకరాలను క్వార్జ్ తవ్వకాల కోసం మైనింగ్ శాఖ కొందరికి అనుమతులు ఇచ్చింది. కొద్ది రోజుల నుంచి అక్కడ తవ్వకాల పక్రియ మొదలైంది. కాగా మైనింగ్ వలన ప్రకృతి సహజ సంపదతో పాటు.. తమ భూములు, ఇల్లు దెబ్బతినే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. తమ నిరసనను పౌర హక్కుల నేతలు హరగోపాల్, గడ్డం లక్ష్మణ్‌ను ఆహ్వానించారు. అలాగే గ్రామంలోకి అధికారులు, మైనింగ్ నిర్వాహకులు రాకుండా గ్రామంలోని రోడ్డుపై ముళ్ల కంచె, రాళ్లు అడ్డుగాపెట్టి నిరసన వ్యక్తం చేశారు. సిఐ రవీందర్, ఎస్ఐ రమాదేవి గ్రామానికి వెళ్లి ప్రజలకు నచ్చ జెప్పే ప్రయత్నం చేసినా వినకపోవడంతో కొందరిని అక్కడి నుంచి తరలించారు. దీంతో కొంతమంది మహిళలు పురుగుమందు డబ్బాలు తీసుకొని ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం నేతలను వెల్దండ వద్ద పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు.

# జీతాలు చెల్లించండి మహాప్రభో

## ఇఎన్‌సి జనరల్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్న ఎఇఇలు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లుగా నీటిపారుదల శాఖ నియామకమై నాలుగు నెలలు గడుస్తున్నా మాకు జీతాలు ఇవ్వకపోవడంతో ఆర్థికపరంగా ఇబ్బందులకు గురవుతున్నామని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం జలసౌధలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రశాంత్‌పాటిల్, సిఎం సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, ఇఇన్‌సి అనిల్‌కుమార్‌ను కలిసి వేతనాలు రాకపోవడంతో పరాయి ఊళ్లలో నివాసం ఉంటూ అనేక బాధలు పడుతున్నాయమని, కనీసం ఇంటి అద్దెలు కూడా చెల్లించుకోలేకపోతున్నామని వివరించారు. ప్రసిడెన్షనల్ ఆర్డర్ ప్రకారం స్థానిక మల్టి జోనల్లలో మాకు పోస్టింగ్ ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా ఇతర జోన్‌లో పోస్టింగ్ ఇవ్వడంతో పేఅండ్‌అకౌంట్స్ డిపార్టుమెంట్ అకౌంట్స్ విభాగం సాకుగా చూపుతూ తొలుత జీతాలు నిలిపివేసింది.

రాష్ట్ర ఆర్థిక శాఖ కూడా ఏ నిర్ణయం తెలుపక జిడిఎకు వివరణ కోసం పంపి మా జీతాలపై ఏ నిర్ణయం ప్రకటించకత్రిశంకు స్వర్గంలో నిలిపిందని వారు ఆవేదన చెందారు.. యువ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల నియా మకాలు ఉత్తర్వులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో సెప్టెంబర్ మూడో వారంలో జల సౌధలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేసి ఇచ్చారు. నాలుగు నెల లకు పైగా గడుస్తున్నా,జీతాలు రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొత్తగా రీక్రూట్ అయిన ఎఇఇ లను వెంటనే రాష్ట్రపతి ఉత్తర్వులను అనుసరించి వాళ్ళ స్థానిక మల్టి జోన్లలో పోస్టింగ్ లు ఇచ్చి వాళ్ల జీతాలను తొందరగా వాళ్ళకి విడుదల చేయాలని హైదరాబాదు ఇంజనీర్ల సంఘం. అధ్యక్షులు రాపోలు రవీందర్, జనరల్ సెక్రటరీ చక్రధర్ డిమాండ్‌చేశారు. ఎఇఇలకు జీతాలు ఇవ్వాలని పలు సార్లు ప్రభుత్వానికి కూడా విన్నపాలు చేసినము, కానీ కొత్త ఎఇఇ లకు మాత్రం ఇబ్బందులు తప్పట్లేదని ఆవేదన చెందారు. ఇకనైనా వాళ్ళ స్థానిక మల్టి జోన్ లకు పంపి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు కూడా తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వర్కింగ్ ప్రెసిడెంట్ లు కె రాజశేఖర్, వి రామకృష్ణ, ఆర్ సత్య నారాయణ గౌడ్ ఒక ప్రకటనలో సంతకాలుచేస్తూ డిమాండ్‌చేశారు. నిలిచిపోయిన నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు.

# ఎఫ్‌టిఎల్ నిర్ధారణతోనే సమస్యలకు పరిష్కారం

## నాలుగైదు నెలల్లో ఆ ప్రక్రియ పూర్తి చేస్తాం : హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** నగరంతోపాటు ఓఆర్ఆర్ పరిధిలోని చెరువుల ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టిఎల్) నిర్ధారణ పూర్తయితే చాలావరకు సమస్యలు పరిష్కారమోతాయని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. నాలుగైదు నెలల్లో ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు ఎలాంటి సందేహాలకు ఆస్కారం లేకుండా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తిచేసి భవిష్యత్తులో చెరువుల కబ్జాకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు మొత్తం 89 ఫిర్యాదులను తీసుకున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాపై వచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే క్షుణ్ణంగా పరిశీలించి.. గూగుల్ మ్యాప్స్ తో పాటు సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ ఆర్ ఎస్ సీ(నేషనల్ రిమోట్ సెన్సింగ్) ఇమేజీలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఫిర్యాదుదారులకు చూపించి అందులో వాస్తవాలను వాకబు చేశారు. గతంలో ఆయా చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఎలా ఉండేవి.. హైడ్రా వచ్చిన తర్వాత ఎలా ఉన్నాయనేది గూగుల్ మ్యాప్స్, ఎన్‌ఆర్ఎస్ సీ ఇమేజీలను పరిశీలిస్తామన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత వెలసిన నిర్మాణాలను అనుమతులు లేకుంటే కూల్చివేస్తామన్నారు. అమీన్‌పూర్ చుట్టూ అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలోఆమున్సిపాలిటీ పరిధిలో పూర్తి స్థాయి సర్వే చేయిస్తామని తెలిపారు. అలాగే మేడ్చల్ జిల్లా నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోనే మేడికుంట చెరువు 45 ఎకరలా పరిధిలో ఉండేదని.. క్రమేణ కబ్జాలు జరిగి చెరువు కుంచించుకుపోయిందని అక్కడ నివాసం ఉన్న వృద్ధ దంపతులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి నియోజకవర్గంలోని డిఫెన్స్ కాలనీలో ప్రజావసరాలకు కేటాయించిన వెయ్యి గజాల స్థలాన్ని స్థానిక ప్రజాప్రతి నిధి కబ్జా చేసుకుంటూ వస్తున్నారని డిఫెన్స్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అలాగే మూసాపేటలోని ఆంజనేయనగర్ రోడ్డు నంబరు 9లో 2 వేల గజాల పార్కు స్థలం కబ్జాకు గురి అవుతోందని.. అడ్డుకున్న తమపై దాడికి దిగుతున్నారని స్థానికంగా ఉండే భార్యాభర్తలు వచ్చి ఫిర్యాదు చేశారు.

**వైసిసి మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డిపై హైడ్రాలో ఫిర్యాదు**

అమీన్ పూర్‌లోని 193 సర్వే నంబర్లో ఉన్న తన భూమిని వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి, రమేష్ ఇద్దరు కలిసి కబ్జా చేశారని బాధితురాలు హైడ్రా కమిషర్‌కు ఫిర్యాదు చేశారు. అధికా రాన్ని అడ్డుపెట్టుకుని మాజీ ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి దౌర్జన్యాలు చేశాడని.. అందుకు సంబంధించిన అన్ని ఆధా రాలు హైడ్రాకు సమర్పించానని ఆమె పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ కూడా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆమె పేర్కొన్నారు.



ఫిర్యాదుదారుడు తెచ్చిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ రంగనాథ్

# కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు కెసిఆర్, హరీశ్‌రావు వల్లే అన్యాయం

## కెఆర్‌డబ్ల్యుటి-2 అంశంపై హరీశ్‌రావు చిల్లర రాజకీయాలు

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** కెసిఆర్ పాలనలో కృష్ణా జలాల నీటి వాటాల్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పోతిరెడ్డి పాడు, రాయసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కళ్లు మూసుకుని ఉన్నారని దుయ్యబట్టారు..కృష్ణ ట్రిబ్యునల్ లో అంశపై హరీష్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.హరీష్ రావు దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని ఆవేదనచెందారు.అధికారంలో ఉండి బిఆర్ఎస్ మోసం చేసింది ఇప్పుడు మేము మన ప్రాంతానికి దక్కాల్సిన నదిజలాల వాట సాధించడానికి ప్రయత్నం చేస్తుంటే అడ్డుకుంటున్నారని అయనఅన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణాబెసిన్ ఆవలకు పంపే నీటికి ఆమోదం తెలపుతూ మన గొంతును కోస్తూ ఇక్కడి అవసరాలను కాలరాజేసి ఆంధ్రావారి మెప్పుకోసం వారికి 515టిఎంసిల నీటిని దారాదత్తం చేస్తూ కేసీఆర్ హరీష్ రావు లిఖిత పూర్వకంగా సంతకాలు పెట్టారని ఆయన విమర్శించారు.

మన తెలంగాణకు సహజ న్యాయసూత్రాల ప్రకారం 70శాతం నీటివాటా రావాల్సి ఉండగా కేవలం 298 టిఎంసి కి సంతకాలు చేసిన డాక్యుమెంట్స్ ఉన్నాయి ఆయన తెలిపారు. కృష్ణాజలాలలో ఇంత తక్కువ వాటా పొందడానికి ఆమోదం తెలపడం వల్ల వారికి కలిగిన ఆర్థిక ప్రయోజనం ఏమిటోకానీ తెలంగాణ గడ్డకు నీరు దక్కకుండా పోయిందని ఆవేదన చెందారు. కొత్త రేషన్ విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారం చేస్తున్నారు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ అన్నారు .అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని ఆయన తెలిపారు.రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది.ఆహార భద్రత చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే మంత్రిప్రస్తుతం 90లక్షల కార్డులు 2 కోట్ల 80 వేల మంది ఉన్నారు.బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 60వేలు మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారు. ప్రజా పాలన, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేస్తున్నాం.లిస్ట్ లో పేర్లు రాని వాళ్ల ప్రజావాణి, గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.


షాద్‌నగర్ గ్రంథాలయ సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

# ప్రతి ఇంట్లో గ్రంథాలయం ఉండాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు

### షాద్‌నగర్ గ్రంథాలయానికి రూ.5 లక్షలు కేటాయింపు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 20 :** సామాజిక మాధ్యమాలతో మంచి కన్నా చెడే ఎక్కువ జరుగుతున్నదని, సంస్కారంలేని విధానాలతో అనర్థాలు ఏర్పడుతు న్నాయని, వీటిని పారదోలాలంటే విద్యతోపాటు సంస్కారం నేర్పాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ గ్రేడ్-1 శాఖ గ్రంథాలయ నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి జూపల్లి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ సభకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ మధు సూదన్‌రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కె.మదన్‌మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్‌లుగా నక్క బాల్‌రాజ్, వీరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా క్యాసెట్ శ్రీను, తదితర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సభను ఉద్దేశించి మంత్రి జూపల్లి ప్రసంగిస్తూ సంస్కారం లేని జీవితం వ్యర్థమని, సమాజంలో చదువుకోకపోతే వినాశనం తప్పదని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయంతో పాటు ప్రతి ఇంట్లో కూడా ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాద్‌నగర్ గ్రంథాలయానికి తన శాఖ ద్వారా రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా డాక్టర్ రామకృష్ణ సైతం ఒక లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ చరిత్రను సృష్టించగల సత్తా గ్రంథాలయాలదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రను మార్చిన ఘనత గ్రంథాలయాలకు కూడా ఉందన్నారు. గ్రంథాలయాల్లో 75 ఏళ్ల పూర్తి చేసుకున్న రాజ్యాంగంపై పౌరులకు బోధించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదని, సేవచేసే సత్తా ఉంటేనే పదవులు చేపట్టాలన్నారు.

# ఆత్మీయ భరోసాకు 10లక్షల రైతు కూలీల గుర్తింపు

## అంచనా వ్యయం రూ.600 కోట్లు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఆత్మీయ భరోసా పథకానికి తెలంగాణలో 10 లక్షల మంది రైతు కూలీలను గుర్తించినట్లు తెలుస్తోంది. వీరికి ఈ నెల 26 నుంచి ఆర్థిక సహాయాన్ని అందించనుంది. ఈ పథకం కింద ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయలు జమ చేయనున్నది. ఈ స్కీమ్ కు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తుండగా లబ్ధిదారుల ఎంపిక ఒక కొలిక్కి వచ్చింది. సుమారు పది లక్షల కుటుంబాలను ప్రభుత్వం అర్హులుగా గుర్తించినట్లు సమాచారం. వ్యవసాయ భూమి లేకుండా, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న వారు ఈ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులు గా రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. అంతేకాకుండా ఉపాధి హామీలో సంవత్సరానికి కనీసం 20 రోజులు పని చేసి ఉండాలనే నిబంధన సైతం విధించింది. ఈ వివరాల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. కాగా ఉపాధి హామీ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 53.07 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. ఇందులో 1.10 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో 29 లక్షల మంది జాబ్ కార్డుదారులకు ఎలాంటి భూమి లేదని గుర్తించారు. ఇందులోనూ చాలా కుటుంబాలు ఏడాదిలో ఒక రోజు నుంచి పది రోజులు మాత్రమే పని చేసినట్లు గుర్తించారు.

కనీసం 20 రోజులు పని చేసి ఉండాలనే నిబంధనను అమలు చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. వీటిని ప్రామాణికంగా తీసుకుని వాటి ఆధారంగా రాష్ట్రంలో 10 లక్షల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించినట్లు అధికావర్గాల ద్వారా వెల్లడవుతోంది. వీరికి ప్రతి పంట సీజన్‌కు 6 వేల రూపాయల చొప్పున పంపిణీ చేయడం ద్వారా మొత్తం 600 కోట్ల రూపా యల మేర వ్యయం అవుతుందని అంచనా వేసింది.

# రాష్ట్రంలో ఖనిజ నిక్షేపాలు అపారం

## రూ.5,440 కోట్లకు చేరిన ఆదాయం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో ఖనిజ నిక్షేపాలు సమృద్ధిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వీటిలో లైమ్ స్టోన్, ఐరన్ ఓర్, మాంగనీస్, క్వార్ట్జ్, గ్రానైట్, రోడ్డు మెటల్, డోలమైట్ తదితర పెద్ద, చిన్న ఖనిజ నిక్షేపాలు ఉన్నాయన్నారు. వచ్చే ఏడాది కల్లా రాష్ట్రంలో 32 ఖనిజ బ్లాక్‌లను వేలం వేయనున్నట్లు వెల్లడించారు. ఒడిస్సాలోని కోణార్క్‌లో సోమవారం జరిగిన ఖనిజ మంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 2,552 మైనింగ్ మరియు ఖనిజాను లీజులు ఉన్నాయని వివరించారు. చిన్న ఖనిజాల లీజుల మంజూరు విషయంలో, అవసరమైన అనుమతులతో కూడిన బ్లాక్‌ల వేలం విధానాన్ని రాష్ట్రం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఖనిజ వనరుల ఆడిట్ కోసం డిజిపిఎస్, ఐజిఎస్ సర్వే పూర్తయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో నది తీరంలోని మట్టి, మెట్ట ఖనిజాల కోసం ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ పర్యావరణ మరియు ఇతర నియమ నిబంధనలకు అనుగుణంగా అనుమతి తీసుకుని ఇసుకను తవ్వడం, ప్రజలకు పారదర్శకంగా మరియు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం ద్వారా తక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు వివరించారు. ఖనిజాల ద్వారా 2014లో రూ.1,958 కోట్లు ఉన్న ఆదాయం 2023-24 నాటికి రూ.5,440 కోట్లకు పెరిగిందన్నారు. సోమవారం. రాష్ట్రంలో 2014లో ఖనిజ ఆదాయం 1,958 కోట్ల రూపాయలు ఉండగా 2023 24 నాటికి 5,540 కోట్లకు ఆదాయం పెరిగిందని తెలిపారు. ఖనిజాలు అనేవి విలువైన ప్రకృతి సంపదలని, అవి ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ముడిసరుకుగా ఉంటాయన్నారు. ఖనిజాల అన్వేషణ, అకర్షణ, నిర్వహణ అనేవి జాతీయ మరియు రాష్ట్ర లక్ష్యాల ప్రకారం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఖనిజాలు ఆర్థిక అభివృద్ధి యొక్క సమగ్ర వ్యూహంలో భాగస్వామ్యంగా ఉండి, దేశీయ పరిశ్రమను ప్రోత్సహించేందుకు మరియు దిగుమతిపై ఆధారాన్ని తగ్గించేందుకు దోహదపడాలని తెలిపారు. ఖనిజాలు రోజువారీ జీవితంలో ప్రధాన మరియు అవసరమైన ముడిసరుకులుగా ఉండి, ఆర్థిక, సామాజిక మరియు సాంకేతిక అభివృద్ధికి కీలకమైనవిగా నిలుస్తాయని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఆన్‌లైన్ మినరల్ ఈ పేమెంట్ మరియు ఈపర్మిట్ వ్యవస్థ గత 10 సంవత్సరాల నుంచి అమలు అవుతోందని వివరించారు.అలాగే ఖనిజ రవాణా కోసం డీలర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాన్సిట్ పాస్‌లను జెనరేట్ చేయడం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్మాణ పనుల్లో ఉపయోగించే రోడ్ మెటల్ వంటి ఖనిజాల కోసం జీరో పర్మిట్ విధానం గత సంవత్సరం నుంచి అమలు జరుగుతున్నట్లు చెప్పారు. పీల్ అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో ప్రాసెస్ చేయడం మరియు త్వరితంగా పరిష్కరించడం కూడా గత సంవత్సరం నుంచే అమలు చేస్తున్నామన్నారు. జిల్లా ఖనిజ ఫౌండేషన్ ద్వారా 2015 నుండి ఇప్పటివరకు రూ. 5,537 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ నిధిని ప్రభుత్వ పాఠశాలలతో పాటు వంటి ప్రాధాన్యతా రంగాల్లో వినియోగిస్తున్నామని అన్నారు. ఈ సమావేశం ఖనిజ సంపద అన్వేషణ, వినియోగం, అభివృద్ధి, మరియు ఖనిజ రంగంలో దేశ వ్యాప్తంగా ప్రగతి సాధించడంలో కీలకంగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు.

# సాహిత్యం రచయితలకు బిడ్డవంటిది

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

### రచయిత్రి స్వాతిశ్రీపాదకు సుశీలా నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం



సోమవారం రవీంద్రభారతిలో స్వాతిశ్రీపాదకు సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేస్తున్న జస్టిస్ జి.రాధారాణి, రమణాచారి, శివారెడ్డి, మనస్విని, చెన్నయ్య, రాము, ఆశాలత తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 20 ప్రభాతవార్త :** రచయితలకు తమ సాహిత్య రచనలు పిల్లలవంటివని, ఆ పిల్లలతో తమకు గుర్తింపువస్తే వారి ఆనందానికి అవధులే ఉండవన్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి పేర్కొన్నారు. రచయిత్రుల సాహిత్య కృషికి గొప్పనీరాజనం ప్రతిష్టాత్మక సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారమని అభివర్ణించారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి గురించి జగమంతా ఎరిగిందేనని, ఆ మహాకవి సాహిత్యరంగ విశిష్టసేవలు మరువలేనివన్నారు. ఆయన సతీమణి సుశీలా నారాయణరెడ్డి పేరుమీద సాహితీ అవార్డును నెలకొల్పడం, ఈ గొప్ప అవార్డును రచయిత్రులకు ఇవ్వడం అభినందనీయమని చెప్పారు.

ఇప్పటివరకు 41మంది మహోన్నత రచయిత్రులు ఈ అవార్డు అందుకోగా నేడు స్వాతిశ్రీపాద 42వ పురస్కారం అందుకొని వారి సరసన చేరడం గర్వకారణమని ఆమెను ఎంతగానో అభినం దించారు. రచన నా ఉనికి ఊపిరన్న స్వాతిశ్రీపాద మాట ఆమె వ్యక్తిత్వానికి నిలు వెత్తు నిదర్శనమని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి అన్నారు. స్వాగతోపన్యాసం డా. ఎం.కె.రాము పురస్కార ప్రాశస్త్యాన్ని, రసమయికి సినారె కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి, శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో ప్రముఖ రచయిత్రి స్వాతి శ్రీపాదకు శ్రీమతి సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం 2025 ప్రదానం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో సోమవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి విచ్చేసి విశిష్ట అతిథులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, సినారె మనువరాలు మనస్విని, ఆచార్య వంగరి త్రివేణి, డా. జె.చెన్నయ్య, రసమయి అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, ఎం.కె.ఆర్.ఆశాలత తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి స్వాతి శ్రీపాదను ఘనంగా సత్కరించి సుశీలానారాయణరెడ్డి సాహితీ పురస్కారం, పురస్కారంతోపాటు లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేసి ఎంతగానో అభినందించారు. సభకుముందు సాంస్కృతిక కార్యక్రమాల్లో గురువు కె.రామాచారి నిర్వహణలో ఆయన శిష్యబృందంచే సినారె గానవైభవం; డా. ఎం.కె.రాము రచించిన మహాకవి డా. సి.నారాయణరెడ్డిపై ఇందిర శిష్యబృందంచే నృత్యగీతం ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# రాష్ట్ర ప్రాజెక్టులకు ఆర్థిక సాయం, అనుమతులు ఇప్పించండి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వినతిపత్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి20:** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, అనుమతులు ఇప్పించేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. సోమవారం ఒడిస్సా రాష్ట్రం కోణార్క్‌లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆదే వేదికపై రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల ఆర్థిక అంచనాలు, అనుమతులతో కూడిన లేఖను కిషన్ రెడ్డికి డిప్యూటీ సీఎం అందజేశారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన అభివృద్ధి ప్రాజెక్టులను మీ పరిశీలనకు, అవసరమైన చర్యలు తీసుకోవడానికి మీకు తెలియజేయాలని కోరుకుంటున్నానని ఆ లేఖలో కోరారు.1.ప్రాంతీయ రింగ్ రోడ్:2016లో కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును సూత్రప్రాయంగా ఆమోదించింది. 2022 జూలై 3న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయ సంకల్ప సభలో 350 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ నిర్మాణాన్ని ప్రస్తావించారు. పాజెక్టు వ్యయం రూ.34,367.62 కోట్లు వివరాలు: ఉత్తర,దక్షిణ కారిడార్లకు కేంద్రం ఆర్థిక ఆమోదం ఇప్పటికీ ఇవ్వలేదు. భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 50శాతం ఖర్చును భరించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.2. రేడియల్ రోడ్ అభివృద్ధి:హైదరాబాద్ మెట్రో కారిడార్‌లోని 10 కొత్త గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ల అభివృద్ధి ద్వారా నగర విస్తరణకు



సోమవారం ఒడిశాలో జరిగిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రణాళిక రూపొందించారు. **ప్రాజెక్టు వ్యయం:** రూ. 45,000 కోట్లు3.మెట్రో రైల్ ఫేజ్2:హైదరాబాద్ మెట్రో ఫేజ్2కు సంబంధించి మొత్తం 76.4 కి.మీ మేర కొత్త కారిడార్లను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించాము. ప్రాజెక్టు వ్యయం: రూ.24,269 కోట్లు4. **మూసీ నది తీరాభివృద్ధి:** మూసీ నదికి పునరుజ్జీవన ప్రాజెక్టు, బాపు ఘాట్ వద్ద గాంధీ సరోవర్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు. ప్రాజెక్టు వ్యయం: రూ. 14,100 కోట్లు5. గోదావరి-మూసీ నదుల అనుసంధానం: గోదావరి నుంచి 5 టీఎంసీ నీటిని మళ్లించి మూసీ నదిని శుద్ధి చేయడం. ప్రాజెక్టు వ్యయం: రూ.7,440 కోట్లు6. హైదరాబాద్ నగరానికి సీజంపి (సిఎస్ఎంపీ): హైదరా బాద్ నగరానికి 7,444 కి.మీ పొడవునా సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించబడింది. ప్రాజెక్టు వ్యయం: రూ.17,212.69 కోట్లు7.వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రణాళిక:రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ కోసం సమగ్ర డ్రైనేజీ ప్రణాళిక. ప్రాజెక్టు వ్యయం: రూ.4,170 కోట్లు8. బందర్ పోర్ట్ నుండి హైదరాబాదు డ్రై పోర్టుకు గ్రీన్‌ఫీల్డ్ హైవే:బందర్ పోర్ట్, హైదరాబాదు మధ్య ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం. ప్రాజెక్టు వ్యయం: రూ.17,000 కోట్లు9. సింగరేణి బొగ్గు బ్లాక్ కేటాయింపు (ఎస్‌సిసిఎల్):తెలంగాణలోని గోదావరి వ్యాలీ బొగ్గు బ్లాక్‌లను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయిం చాల్సిందిగా అభ్యర్థన.10. సెమీకండక్టర్ మిషన్:సెమీకండక్టర్ తయారీ కోసం హైదరాబాదు అనుకూలమైన కేంద్రంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. మొత్తం వ్యయం: రూ. 1,63,559.31 కోట్లుమీ సముచిత జోక్యంతో ఈ ప్రాజెక్టులకు మంజూరులను పొందడంలో రాష్ట్రానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఆక్రమణలో ఆగ్రోస్ భూములు: సర్కార్‌కు అధికారుల నివేదిక

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలం గాణ వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ (ఆగ్రోస్)కు చెందిన వందలాది ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి. రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లా పరిధిలోని మోలాలిలో 24 ఎకరాలు, ఆసిఫాబాద్ జిల్లా బెల్లంపల్లిలో 543 ఎకరాలు కబ్జా అయ్యాయి. ఈ మేరకు ఆగ్రోస్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఆగ్రోస్‌కు చెందిన 29/1, 31 సర్వే నంబర్లు కలిగిన 23 ఎకరాల 28 గుంటల భూములు హైదరాబాద్ జిల్లాలోని మారేడ్‌పల్లి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ మండలాల తహసీల్దార్ల పరిధిలో ఉంది. ఆగ్రోస్ అధికారులు ఈ భూములకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో రియల్టర్లు, స్థానికులు, భూబకా సురుల కన్ను ఈ భూములపై పడి ఆక్రమణలకు గురైంది. అలాగే మేడ్చల్ జిల్లా బాలానగర్ మండలం చింతల్‌లోని సర్వే నంబర్లు 221, 222లోనూ ఆగ్రోస్‌కు 10 ఎకరాల భూమి ఉండగా, అందులో కొంత భాగం కబ్జాకు గురైంది. ఇక హైదరాబాద్ జిల్లా షేక్‌పేట్‌లోని సర్వే నంబర్ 403లో 687 గజాలను కూడా కబ్జా దారులు కబళించేందుకు యత్నించగా ఆగ్రోస్ ఇటీవల కంచె నిర్మించి, బోర్డును ఏర్పాటు చేసింది. అలాగే ఆసిఫాబాద్ జిల్లా బెల్లంపల్లిలోని సర్వే నెంబర్లు 18/19, 18/26, 18/27లో ఆగ్రోస్‌కు 543 ఎకరాల 15 గుం టల భూమి ఉంది. ఇది ఆక్రమణకు గురైందని ఆగ్రోస్ అధికారులు ఇటీవలే గుర్తించి, ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు



వర్క్ ఆర్డర్‌ను అందజేస్తున్న టెస్కో జీఎం అశోక్ రావు

## 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్లు అందచేత..

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 20, ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, నేతన్నల ఉపాధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూని ఫామ్ చీరల ఆర్డర్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సోమవారం అం దజేశారు. ఈ సందర్భంగా టెస్కో జీఎం అశోక్ రావు మాట్లా డారు. ఇందిరా మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ముందుగా ఒక చీరను (అందరికీ ఒకే రంగు చీర) ఆర్డర్స్ దాదాపు 4.24 కోట్ల మీటర్లు అందజేసినట్లు వెల్లడించారు. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయంసమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభు త్వ, ప్రైవేట్‌ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధిం చిన రూ.500 కోట్ల బకాయిలు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67లక్షల మీటర్లు ఆర్డర్స్ ఇచ్చా మని వెల్లడించారు. ఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి ప్రత్యేక కృతజ్ఞతలు సిరిసిల్ల వస్త్రపరిశ్రమ బాధ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో అత్యధికంగా రైతుల ఆత్మహత్యలు

## ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్,జనవరి 20,ప్రభాతవార్త:** దేశంలోనే అత్యధికంగా బిఆర్ఎస్ హయాంలోనే రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం సిఎల్పీ మీడియా పాయింట్‌విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు భరోసా మీద పచ్చి అబద్దాల హరీష్ రావు చెబుతుంటే, రైతు దీక్షలతో కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తూ షో చేస్తున్నారని విమర్శించారు.పదేళ్ల కెసిఆర్ సర్కార్ రైతులను పట్టించుకోలేదని2014-18 వరకు రుణమాఫీ పావలా పావలా చొప్పున చేస్తే రుణంకు బదులు కేవలం వడ్డీ మాఫీ అయ్యిందని ఆయన విమర్శించారు.ఫార్ములా రేస్ కేసును లొట్టపిచూ కేసు అన్న కేటీఆర్‌సుప్రీం లో పిటిషన్ వెనక్కి తీసుకున్నాడు అంటేనే ప్రభుత్వం నైతికంగా గెలిచినట్లయిందని ఆయన వివరించారు.రాష్ట్రాన్ని నలుగురు దోచుకొని, అప్పుల పలు చేశారుఅని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు రుణ విముక్తి కాలేదు.కానీ మా ప్రభుత్వం లో రైతుల రుణాలు మాఫీ చేసిందని వారు తిరిగి రుణాలు తీసుకుంటున్నారని తెలిపారు. జనవరి 26న రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని ఆది ప్రకటించారు.భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు.విద్వేష కథనాలను సోషల్ మీడియాలో బిఆర్ఎస్ ప్రచారం చేస్తున్నారని ఆవేదన చెందారు.బిఆర్ఎస్ హాయంలో రోజుకో రైతు ఆత్మహత్యలు చేసుకున్నారు.దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో 2014-20 మధ్య 6121 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గణాంకాలతో వివరించారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం కేటీఆర్ రోజుకో షో చేస్తున్నాడు.మొదటి ఏడాదిలో 61 వేల కోట్లు రైతు ప్రయోజనాల కోసం రాహుల్‌గాంధీ మార్గదర్శకంలో తెలంగాణలోని మా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆయన తెలిపారు.

# ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను తీర్చాలి

## గవర్నర్‌కు వినతి పత్రం అందచేసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను తీర్చాలని గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో గవర్నర్‌కు వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవిద్యారంగం ఎదుర్కొం టున్న సమస్యలు మొత్తం విద్యా వ్యవస్థపై ప్రభావితం అవుతుందన్నారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలనూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు, 2003నాటి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా చూడాలన్నారు.

దేశవ్యాప్తంగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకై, అంతర్జాతీయ స్థాయిలకు తగ్గట్టుగా విద్యార్థులను సిద్ధం చేయడానికై కేంద్ర ప్రభు త్వం తెచ్చిన జాతీయ విద్యా విధానం 2020ను తెలం గాణలో అమలు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లోని లక్షలమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు పెన్షన్ దారులకు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న డియర్‌నెస్ అలవెన్సులను వెంటనే విడుదల చేయాలన్నారు. పాఠశాలల్లో కనీససదుపాయాలను మెరుగుపరచాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే క్లియర్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ప్రజల హక్కులను కాలరాయరాదు

## మైలారం గ్రామానికి వెళ్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టు

**వెల్దండ, జనవరి 20 ప్రభాతవార్త:** బలప్రయోగం చేసి, ప్రభుత్వం ప్రజలు చేసే నిరసనను ఆపాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రజల హక్కులను కాలరాయరాదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. బల్మూరు మండలం మైలారం గ్రామంలో ఖనిజ తవ్వకాలను ఆపాలని అక్కడి ప్రజలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న ప్రొఫెసర్ హరగోపాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్‌ను జిల్లా ముఖ ద్వారమైన వెల్దండ, పోలీస్‌స్టేషన్ వద్ద సోమవారం పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆకలి నైనా భరించగలరని, స్వేచ్ఛమీద దాడి జరిగితే భరించరనే నినాదంతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అదే స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఎట్లా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. దేశవ్యాప్తంగా ఖనిజవనరులు తొవ్వుకోవడానికి ఒక వర్గం వచ్చేసింది, తొందరగా అధిక లాభాలు వస్తాయని, వారి దృష్టి దాని మీద పడింది, అప్పటి ప్రభుత్వంపై యురేనియం ప్రాజెక్టు విషయంపై పెద్ద ఉద్యమమే నడిపి నిలుపుదల చేశామ న్నారు. ప్రభుత్వాలు, ప్రజలు చెప్పే విషయానికి కూడా వినాల్సిన బాధ్యత వారిపై ఉందని, అక్కడి స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని ప్రజలతో మాట్లాడి ఖనిజ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

తవ్వకాలపై పునఃసమీక్షించి ప్రజలను ఒప్పించాలి లేదంటే, ఖనిజ తవ్వకాలనైనా ఆపాలి, ఖనిజాలను తవ్వడం అంటే మంచిదికాదు, మైలారం గ్రామంలోని ప్రజలు అక్కడి అడవిని నమ్ముకుని పచ్చని పొలా లు చెట్లును నమ్ముకొని ప్రజలు వాటిపై ఆధారపడి జీవిస్తు న్నారన్నారు.రాష్ట్రఅభివృద్ధి అవసరమనుకుంటే ప్రభుత్వం ప్రజలతో మాట్లాడాలి మాకు అనుమతించినట్లయితే అక్కడి వెళ్లిప్రజలతో మాట్లాడేవాళ్ళం. ఉద్యమాలు అంటేనే ప్రజాస్వామ్యం. ప్రజలు చెప్పేది వినాలి కానీ లేదంటే అప్రజాస్వామికమవుతుందన్నారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై పోలీసులు విడుదల చేశారు. హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు కార్యక్రమంలో పౌర హక్కుల నాయకులు, గడ్డం చేతన్ అడ్వకేట్ లక్ష్మణ్ ఉన్నారు.



సోమవారం జ్యూరిచ్ ను ంచి దావోస్‌కు రైలులో బయలుదేరిన తెలంగాణ సిఎంరేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు

# దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో తొలి రోజున పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి20:** దావోస్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తొలి రోజున గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు,ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.




# కూరగాయల సాగుపై దృష్టి పెట్టండి

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో కూరగాయల పంటల సాగుపై దృష్టి సారించాలని రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి సూచించారు. కమిషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కూరగాయల సాగులో ఫెస్టిసైడ్ వాడకం తగ్గించేలా చూడాలన్నారు. వంకాయ, బెండకాయ సాగులో విపరీతంగా ఫెస్టిసైడ్ వాడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా కూరగాయల సాగు అవుతున్నాయని, దాని ద్వారా రైతులు, వినియోగదారులు అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు. అలాగే సేంద్రియ, క్లస్టర్ సాగులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ సబ్సీడీలను క్లస్టర్ విధానంలో సాగుచేసే రైతులకు మరింత చేరేలా చూడాలని పేర్కొన్నారు. ఉద్యాన పంటలు సాగుచేసే రైతులతో సమావేశాలు, అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

అదేవిదంగా పురుగు మందులను విచ్చలవిడిగా వాడకాన్ని కట్టడి చేయడానికి వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలని వివరిం చారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, కమిషన్ సభ్యులు కేవీఎన్‌రెడ్డి, రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, భవానీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవాంజి దీప్తితో సహా 8 మందికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు

## 26న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి20:** గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను సోమవారం విడుదల చేసింది. ఈనెల 26న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ,దివ్యాంగుల సంక్షేమం,క్రీడలు,సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు.మాజీ కేంద్ర హోం కార్యదర్శి, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కె.పద్మనాభయ్య నేతృత్వంలోని కమిటీ అవార్డులకు వివిధ రంగాలకు నుంచి దరఖాస్తు చేసుకున్న వారినుంచి అభ్యర్థులను ఎంపిక చేసింది. సోమవారం ఆయన రాజ్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ అవార్డుకు ఎంపికైన వారి జాబితాను విడుదల చేశారు. అవార్డుకు ఎంపికైన వారిలో దుశర్ల సత్యనారాయణ(పర్యావరణపరిరక్షణ), అరికపూడి రఘు (దివ్యాంగుల సంక్షేమం),పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి(క్రీడలు), ప్రొఫెసర్ ఎ.పాండురంగారావు,పి.బి.కృష్ణ భారతికి సంయుక్తంగా (సంస్కృతి)ఉన్నారు. అలాగే సంస్థల విభాగంలో ధ్రువాంశు ఆర్గనైజేషన్(పర్యావరణ పరిరక్షణ).ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి(దివ్యాంగుల సంక్షేమం), ఆదిత్య మెహతా ఫౌండేషన్(క్రీడలు), సంస్కృతి ఫౌండేషన్(సంస్కృతి)లకు అవార్డులు అందజేయనున్నారు. అవార్డు కింద రూ.2 లక్షల నగదు పురస్కారం. జ్ఞాపిక అందజేయనున్నారు. ఈ అవార్డుకు గత నవంబర్ 2024లో దరఖాస్తు స్వీకరించగా, అందులో నాలుగు విభాగాల్లో 594 దర ఖాస్తులు వచ్చాయి. 331 నామినేషన్లు పట్టణ ప్రాంతాల నుంచి రాగా, 263 నామినేషన్లు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చాయి. ఇందులో 356 మంది పురుషులు,96 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్ దరఖాస్తు చేసుకున్నారు.

# రాహుల్‌పై అసోంలో నమోదైన కేసు ఉపసంహరించండి: విహెచ్

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** బిజెపి ఆర్‌ఎస్ఎస్ చేతిలో రాజ్యాంగ వ్యవస్థలు బంధీలైనాయని అన్నందుకు రాహుల్‌గాంధీపై అసోంలో పెట్టిన కేసు ఉపసంహరించి ప్రజాస్వామిక విలువలు పెంపొందించాలని పిసిసి మాజీ చీఫ్ మాజీ ఎంపి వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ అయోధ్యలో రామాలయం నిర్మించిన రోజే నిజమైన స్వాతంత్రం వచ్చిందని స్వతంత్ర సమర యోధులను అవమానపరిచేలా మాట్లాడితే ఎందుకు కేసులు పెట్టడంలేదని ఆయన నిలదీశారు. 1947 ఆగస్టు 15కాదు రాముడి గుడికట్టిన రోజే స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సమాజాన్ని పిల్లలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు మోహన్‌భగవత్‌పై కేసు పెట్టామని ఆయనతెలిపారు. అంబర్‌పేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' చేయడం హాపీగా ఉంది..

ప్రతి సంవత్సరం ఒక పండగ వాతావరణంతో మొదలౌతోంది. నా కెరీర్‌లో బీజీయస్ట్ ఇయర్ 2025. ప్రపంచ మంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీ లో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నా ను అన్నారు నవరసరాయ


డా.నరేష్ వికె

డా. నరేష్ విజయ్ కృష్ణ జనవరి 20 ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా విలేక రులతో ముచ్చటించారు.

ప్రతి సంవత్సరం ఒక పండగ వాతా వరణంతో మొదలౌతోంది. గత పదేళ్ళుగా యాక్టర్‌గా మళ్ళీ మెట్టుమెట్టు ఎదుగుతూ వస్తున్నా ను. వరుస విజయాలు వస్తున్నాయి. మొన్న బాహు బాలి, నిన్న పుష్ప2, నేడు సంక్రాంతికి వస్తున్నాం..ఇలా ప్రపంచమంతటా తెలుగు సినిమా విజయ బావుటా ఎగురు వేయడం గర్వకారణంగా వుంది. ఇలాంటి సినిమాలో నేను ఇంత బిజీగా ఉంటూ విభిన్న పాత్రలతో ఇటు థియేటర్‌లో అటు ఓటీటీలో ప్రేక్షకులని అలరించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సంవత్సరం విడుదలైన గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాం .. ఇలా అన్నీ తెలుగు సినిమాలు వంద కోట్లు దాటడం మన సక్సెస్. ప్రత్యేకంగా సంక్రాంతి వస్తున్నాం విజయం చాలా సంతోషాన్ని ఇచ్చింది. అనిల్ రావిపూడి నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన డైరెక్షన్‌లో దిల్ రాజు నిర్మాణం లో చేసిన సంక్రాంతి వస్తున్నాం మూడు వందల కోట్లు దాటుతుం దని విన్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. ఇందులో చేసిన చీఫ్ మినిస్టర్ క్యారెక్టర్ ప్రేక్షకులందరినీ ఆకట్టుకోవడం ఆనందంగా వుంది. ఈ ఏడాది బిగ్ సక్సెస్‌తో స్టార్ట్ అయ్యాను. ఈ సక్సెస్ అందరికీ కొనసాగాలని కోరుకుంటున్నాను. నా కెరీర్‌లో బిజీయస్ట్ ఇయర్ 2025. తొమ్మిది సినిమాలు ఏకకాలంలో షూటింగ్‌లో వున్నాయి. అన్నీ అద్భుతమైన సినిమాలు. ఇందులో రెండు లీడ్ రోల్స్ చేస్తున్నాను. గత ఏడాది వచ్చిన వీరంజనేయులు విహారయాత్ర ఓటీటీలో నాకు కొత్త మార్కెట్‌ని తెచ్చి పెట్టింది. శర్వానంద్ హీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ హిలేరి యస్ ఫిల్మ్ చేస్తున్నాం. అలాగే నారా రోహిత్‌తో సుందర కాండ, ఇంద్రగంటి సారంగ పాణి జాతకం, రవితేజతో ఓ సినిమా చేస్తున్నాను. మారుతి రైటింగ్స్‌లో బ్యూటీ అనే సినిమాలో లీడ్ రోల్ చేస్తున్నాను. చాలా సినిమాలు మీముందుకు రాబోతున్నాయి. ప్రతిపాత్ర విభిన్నం గా వుంటుంది. సీనియర్ డైరెక్టర్స్‌తో పాటు యంగ్ డైరెక్టర్స్ నా కోసం ప్రత్యేకంగా పాత్రలు రాయడం ఆనందంగా వుంది. దాదాపు ఏడు సినిమాలు యువ దర్శకుల దర్శ కత్వంలోనే చేస్తున్నాను. సినీ పరిశ్రమలో సక్సెస్ ఫుల్‌గా 52 పూర్తి చేసుకోవడం ఆనందంగా వుంది.

# 24న 'హత్య' విడుదల

మహాకాల్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ప్రశాంత్ రెడ్డి నిర్మాణంలో శ్రీ విద్యా బసవ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'హత్య'. ఈ చిత్రంలో ధన్య బాలకృష్ణ, పూజా రామ చంద్రన్, రవి వర్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జనవరి 24న ఈ చిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, దర్శకురాలు శ్రీవిద్య బసవ మాట్లాడుతూ, మధ' చిత్రానికి చాలా కష్టాలు ఎదుర్కొన్నాను. కరోనా వల్ల ఆ సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసుకోలేకపోయాను. ప్రశాంత్ వల్ల ఈ హత్య చిత్రం ఈ



స్థాయికి వచ్చింది. పెట్టే ప్రతీ పైసాకి బాధ్యత వహించాలని చాలా జాగ్రత్తగా సినిమాను తీశాం. లాభసాటి ప్రాజెక్టుగా హత్యను మల్చాలని అనుకున్నాను. హత్య షూటింగ్ టైంలో మేం చాలా కష్టాల్ని ఎదుర్కొన్నాం. మధ మూవీని చాలా మందికి చూపించి రిలీజ్ చేయమని అడిగాను. కానీ ఇప్పుడు మాత్రం ఎవ్వరినీ అడగలేదు. మా ట్రైలర్ వచ్చాక డిస్ట్రిబ్యూటర్లే వచ్చి మా సినిమాను అడిగారు. మేం సినిమా చూశాం. మాకు నమ్మకం పెరిగింది. ఈ సినిమా పట్ల నేను చాలా గర్వంగా ఉన్నాను. మా టీం కూడా ఈ సినిమాను చూసి ఫుల్ హ్యాపీగా ఉంది. మేం తప్పులు చేస్తూనే ఫిల్మ్ మేకింగ్‌ను నేర్చుకున్నాం. రవి అద్భు తంగా నటించారు. ఆయన పాత్రకు అందరూ కనెక్ట్ అవుతారు. సుధ పాత్రలో ధన్య అందరినీ ఆకట్టుకుంటుంది. ఎంతో ప్రిపేర్ అయి సెట్స్‌కు వస్తుంది. సలీమ కారెక్టర్‌లో పూజ మెప్పి స్తుంది. నేను ఓ మహిళా దర్శకురాలిగా మరిన్ని ఉమెన్ సెంట్రిక్ కథలు, కారెక్టర్‌లను రాయాలని అనుకుంటున్నాను. మా కెమెరామెన్ అభి సింక్‌లో పని చేస్తాడు. మ్యూజిక్ డైరెక్టర్ నరేష్‌తో నాకు చాలా ఏళ్ల నుంచి పరిచయం ఉంది. నరేష్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. అనిల్ ఎడిటింగ్ అందరినీ ఆకట్టుకుం టుంది. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి అని అన్నారు. ధన్యా బాలకృష్ణ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి ఇంత పెద్ద పాత్రను నాకు ఇచ్చిన విద్యకు థాంక్స్. చిన్నప్పటి నుంచి నాకు విజయశాంతి, మాలాశ్రీలా యాక్షన్ చిత్రాలు చేయాలనిఉండేది. ఇప్పటికి ఆ కల నెరవేరింది. ఈ చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. మా చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా సినిమాను అందరూ చూడండి. నచ్చితే అందరికీ చెప్పండి' అని అన్నారు. పూజా రామచంద్రన్ మాట్లాడుతూ, 'మళ్లీ తెలుగు పరిశ్రమకు రావడం ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు ఎంతో ప్రేమ లభిస్తుంటుంది. స్వామి రారా నుంచి నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన శ్రీవిద్యకు థాంక్స్. ధన్యతో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. డీఓపీ అభి, డైరెక్టర్ విద్య ద్వయం అద్భుతంగా పని చేసింది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమా జనవరి 24న రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, 'మా డైరెక్టర్ శ్రీవిద్యకు థాంక్స్. మా సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఈ సినిమాకు నేను ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశాను. నాకు ఆ అవకాశం ఇచ్చిన దర్శకురాలికి థాంక్స్.

# వరుణ్ తేజ్ 15వ మూవీ అనౌన్స్‌మెంట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టిన రోజును జరుపుకుంటు న్నారు, ఈ సందర్భంగా, వరుణ్ తేజ్ 15వ మూవీ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రిలీజైయింది. హ్యుమరస్ అండ్ అడ్వంచరస్ చిత్రాలను రూపొందించడంలో పేరుపొందిన మేర్లపాక గాంధీ విటి15 చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. ఈ ప్రాజెక్ట్‌ను యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అనౌన్స్ మెంట్ పోస్టర్ ఒక ప్రత్యేకమైన కొరియన్ కనెక్షన్‌ను చూపిస్తుంది. దీనిలో ఫైర్ డ్రాగన్ లోగోతో కూడిన జాడి, మంటలతో చుట్టుముట్టబడి వుంది.



పోస్టర్ కొరియన్ టెక్స్ట్‌తో సీక్రెట్‌ని మరింత పెంచుతుంది. ప్రేక్షకుల కోసం ఎంటర్టైనింగ్ అడ్వంచరస్ జర్నీని సూచిస్తుంది. మేర్లపాక గాంధీ థ్రిల్స్, హ్యుమర్ బ్లెండ్ చేస్తూ అద్భుతమైన స్క్రిప్ట్‌ను రాశారు. ఈ ఇండోకొరియన్ హర్రర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ యూనిక్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని పోస్టర్, ట్యాగ్‌లైన్ సూచిస్తోంది. తొలి ప్రేమ భారీ విజయం తర్వాత, వరుణ్ తేజ్ మరోసారి సెన్సేషనల్, బ్లాక్‌బస్టర్ సంగీత దర్శకుడు ఎస్. థమన్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రొడక్షన్ ప్రారంభం కానుంది.

ఇది దర్శకుడు మేర్లపాక గాంధీ, యువి క్రియేషన్స్‌తో వరుణ్ తేజ్ ఫస్ట్ కొలాబరేషన్. వరుణ్ తేజ్ గతంలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో విమర్శకుల ప్రశంసలు పొందిన కంచె సినిమా చేశారు. మేర్లపాక గాంధీ గతంలో యువి క్రియేషన్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ హిట్ ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాన్ని తీశారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక సిబ్బందికి సంబంధించిన వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# 'ప్రేమంటే' గ్రాండ్ లాంచ్

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరించబోతున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో సినిమా చేస్తున్నారు. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా డెబ్యు చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్లపై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. మేకర్స్ ప్రేమంటే అనే టైటిల్‌ను విడుదల చేశారు, రెండు టీ కప్పులు టెర్రస్‌పై వుంచి, ప్రశాంతమైన నగర రాత్రి వాతావరణాన్ని కలిగి ఉన్న ఎట్రాక్టివ్ పోస్టర్‌ను విడుదల చేశారు, థ్రిల్‌యూ ప్రాప్తిరస్తు అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ చూస్తోంది. మూవీ టీం, ప్రత్యేక అతిథుల సమక్షంలో పూజా కార్యక్రమంతో ఈ చిత్రం ఘనంగా ప్రారంభ మైయింది. రానా క్లాప్ ఇవ్వగా, సందీప్ రెడ్డి వంగా ముహూర్తపు షాట్ కోసం కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. సునీల్ నారంగ్, భరత్ నారంగ్, అభిషేక్ నామా, సుధాకర్ రెడ్డి, రామ్ మోహన్ రావు, జనార్దన్ రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీధర్ మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది. సునీల్, భరత్ నారంగ్ మార్గ దర్శకత్వంలో జాన్వి నారంగ్ కంటెంట్‌బేస్డ్



సినిమా ప్రపంచంలోకి తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది. ఆమె మొదటి ప్రాజెక్ట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే ఒకఉత్తేజకరమైన ఎంటర్‌టైనర్. ఇండస్ట్రీ పవర్‌హౌస్ రానా దగ్గుబాటి సపోర్ట్ పొందడం ఆమెకు లక్, అతని నిర్మాణ అనుభవం, అసాధారణమైన స్క్రిప్ట్ చాయిస్ ఈ చిత్రానికి గొప్ప వాల్యూని జోడిస్తున్నాయి. ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు, అన్వర్ అలీ ఎడిటర్. నటీనటులు: ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల.

# తమిళ్‌లో 'హాంగ్ కాంగ్ వారియర్స్'

హాంగ్ కాంగ్ సినీ చరిత్రలో వెయ్యి కోట్లు వసూలు చేసిన సంచలన చిత్రం హాంగ్ కాంగ్ వారియర్స్. లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హంగ్, రిచీ లీడ్ రోల్స్ నటించిన ఈ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్‌కి సోయ్ చీయాంగ్ దర్శకత్వం వహించారు. కిన్ యీ ఔ,



తైలీ చాన్, లి జున్ రైటర్స్. హాంగ్ కాంగ్‌లో సంచలన విజయం సాధించిన ఈచిత్రం జనవరి 24, 2025నతెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుంది. హాంగ్ కాంగ్ వారియర్స్‌ని తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్‌లో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ విఎన్ఆర్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది. లీడ్ యాక్టర్స్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా ఎట్రాక్టివ్‌గా వుంది. నటీనటులు: లూయిస్ కూ, సమ్మో కామ్‌బో హంగ్, రిచీ, రైటర్స్: కిన్‌యీ ఔ, తైలీ చాన్, విఎన్ఆర్, దర్శకత్వం: సోయ్ చీయాంగ్ తెలుగు, తమిళ్ రిలీజ్: విఎన్ఆర్ సినిమా పీఆర్వో: వంశీ శేఖర్.


కీర్తి సురేష్ నయా లుక్


# ఎమోషన్స్ మూవీ 'గాంధీ తాత చెట్టు'

ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకురాలు పద్మావతి మల్లాదితో జరిపిన ఇంటర్వ్యూ ఇది. **మీ నేపథ్యం?** నేను హైదరాబాద్‌లో పుట్టి పెరిగాను. నేను చదివే స్కూల్‌కు మా అమ్మే ప్రిన్సిపాల్. స్కూల్‌తో పాటు ఇంట్లోనే తన్నులు తినేదాన్ని. పీజీ పూర్తిచేసిన తరువాత చంద్రశేఖర్ యేలేటి దగ్గర రచన విభాగంలో పనిచేశాను. రాధేశ్యామ్‌కు కూడా రచయితగా పనిచేశాను. ఆ సమయంలోనే మహానటి సినిమాకు రైటర్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. చూసి చూడగానే సినిమాకు డైలాగ్స్ రాశాను. అమ్ము అనే సినిమాకు కూడా పనిచేశాను. బృంద అనే వెబ్ సీరిస్‌కు రచయితగా వర్క్ చేశాను. **గాంధీ తాత చెట్టు చిత్ర కథ మీలో ఎలా చిగురించింది?** నా స్నేహితుడు చెట్టుకు, మనిషికి లవ్‌స్టోరీ రాస్తే బాగుంటుంది అనడంతో నాకు ఆ ఐడియా బాగా నచ్చింది. నాకు కూడా స్వతహాగా పచ్చదనం, చెట్లు అంటే చాలా ఇష్టం. ఈ లైన్‌కు నేను బాగా కనెక్ట్ అయ్యాను. మొక్కల గురించి తదుపరి తరం వాళ్లకు చెప్పాలనే సంకల్పంతో ఈ కథ రాసుకున్నాను. ఒక అమ్మాయి అహింసవాదంతో ఊరిని, చెట్టును ఎలా కాపాడింది? అనేది కథ ఇది. పూర్తి సందేశంతోపాటు కమర్షియాలిటి ఉన్న సినిమా. తప్పకుండా అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఇది కేవలం అవార్డ్ సినిమా కాదు. అందరికి నచ్చే కమర్షయాలిటీస్, ఎమోషన్స్ ఉన్న సినిమా. **సినిమా చిత్రీకరణ ఎక్కడ చేశారు?** మొదట నా కథ నేపథ్యానికి తగిన వరల్డ్ క్రియేట్ చేద్దామని నిజామాబాద్‌కు వెళ్లాను. నిజామాబాద్ ఫ్రెండ్ ఫామ్‌లో నా కథకు కావాల్సిన చెట్టు దొరికింది. చెరుకు తోట ఉన్న ఊరు రంగంపేట అనే ఊరిలో చిత్రీకరణ కూడా చేశాం. నా కథ 1947లో గాంధీగారు చనిపోయినప్పుడు తాత నాటిన చెట్టుతో ప్రారంభమవుతుంది. **పీరియాడికల్ నేపథ్యం ఎందుకు సెలక్ట్ చేసుకున్నారు?** నేను కథ రాసుకున్నప్పుడే నేను పదవ తరగతి చదువుతున్న టైమ్‌లో కథ నడుస్తున్న నేపథ్యాన్ని ఎంచుకున్నాను. ఈ సినిమా చిత్రీకరణ చాలా నేచురల్‌గా జరిగింది. ఈ చిత్రీకరణ జరుగుతున్న రెండో రోజే తబితా సుకుమార్ సమర్పణలో చేద్దామని ఆమె డిసైడ్ చేసుకున్నారు.


దర్శకురాలు మల్లాది పద్మ

# ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ మృతి

తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు విజయ రంగరాజు అలియాస్ రాజ్ కుమార్ కన్నుమూశారు. చెన్నైలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో విజయ రంగ రాజు గుండెపోటుతో మరణించారు. వారం క్రితం హైదరాబాద్‌లో ఒక సినిమా షూటింగ్‌లో విజయ రంగరాజు గాయపడ్డారు. ట్రీట్మెంట్ కోసం ఆయన చెన్నై వెళ్లి అక్కడే హాస్పిటల్‌లో గుండెపోటుతో మరణించారు. ఇతనికి ఇద్దరు కూతుళ్లు. ఎక్కువగా విలన్, సహాయ పాత్రలు పోషించారు. ఆయన అశోక చక్రవర్తి, స్టేట్ రౌడీ భైరవ ద్వీపం వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. ఐతే, యజ్ఞం సినిమాతో ఆయనకు మంచి గుర్తింపు వచ్చింది. యజ్ఞం చిత్రంలో హీరోగా గోపీచంద్ నటించగా విలన్ పాత్రలో విజయ రంగరాజు నటించాడు. తమిళ, మలయాళ చిత్రాల్లో కూడా ఆయన నటించారు. అలాగే, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ లో కూడా ఈయనకు ప్రవేశం ఉంది. మా విజయ రంగరాజు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.



# 'కన్నప్ప' ఫస్ట్ లుక్ పోస్టర్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమా భారీ ఎత్తున రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లో మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక అప్డేట్ వస్తోంది. ఇప్పటివరకు రిలీజ్ చేసిన పోస్టర్‌లు, రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సోమ వారం శివుడిగా నటించిన అక్షయ్ కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. శివుడిగా అక్షయ్ కుమార్ పాత్ర ఎలా ఉండబోతోందో ఈ పోస్టర్‌తో చూపించారు. శివ తాండవం చేస్తున్నట్టుగా ఈ పోస్టర్‌లో కనిపిస్తోంది. ఇలాంటి ఓ అద్భుతమైన సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని, శివుని ఆశీస్సులతో ఆడియెన్స్ ముందుకు ఏప్రిల్ 25న రాబోతోన్నా మంటూ అక్షయ్ కుమార్ తన సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్ప చిత్రంలో మోహన్ లాల్, ప్రభాస్, మోహన్ బాబు, శరత్ కుమార్, బ్రహ్మానందం, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ ఇలా ఎంతో మంది భారీ తారాగణం నటించింది. ఈ సినిమా కు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని సమ్మర్ కానుకగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



# పరిస్థితులు కోలుకోలేని దెబ్బతీసినా ధైర్యంగా..



మంచి ఉద్యోగం సాధించిన, పతకాలు అందుకున్న, రికార్డులు సృష్టించిన వాళ్లను విజేతలంటాం. అలానే, జీవితంలో ఇంకేమీ మిగలలేదు అన్నప్పుడు కూడా ధైర్యంగా ముందుకుగలిగిన వారూ విజేతలే. అలా ఈ ఏడాది స్ఫూర్తినిచ్చిన వయనాడ్‌కు చెందిన శ్రుతి గురించి చెప్పుకోవాల్సిందే.
ఆమె ఓ ఆసుపత్రిలో అకౌంటెంట్, చిన్ననాటి స్నేహితుడైన జాన్సన్‌ను ప్రాణంగా ప్రేమించింది. అతనూ ఇష్టపడ్డాడు. పదేళ్ల ఈ ప్రేమను పెద్దవాళ్లూ కాదనలేదు. ఇంకేం... సంతోషంతో ఆమె మనసు ఉప్పొంగింది. ఈ ఏడాది జూన్ 1... ఆమె కుటుంబం నూతన గృహప్రవేశం చేసింది. ఆ మరుసటి రోజే జాన్సన్‌తో నిశ్చితార్థమూ జరిగింది. డిసెంబర్లో పెళ్లి. కోటి ఆశలతో కొత్త జీవితం గురించి కలలు కంటూ ఆనందంగా సాగిపోతోందామె....
అది... జులై 30. కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. చూరాక్‌మల, ముండక్కై గ్రామాల్లో జరిగిన ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది దుర్మరణం పాలయ్యారు. బయటపడ్డది ఒకే ఒక్క అమ్మాయి. కుటుంబ సభ్యులతోపాటు ఇల్లు, దాచుకున్న డబ్బు, బంగారం అన్నీ కోల్పోయింది. ప్రపంచమంతా ఒక్కసారిగా తలకిందులైంది. స్తంభించిపోయిన జీవితంలో తనకున్న ఒకే ఒక్క ఆశ... కాబోయే భర్త జాన్సనే. 'పరిస్థితులు ఎక్కువగా... నీ చేయి వదలను' అన్న అతని మాటలే ఆమెకు ఊపిరిలూదాయి. సెప్టెంబరులో రిజిస్టర్ పెళ్లి చేసుకుందాం అనుకున్నారు. ఆ తరవాత వాళ్లిద్దరూ కలిసి ఆగస్టు 29న కుటుంబ సభ్యులను పూడ్చి పెట్టిన స్థలానికీ వెళ్లొచ్చారు.
**మళ్లీ ఒంటరై ....** సెప్టెంబరు 10వ తేదీన కాబోయే భర్త జాన్సన్, అతని కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లింది శ్రుతి. అప్పుడు జరిగిన కారు ప్రమాదంలో జాన్సన్ ప్రాణాలు విడిచాడు. అటు కన్నవాళ్లూ, ఇటు కట్టుకోబోయే వాడూ స్వల్పకాల వ్యవధిలోనే దూరమవడంతో మరింత కుంగిపోయింది. మళ్లీ ఒంటరైంది. కానీ ఉన్నది ఒకే ఒక్క జీవితం... మనకోసం మనం బతకాలి అని నెమ్మదిగా గుండెరాయి చేసుకుంది. ప్రభుత్వాన్నీ కదిలించింది.. వరుస విషాదాలతో తన సర్వస్వాన్నీ మకోల్పోయిన శ్రుతి పరిస్థితి.... కేరళ ప్రభుత్వాన్నే కాదు, ప్రజల్నీ కదిలించింది.
ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి వయనాడ్ జిల్లాలో ఉద్యోగం డిపార్ట్‌మెంట్‌లో క్లర్క్‌గా ఉద్యోగం ఇచ్చారు. స్థితప్రజ్ఞత, సానుకూల దృక్పథంతో ఉంటే జీవితం మనకు అనేక అవకాశాలు ఇస్తుంది. అందుకే ఉదాహరణ శ్రుతి. పరిస్థితులు కోలుకోలేని దెబ్బతీసినా ధైర్యంగా నిలబడింది అదే ఆమె ఎందరికో స్ఫూర్తిగా నిలిచేలా చేసింది. □

# పేద విద్యార్థినులకు సేవలు..



జీవితంలో ఒక మెట్టు ఎక్కిన ప్రతిసారీ పాఠాలు, జీవితపాఠాల్ని నేర్పిన విద్యాలయం గుర్తొస్తుంది. ఎన్నేళ్లయినా, ఎంతదూరంలో ఉన్నా తెగని అక్షర బంధం అది. రాజమహేంద్రవరంలోని శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ స్త్రీల కళాశాల పూర్వవిద్యార్థినిల్ని చూస్తుంటే ఇది నూరు శాతం నిజమనిపిస్తుంది. పుట్టింటికి వచ్చినట్టు ఏడాదికోసారి కళాశాలకు సంబరంగా రావడమేకాదు, దాని వైభవాన్ని పెంచే కార్యక్రమాలెన్నో చేపడుతున్నారు.
డిసెంబరు 11.... కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ స్త్రీల కళాశాల ప్రాంగణం ఎంతో హడావుడిగా ఉంది. చదువుకుంటున్న విద్యార్థులకు అదనంగా వందలమంది పూర్వవిద్యారిణులు వచ్చారు. ఏటా ఆరోజు అక్కడికి రావడం వాళ్లకు కొన్నేళ్లుగా ఆనవాయితీ. 1881లో కందుకూరి వీరేశలింగం తొలి వితంతు వివాహం జరిపిన రోజు. ఆయన భార్య పేరుతో ఏర్పాటైన కళాశాలలో చదువుకున్న వారంతా ఆరోజును ఎంతో ప్రత్యేకంగా భావించారు.
1968లో ప్రారంభమైన ఈ కళాశాలలో ఇంటర్మీడియెట్, డిగ్రీ పూర్తి చేసి తొలి బృందం 73లో బయటకు వెళ్లింది వాళ్లంతా ఏడాదికోసారి కళాశాలలోనే సమావేశమై అనుభవాలను పంచుకుంటూ, కాలేజీకి అవసరమైన వస్తువులను అందించారు. 1993లో కళాశాల రజతోత్సవ సమయంలో మరింతమంది పూర్వవిద్యార్థులు తోడురాగా ఈ సేవల్ని విస్తరిస్తూ వచ్చారు. ఆపై ఎస్ఆర్‌కె ఆలుమ్ని అసోసియేషన్‌ను సొసైటీ శాఖ కింద రిజిస్టర్ చేయించారు. ఈ కళాశాలలోనే చదువుకున్నా. ఇక్కడే కామర్స్ లెక్చరర్‌గా పనిచేశా. పూర్వవిద్యార్థినుల సంఘం ద్వారా సేకరించిన విరాళాలను ఎఫ్‌డి చేసి దీనిపై వచ్చే వచ్చే వడ్డీతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తాము. చదువులకు అదనంగా వృత్తివిద్య కోర్సులను నేర్పించి స్వయంఉపాధికి బాటలు వేస్తున్నాం. అని చెబుతారు అసోసియేషన్ గౌరవ సలహాదారు డి.జె. రాధాదేవి!
**వందలమంది సభ్యులతో..** కళాశాలలో చదువుకున్న జయశ్రీ తుమ్మలపల్లి ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. ఆమె ఉద్యోగంలో చేరాక మొదటి జీతం రూ. లక్షను సంఘానికి అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ కె. అనూరాధ కళాశాల విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఛార్టడ్ అకౌంటెంట్ కృష్ణకుమారి సంస్థకు సంబంధించిన అకౌంట్స్ చూస్తారు. ప్రత్యేక వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పుడు అందించాల్సిన సేవలపై చర్చిస్తామని చెబుతారు అలుమ్ని అధ్యక్షురాలు మేడపాటి సాయిభాగ్యలక్ష్మి ప్రభుత్వ. ఈ కళాశాలలో చదువుకోవడం అదృష్టం. విద్యతోపాటు క్రమశిక్షణను నేర్పింది. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది.
వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి మాలో పోటీతత్వం నింపేవారు. 1978లో ఇక్కణ్నుంచి డిగ్రీ అందుకున్నాక సీఏ చేశా, మావారు కూడా సీఏ, దిల్లీలో: స్థిరపడ్డాం. ప్రస్తుత విద్యార్థినులకు అన్ని విధాలా సహకారం అందించే ప్రయత్నం చేస్తున్నాం అని చెబుతారు పి శాంతాదేవి. పూర్వ విద్యార్థినుల సంఘంలో ప్రస్తుతం 600 మందికి పైగా సభ్యులున్నారు. వీరంతా దేశవిదేశాల్లో స్థిరపడ్డవాళ్లే ఎక్కడున్నా ఏడాదంతా కాలేజీ గురించి ఆలోచిస్తారు. డిసెంబరు 11న రెక్కలు కట్టుకువచ్చి వాలిపోతారు.
**సేవా కార్యక్రమాలు..** 2008 నుంచి ఏటా 75మంది నిరుపేద విద్యార్థులకు కాలేజీ ఫీజు చెల్లింపు. గ్రామాల నుంచి వచ్చే వందమందికి ఇస్కాన్ సంస్థ నుంచి తెప్పించి మధ్యాహ్న భోజనం అందించారు. 2018లో స్వర్ణోత్సవాల సందర్భంగా రూ.30 లక్షలతో శిథిలావస్థకు చేరిన ఆడిటోరియం ఆధునికీకరణ. ఏటా నేత్ర వైద్యశిబిరం నిర్వహించి అవసరమైన విద్యార్థులకు ఉచిత కళ్లద్దాల పంపిణీ. విద్యార్థినుల స్వయం ఉపాధికి సాయపడేలా 10 కుట్టు, మూడు ఎంబ్రాయిడరీ మెషీన్ల కొనుగోలు అధనంగా బ్యూటీషియన్ కోర్సుకు అవసరమైన సామగ్రి అందిస్తూ, మొత్తంగా శిక్షణ కోసం ప్రత్యేక టీచర్ నియామకం. □

# టైల్స్ మధ్య మురికి పోవాలంటే!

నెలను శుభ్రం చేస్తున్నా సరే టైల్స్ మధ్య మురికి చేరుతుంది. ఇంట్లో చేరిన దుమ్ముకి, తేమ తోడవడంతో అది కాస్తా గట్టిపడిపోయి.. టైల్స్ మధ్యలో ఉండిపోతుంది. ఫలితంగా !!సైతం టైల్స్ మధ్య చేరిన మురికిని పోగొట్ట డానికి ఉపయో గించు కోవచ్చు దీన్ని నేరుగా శుభ్రం చేయ డానికి



పోలిని తరమా శుభ్రం చేస్తున్నా.. ఆ మురికి మాత్రం ఓ పట్టాన పోదు. అయితే ఇందుకు ఈ సింపుల్ చిట్కాలు ఉపయోగపడతాయని నిపుణులు వెనిగర్, గోరువెచ్చని నీళ్ల ఈ సమపాళ్లలో తీసుకోని దీన్ని స్ప్రే బాటిల్లో పోసి టైల్స్ మధ్య మురికి పేరుకున్న చోట చేయాలి తర్వాత బ్ర రుద్దితే మురికి వదిలిపోయి ఫ్లోర్ శుభ్రపడు తుంది. దెబ్బలు తగిలిన ప్పుడు ఆ శుభ్రం చేయ డానికి ఉపయో గించే హైడ్రోజన్ పెరా వాడుకోవచ్చుట లేదా ఇందులో కొద్దిగా బేకింగ్ సోడాను కలిపి ప్రమాదమని ఆ మధ్య రాయాలి. కాసేపయ్యాక సిటితో కడిగేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. .. నిమ్మ రసాన్ని నీటిలో టైల్స్ మధ్య మరికిగా ఉన్న చోట పై చేయాలి. ఆ తర్వాత సబ్బర్తో రుద్ది శుభ్రం చేస్తే మురికి వదిలిపోతుంది. అయితే నిమ్మ వల్ల టైల్స్ తగ్గే అవకాశం ఉంటుంది కాబట్టి కాస్త ఎక్కువ నీటిలో కొద్దిగా నిమ్మరసాన్ని కలిపితే సరిపోతుంది. □

# తమలపాకులతో ఇన్ని ప్రయోజనాలా?



తమలపాకులు లేనిదే తాంబూలం పూర్తికాదు. వీటిని పాన్లానూ వాడండి. అయితే అలవాటు ఉన్నవాళ్ల తప్ప... మిగిలిన వారెవరూ వీటిని తినరు. కానీ ఇవి రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటేఅనారోగ్యాన్ని అధిగ మించొచ్చుట.ఎలానంటే..
◆ వీటిలో ఉండే యూజెనల్ కాలేయం లో కొవ్వు శాతం పెరగకుండా అడ్డుకుంటుంది. అంతేకాదు. కొలెస్ట్రాల్ స్థాయిల్ని నియంత్రించడం లోనూ ఉన్నాయి. కారణంగా గుండె సమస్యల ప్రమాదం తగ్గుతోంది.
◆ తమలపాకుల్లో ఫెనోలిక్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి కాటెకోలమైన్ అనే హార్మోన్ ఉత్పత్తికి తోడ్పడతాయి. దాంతో ఆందోళన, ఒత్తిడీ లాంటి మానసిక సమస్యలు దూరమవుతాయి.
◆ ఈ ఆకుల్లో యాంటీహిస్టామైన్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఎక్కువ. ఆస్తమా, కాలనుగుణ అలర్జీలతో బాధపడేవాళ్లు ఈ రసాన్ని తాగడం లేదా ఆకు నమలడం వల్ల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తోంది. శ్వాసకోస ఇబ్బందులు ఉన్నవాళ్లకే ఇది మంచి పరిష్కారమే.
◆ పాలీఫెనాల్స్, చవికోల్ క్రిమినాశకాలుగా పనిచేస్తాయి. జీర్ణసంబంధిత సమస్యలు, మలబద్ధకాన్ని దూరం చేయడానికి దీన్ని ఎంపిక చేసుకోవచ్చు.
◆ రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే... వీటిలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లను దూరంచేస్తాయి.!!. ఇవి రక్తంలోని చక్కెర స్థాయుల్ని నియంత్రిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడంలో సహాయపడే యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఈ పొడిని ఉసిరి, కలబంద రసాల్లో కలిపి తీసుకుంటే రక్తంలో ఉండే గ్లూకోజ్ స్థాయుల్ని తగ్గిస్తాయి.
◆ తమలపాకుల్లో సి విటమిన్ అధికంగా ఉంటుంది. జుట్టురాలడం, చుండ్రు సమస్యలు ఉన్నవాళ్ళు మందార ఆకుల్ని. వీటిని పేస్టులా చేసి జుట్టుకి మాస్క్ వేసుకోవచ్చు. కురుల పెరుగుదలకూ ఇది పెరుగుతోంది. □

# మాట్లాడటానికి తడబడుతున్నారా?



కెరియర్లో ఎదగా లంటే... ప్రతిభ ఒక్కటే సరిపోదు. లక్షణాలూ కావాలి. అందుల్లో ధైర్యంగా నలుగురిలో మాట్లాడటం కూడా ఒకటి. చాలామంది స్నేహితులు, సహోద్యోగులతో చక్కగా మాట్లాడుతారు. కానీ, సమావేశాల్లో మాట్లాడాల్సి వచ్చినప్పుడు, ఏదైనా ప్రాజెక్టుని వివరించాల్సి వచ్చినప్పుడు మాత్రం తడబడతారు. అలాకాకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడి అందరి మెప్పు పొందాలంటే... మీకీ చిట్కాలు ఉపయోగపడతాయి.
!! బాగా మాట్లాడాలంటే ముందు బాగా వినడం నేర్చుకోవాలి. అప్పుడే మంచి వక్తలు కోండి. చెప్పాల్సిన విషయాలన్నీ ప్రాధాన్యత ఉండాలి రాసుకోండి అప్పుడు ఏవీ మర్చిపోకుండా ఉంటారు. అయితే, మన మాటల్ని వినేవారు మెచ్చాలంటే.. అవి సీరియస్గా ఉండకూడదు. అందుకే చక్కటి ఇవ్వండి. ప్రశ్నలు సంధించండి. ఇవన్నీ మీకో ప్రత్యేక గుర్తింపు తెస్తాయి.
!! ఏ అంశంపై మాట్లాడా లను కుంటే ముందు దానిపై పట్టు తెచ్చుకాగలుగుతారు. స్టేజిమీద నిలబడే విధానం, పలికించే హావభావాలు అన్నీ సహజంగా ఉండాలి. ఏదైనా చిన్న అంశం తీసుకుని అద్దం ముందు మాట్లాడుతూ సాధన చేయండి. అప్పుడు భయం పోతుంది. □

# స్వెటర్‌లు కొత్తగా !



శీతకాలంలో వీచే చలి గాలులను తట్టుకోవాలంటే బీరువాలో స్వెటర్ బయటకు తీయాల్సిందే. నెలల తరబడ కబోర్డ్‌లో ఉండటంతో పాతగా అనిపించొచ్చు. పీచులు వచ్చి ఉండొచ్చు. దీన్ని తిరిగి కొత్తగా చేసే చిట్కాలేంటో చూద్దాం.
రేజర్‌తో.. ఉన్నిదుస్తులు లేదా స్వెటర్లలను ఎక్కువగా వినియోగించినా, అలాగే వాడకుండా నెలల తరబడి ఉంచినా... వాటిపై ఊలు దారాలు బయటికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. మనసుకు నచ్చిన రంగు అంటూ కొనుక్కున్న స్వెటర్ ఒక్క ఉతుక్కే పీచు బయటికి వస్తే పాతదిగా అనిపిస్తుంది. అలాగని వదిలేయడానికి మనసు ఒప్పుకోదు. దీన్ని తిరిగి కొత్తదానిలా మార్చాలంటే పాత రేజర్ తీసుకోవాలి. సమాంతరంగా ఉన్న ఒక బల్లపై పీచు వచ్చిన చోట కనిపించేలా స్వెటరును పరవాలి. వ్యతిరేక దిశగా రేజర్‌తో పీచు లేదా ఊలు దారాలను పైపైన తీస్తూ వెళితే చాలు.
**తొలగించి...**దారపు పోగులు ఉండల్లా స్వెటర్‌పై కనిపించి నప్పుడు వాటిని తొలగించడానికి మార్కెట్లో లింటిరి మూవర్స్ వస్తు న్నాయి. దీనితోనూ దారాల పోగులను తొల గించ వచ్చు. అలాగే గుండ్రం గా, పొడవుగా ఉండే సీసా లేదా చిన్న సిలిండర్ ఆకారం లోని వస్తువును తీసుకుని టేప్ దీనిపై టేప్ చుట్టాలి. వస్త్రంపై ఈ సిలిండర్‌ను రోల్ చేసేటప్పుడు వస్త్రానికి టేప్ తాకేలా ఉండాలి. తర్వాత టేప్ అంటించిన సీసా లేదా సిలిండర్‌ను స్వెటర్‌పై రోల్ చేసినప్పుడు అదనంగా ఉంటే ఉండల్లాంటి ఊలు టేప్ నకు అంటుకుం టుంది. అలా అంటిన ఊలను తొలగించొచ్చు. కోట్లు, సూట్స్ క్లీన్ చేసే బ్రష్ ను ఉపయోగించి కూడా స్వెటర్ ఉంటే దారం ముక్కలను తొలగించొచ్చు.
**శుభ్రం చేయడంలో.....** స్వెటర్ ఎక్కువకాలం మన్నాలంటే చన్నీటితో వాష్ చేయడం, బ్రష్ చేయకుండా మృదువుగా చేత్తోనే ఉతకడం మంచిది. వాషింగెమిషీన్‌లో మిగతా దుస్తులతో కలపకుండా ఉండాలి. ఉన్ని దుస్తుల కోసమనే ప్రత్యేక ఆప్షన్ ఎంచుకుని గాఢత తక్కువగా ఉంటే డిటర్జెంటు వేయాలి. వాషింగ్ తర్వాత నీడపట్టిన అరబెట్టాలి. అలాగే గుప్పెడు కుంకుడుకాయలను నీటిలో నానబెట్టి బాగా మెత్తగా అయ్యేలా చేస్తే నురగ నీరు వస్తుంది. వడకట్టగా వచ్చే ఈ నీటిలో రెండుమూడు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసి స్వెటర్ నానబెట్టాలి. పావుగంట తర్వాత మృదువుగా చేత్తో ఉతికినా చాలు.ప మురికి దూరమవుతుంది. ఈజాగ్రత్తలు తీసుకుంటే శాలువాలు నిత్యం కొత్తగా కనిపిస్తాయి. అవుట్‌పిటన్స పైనా అందంగా ధరించి మెరిసిపోవచ్చు. □

# హార్మోనుల అసమతుల్యత..



హార్మోన్ల అసమతుల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. దీని కారణంగా నెలసరి ప్రత్యుత్పత్తి సమస్య లే కాదు.. జీర్ణ సంబంధిత సమస్య లు, బరువు పెరగడం, శక్తి కోల్పో వడం, మానసిక సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలు.. నెలసరి తలెత్తుతాయి. అయితే ఇన్ని అనారోగ్యాలకు కారణమయ్యే హార్మోన్లను తిరిగి సమతులం చేసుకోవాలంటే. ఆహారమే కాదు.. మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తోంది. నిపుణులు అందులోనూ ముఖ్యంగా ఉదయాన్నే మనం చేసే కొన్ని పనులు. మరి, ఆమెతో తెలుసుకుందాం రండి.
**ఆయిల్ పుల్లింగ్..** దంతాలు, చిగుళ్ల ఆరోగ్యానికి ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయడం కొంతమందికి అలవాటు. అయితే ఇది హార్మోన్ల పని తీరును పెంపొందించడంలోనూ సహకరిస్తుంది. నిపుణులు. ఈ పద్ధతి వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు, పొట్ట ఆరోగ్యం మెరుగుపడతాయి. అదే విధంగా ఆయిల్ పుల్లింగ్ హార్మోన్ల స్థాయులను క్రమబద్ధీకరించడం వల్ల వాటి పనితీరు కూడా మెరుగవుతుంది. ఫలితంగా అసమతుల్యతను చెక్ పెట్టచ్చు.
**ఎండపొడ.. తగలాల్సిందే !.....** సిద్ధ లేవీ లేవగానే చాలామంది చేసే పని. మొబైల్ పట్టుకోవడం. దీనివల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయంటున్నారు నిపుణులు ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్ ఉదయాన్నే ఒత్తిడి పరిచేరితే.. ఇక రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుంది. కాబట్టి అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే ఇటు హార్మోన ఆరోగ్యాన్ని పెంపొం దించుకోవాలంటే సీత ఎండలో ఓ అరగంట గడపమంటున్నారు నిపుణులు ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి. భౌతిక మానసిక ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుంది. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే జీవక్రియ లన్నీ సక్రమంగా జరిగితే హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక.. వంటివి చేస్తే మరీ మంచిది.
**కాఫీ వద్దు !** ఉదయం బ్రష్ చేసుకోగానే ఇప్పు కాఫీనో, టీవో తాగు అడుగు ముందుకు పడమ అయితే అన్న స్వభావం ఎక్కువగా ఉన్న కాఫీని పరగడుపునే తీసుకోవడం వల్ల హార్మోన్లపై ప్రతిదాల ప్రభావం పడుతుంచంటున్నారు నిపుణులు దీనికి బదులుగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండి ఆహార పదార్థాలు తీసుకోవడు వల్ల గ్రెలిస్ లెప్టిన్. మటి అతని హార్మోన్లపై సానుకూల ప్రభావం పడుతుంది. ఫలితంగా రోజంతటికీ కావాల్సిన శక్తి శరీరానికి అందుతుంది. అలాగే నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం ఉంటుందంటున్నారు నిపుణులు.
**చెప్పుల్లేకుండా.. కాసేపు!** అడుగు తీసి బయట పెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. చాలా మంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్టిసాలైపై సానుకూల ప్రభావం చూపి.. జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుంది. తద్వారా హార్మోన్ల పనితీరు



మెరుగుపడడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకొస్తాయి. జీవక్రియల పనితీరు మెరుగుపడడం తో పాటు అరికాళ్లలో మెదడుకు అనుసంధానమై ఉన్న నాడులపై ఒత్తిడి పడి.. మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు.
**ఈ వ్యాయామాలు చేస్తున్నారా?** రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువులెత్తడు. కార్డియో వ్యాయామాలు హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధకరిస్తాయి. అలాగే స్క్వాట్స్, పుషప్స్, పులప్స్, లాంజెస్, క్రంచెస్.. వంటి వర్కవుట్లను మధ్యమధ్యలో కాస్త విరామమిస్తూ సాధన చేయడం వల్ల. ఇటు శారీరక ఫిట్నెస్, అటు హార్మోన్ల ఆరోగ్యాన్నీ మెరుగు పరచుకోవచ్చంటున్నారు. ఇక వీటన్నింటితో పాటు హార్మోన్ల సమతుల్యత కోసం డాక్టర్ సూచించిన మందులు, ఇతర సలహాలూ పాటించడం అలవాటుగా మార్చుకోవాలి తద్వారా సత్వర ఫలితాన్ని పొందచ్చు.. వాటి మూలంగా ఎదురయ్యే అనారోగ్యాలనూ దూరం చేసుకోవచ్చు. చెప్పు ల్లేకుండా.. కాసేపు అడుగు తీసి బయట పెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు. చాలామంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ఒత్తిడి హార్మోన్ కార్డిసాల్పైపై సానుకూల ప్రభావం చూపి.. జీవ గడియారాన్ని ప్రేరేపిస్తుంది. తద్వారా హార్మోన్ల పనితీరు మెరుగుపడడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయులు అదుపులోకొస్తాయి. జీవక్రియల పనితీరు. మెరుగుపడడంతో పాటు అరికాళ్లలో మెదడుకు అనుసంధానమై ఉన్న నాడులపై ఒత్తిడి పడి... మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందంటున్నారు నిపుణులు. □

# శ్రీకృష్ణాయనం

ఆధ్యాత్మికం

పరబ్రహ్మ, పరమేశ్వర, శ్రీమహా విష్ణువుల పూర్ణావతారం శ్రీకృష్ణుడు. ఆయన పరమయోగీశ్వరుడు.. అంతర్యామి. అందుకే గోపికలు పనులన్నీ వదిలి కృష్ణుని ఆశ్రయించం కృష్ణుడి రూపమాధుర్యంతో పాటు వేణు గానామృతాన్ని భగవద్గీత లో చూస్తాం. శోకస్తులైన కలియుగ ప్రజలు: పరబ్రహ్మ దగ్గరకు వెళ్లే శక్తి లేదు, కరుణామయుడైన భగవంతుడే దీని నుంచి దునికి దిగివచ్చి యమవా బృందావనంలో మురళీ గానంతో పిలుస్తున్నాడు. ఆ వేణు గోపాలుడే పరబ్రహ్మ స్వరూప అని భాగవతం పేర్కొంది.శాంతి, దాస్య, సభ్య, వాత్స ల్య, మాదుర్య రసాల మేలు కలయిక భాగవత కథలు విన్నవారికి మేలు కలుగుతుంది. విశుద్ధ ప్రేమను కృష్ణుడికి సమర్పిస్తే దుఃఖాలు తొలగి ఆనంద ప్రాప్తి, సంతృప్తి కలుగుతాయి. కృష్ణుడు మోక్షప్రదాత. పసికందుగా ఉన్న తనకు విష పూరిత చను బాలనిచ్చి తనను చంప బోయిన పూతనకు కూడా మోక్షం ప్రసాదిం చాడు. కృష్ణుడి చేతిలో హతులైన శిశుపాలు, బకాసుడ దేవుకా నంద. తృణావర్త, శకటాసుర.. తదితరు లందరూ మోక్షం పొందారు. భీష్మాచా ర్యుడు తాను చనిపోవాలనుకున్న రోజున విష్ణు సహస్ర నామావళి పారాయణ చేసి మోక్షం పొందాడు. కృష్ణ స్నేహారాధన కారణంగా రుక్మిణి, అర్జునుడు, విదురుడు, అక్రూరుడు, కుచేలుడు, ఉద్ధవుడు తదితరు లతో పాటు గోవనందుడు యశోదలు మోక్షం పొంది జీవన్ముక్తులయ్యారు. ఆయన సర్వాంత ర్యామి అన్నింటా వ్యాపించి ఉన్నాడు. అన్నీ ఆయనలో ఇమిడి ఉన్నాయి. రాధావల్ల భుడు శాంతికాముకుడు. ధర్మంవైపే మొగ్గు చూపాడు. కానీ ధర్మ రక్షణార్థం యుద్ధానికి వెనుకాడలేదు. కృష్ణుడి మాటలు చేతలు సార్వకాలికాలు, సార్వదేశికాలు వాటిలో ప్రపంచ కల్యాణమార్గం నిర్దేశితమైంది. శ్రీకృష్ణుణ్ణి అనుసరించే వారు సుఖశాంతులతో జీవిస్తారనడంలో అతిశయం లేదు. తనను ఆశ్రయించినవారికి ఆనందాన్ని ప్రసాదిస్తాడు కృష్ణపరమాత్ముడు. □

# మునగాకు పప్పు



**కావలసినవి:** కందిపప్పు, మునగాకు కప్పు చొప్పున, ఉల్లి తరుగు అర కప్పు, చింతపండు నిమ్మకాయంత, పచ్చిమిర్చి ముక్కలు టేబుల్ స్పూన్, ఉప్పు రుచికి సరిపడా, పసుపు అర చెంచా, ఎండుమిర్చి 2, కరివేపాకు 4 రెబ్బలు, వెల్లుల్లి తరుగు ముప్పావు చెంచా, ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర చెంచా చొప్పున, ఇంగువ అర చెంచా
**తయారీ:** కందిపప్పు, మునగాకులను రెండు కప్పుల నీళ్ల పోసి కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. ఆవిరి పోయిన తర్వాత మూత తెరిచిచారు గరిటెతో మెత్తగా మెదపాలి. దీనికి కొన్ని నీళ్ళ, చింతపండు గుజ్జు, పసుపు, ఉప్పు, జోడించి ఉడికించాలి. రెండు పొంగులు వచ్చాక దించాలి. ఇప్పుడు ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర, వెల్లుల్లి తరుగు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేస్తే సరి.. రుచికరమైన మునగాకు పప్పు రెడీ. □

# టీమిండియా ఎంపికలో వార్



## జట్టు సెలెక్షన్‌లో ఆధిపత్య పోరు

### గంభీర్, రోహిత్ మధ్య తారస్థాయికి విభేదాలు

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ జట్టును ఇటీవల ప్రకటించింది. అయితే ఈ టీమిండియా ఎంపిక వెనుక పెద్ద వార్ నడిచిన విషయం వెలుగులోకి వచ్చింది. ప్రధానంగా భారత్ జట్టు ఎంపిక విషయంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ఒకరిపై ఒకరు ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేయడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు తారాస్థాయికి చేరుకున్నాయని క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా పర్యటన నుండి కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య మంచి సమన్వయం లేకపోగా, విబేధాలు మరింత తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పుడు మరోసారి రోహిత్, గంభీర్ మధ్య గొడవ వార్తలు తెరపైకి వస్తున్నాయి. శనివారం ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ కోసం జట్టు భారత జట్టును ప్రకటించారు. అయితే ఇద్దరు ఆటగాళ్లకు సంబంధించి కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య ముంబైలో సుదీర్ఘ సమావేశం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన జట్టులో యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతన్ని వైస్ కెప్టెన్‌గా నియమించింది. అయితే, గిల్‌ను వైస్ కెప్టెన్‌గా చేయడానికి గౌతమ్ గంభీర్ అనుకూలంగా లేదని దీనిపై గుర్రుగా ఉన్నట్లు వెల్లడైంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను వన్డే వైస్ కెప్టెన్‌గా నియమించాలని పట్టు పట్టినట్లు తెలుస్తోంది. కానీ అతనికి కెప్టెన్ రోహిత్, సెలెక్టర్ల సపోర్ట్ దొరకలేదు. రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశం తర్వాత రోహిత్, అగార్కర్ ఎవరికి వారే చివరకు తమకు నచ్చినట్లుగానే వ్యవహరించడం విశేషం. దీనిపై ఇరువురి మధ్య వార్ జరిగిన తదుపరి చివరకు శుభ్‌మాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం జరిగింది. గతేడాది జరిగిన టి20 ప్రపంచ కప్‌లో హార్దిక్ పాండ్యా జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రోహిత్ ఈ ఫార్మాట్ నుంచి రిటైర్ అయినప్పుడు, కెప్టెన్సీని హార్దిక్‌కు అప్పగిస్తారని అనిపించింది. కానీ అది జరగలేదు. ముంబైకి చెందిన సూర్యకుమార్ యాదవ్ టీమిండియా టి20 కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గంభీర్ కూడా సామ్సన్‌ను జట్టులో ఉంచాలని అనుకుని గట్టి ప్రయత్నం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సంజు సామ్సన్‌ను వికెట్ కీపర్‌గా ఎంపిక చేయాలని ప్రధాన కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు. కానీ రోహిత్, అగార్కర్ ఎంపిక రిషబ్ పంత్ అని, అందుకే సంజును విస్మరించి అతనిని పక్కన పెట్టడం జరిగింది. గత సంవత్సరం సంజు సామ్సన్ ఓపెనర్‌గా ఆడుతూ, భారతదేశం తరపున వరుసగా రెండు సెంచరీలు సాధించడం ద్వారా సంచలనం సృష్టించాడు. తరువాత అతను మాట్లాడుతూ కోచ్ గంభీర్ తనకు చాలా సహాయం చేశాడని, అతనిపై నమ్మకం పెట్టుకున్నారని చెబుతున్నారు. అంతకుముందు, టి20 ప్రపంచ కప్‌లో సామ్సన్ కూడా జట్టులో భాగమయ్యాడు. కానీ అతనికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు.



## వరల్డ్ ఆర్చరీలో సురేఖకు రజతం

**న్యూఢిల్లీ:** నిమ్ ఆర్చరీ టోర్నీలో భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ పతకాల వేట కొనసాగుతోంది. ఇండోర్ ప్రపంచ సిరీస్‌లో భాగంగా ఫ్రాన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సురేఖ రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఇందులో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సురేఖ రెండో స్థానంలో నిలిచింది. హోరా హోరీగా సాగిన ఫైనల్ పోరులో ఆమె ఒక్క పాయింట్ తేడాతో ఓటమిపాలైంది. తుది పోరులో సురేఖ 146-147 తేడాతో కొలంబియాకు చెందిన అలెగ్జాండ్రా ఉస్క్వియానో చేతిలో పోరాడి పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ సురేఖ తడపడింది. 28-30, 29-30తో తొలి రెండు సెట్లలో వెనుకబడింది. మూడో సెట్లో 30-29తో మళ్లీ పుంజుకున్నప్పటికీ మరల నాలుగో సెట్లో 29-30తో నిలవడం దెబ్బతీసింది. చివరి సెట్‌కు ముందు ఓవరాల్‌గా 116-119తో నిలిచిన సురేఖ ఆఖరి సెట్లో 30-28తో రెండు పాయింట్లు ఎక్కువగానే సాధించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఒక్క పాయింట్ తేడాతో ప్రపంచ 14వ ర్యాంకర్ అలెజాండ్రా టైటిల్‌ను సొంతం చేసుకుంది. దీంతో సురేఖ రెండో స్థానంతో సరిపెట్టుకుని రజత పతకాన్ని కైవసం చేసుకుంది.

### మహిళల తొలి వన్డేలో..

## వెస్టిండీస్ సూపర్ విక్టరీ



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టుతో జరిగిన తొలి వన్డేలో వెస్టిండీస్ సూపర్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో పర్యాటక బంగ్లాదేశ్ జట్టు ఓటమిపాలైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్‌షిప్-2025లో భాగంగా బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌లో పర్యటిస్తోంది. ఈ పర్యటనలో ఇరు జట్లు మూడు వన్డేలు, మూడు టి20లు ఆడనున్నాయి. వన్డే సిరీస్‌లో భాగంగా సెయింట్ కిట్స్‌లో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య వెస్టిండీస్, పర్యాటక బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. విండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టి తమ జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో షర్మిన్ అక్తర్ (42), ముర్షిదా ఖాతూన్ (40), శోభన మోస్త్రరీ (35), షోమా అక్తర్ (29) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఫర్జానా హక్ (10), కెప్టెన్ నిగర్ సుల్తానా (14), రబెయా ఖాన్ (1), నహిదా అక్తర్ (9), సుల్తానా ఖాతూన్ (2) విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో డియాండ్రా డొట్టిన్ 3 వికెట్లతో చెలరేగగా, ఆలియా అలెన్, హేలీ మాథ్యూస్ తలో 2, అఫీఫ్లెచర్ 1 వికెట్‌ను దక్కించుకున్నారు. అనంతరం బరిలోకిదిగిన వెస్టిండీస్ 31.4 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ సెంచరీతో (93 బంతుల్లో 104 పరుగులతో నాటౌట్, 16 ఫోర్లు) విండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. క్యియానా జోసఫ్ (79 బంతుల్లో 70 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించింది. మాథ్యూస్, జోసఫ్ తొలి వికెట్‌కు రికార్డు స్థాయిలో 163 పరుగులు జోడించారు. వన్‌డౌన్‌లో వచ్చిన షెర్మైన్ క్యాంప్‌బెల్ 14 పరుగులతో అజేయంగా నిలిచింది. క్వియానా జోసఫ్ వికెట్ రిబేయా ఖాన్‌కు దక్కింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఈ నెల 21వ తేదీన జరగనుంది.




## టాటా స్టీల్ మాస్టర్స్ చెస్‌లో గుకేశ్, అర్జున్ డ్రా

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్ గుకేశ్, అర్జున్ రెండో రౌండ్‌లో డ్రా చేసుకున్నాడు. స్లొవేనియాకు చెందిన వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో నెదర్లాండ్స్‌లోని విజ్క్ ఆన్ జీలో జరిగిన పోరులో గుకేశ్ పాయింట్ పంచుకున్నాడు. అలాగే ఇరిగేసి అర్జున్ రెండో రౌండ్‌ను డ్రాగా ముగించాడు. నెదర్లాండ్స్‌కు చెందిన అనీశ్ గిరితో జరిగిన గేమ్‌లో అర్జున్ పాయింట్ సంపాదించాడు. కాగా తొలి రౌండ్‌లో ఇరిగేసి అర్జున్ నిలువరించి అతనిపై పెంటేల హరికృష్ణ గెలిచాడు. ఇక ఆరంభంలో జరిగిన రౌండ్లో నెగ్గిన గుకేశ్ వ్లాదిమిర్ ఫెదోసీవ్‌తో జరిగిన రెండో రౌండ్‌ను డ్రా చేసుకున్నారు.

### మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో..

## నైజీరియా సంచలన విజయం

### న్యూజిలాండ్‌పై 2 పరుగుల స్వల్ప తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో హిస్టరీలో సంచలన విజయం నమోదైంది. వరల్డ్ క్రికెట్‌లో అత్యంత పటిష్ఠమైన న్యూజిలాండ్ జట్టును పసికూన నైజీరియా ఓడించింది. మహిళల అండర్ 19 వరల్డ్‌కప్-2025లో భాగంగా సోమవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో నైజీరియా అమ్మాయిల జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో నెగ్గి చరిత్ర సృష్టించింది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో సోమవారం న్యూజిలాండ్ నైజీరియా జట్లు తలపడ్డాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో 20 ఓవర్లు సాగాల్సిన ఆటను నిర్వాహకులు ఇరువైపులా 13 ఓవర్లకు కుదించారు.

తొలుత బ్యాటింగ్ చేసిన నైజీరియా మహిళల జట్టు 13 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 65 పరుగులు చేసింది. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 13 ఓవర్లు ఆడి 6 వికెట్లు నష్టానికి 63 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. అయితే చివరి 6 బంతుల్లో కివీస్ విజయానికి 9 పరుగులు అవసరమయ్యాయి. ఆ సమయంలో లిలియన్ ఉదేహ్ బంతి అందుకుంది. ఆఖరి ఓవర్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు చరిత్రాత్మక విజయం అందించింది. కాగా, అండర్ 19 టీ20 వరల్డ్‌కప్ హిస్టరీలో నైజీరియా జట్టుకు ఇదే తొలి విజయం కావడం విశేషం.

# వాణిజ్యం


## భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి

**న్యూఢిల్లీ, జనవరి 20:** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించిన ఒక సర్వే భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి వివరాలను వెల్లడించింది. సర్వే నివేదిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక వాతావరణం ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూలంగా ఉందని 75% కంపెనీలు భావిస్తున్నాయి. భౌగోళిక- రాజకీయ అనిశ్చితులు, అంతరాయం కలిగించిన సరఫరాల ద్వారా ఎదురయ్యే సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశంలో పెట్టుబడుల పట్ల ఈ సానుకూల సెంటిమెంట్ అలాగే ఉంది. సర్వేలో పాల్గొన్న 70శాతం కంపెనీలు 2026లో పెట్టుబడులు పెట్టనున్నాయని, అందుకే రాబోయే కొద్ది త్రైమాసికాల్లో ప్రైవేట్ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీతెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు, ఉపాధి, వేతన ధోరణులలో వృద్ధిని అంచనా వేయడానికి సిఐఐ పరిశ్రమ సర్వేను ప్రారంభించింది.



ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగాల కల్పన కూడా ఇటీవలి విధాన చర్చలలో కేంద్రంగా ఉంది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని దాదాపు 97శాతం సంస్థలు భావిస్తున్నాయని సర్వే ప్రాథమిక ఫలితాలు చూపిస్తున్నాయి. సర్వేలో పాల్గొన్న 79శాతం కంపెనీలు గత మూడేళ్లలో తమ శ్రామిక శక్తిని పెంచుకున్నట్లు తెలిపాయి. 2025-25 ఆర్థిక సంవత్సరంలో ఆశించిన ఉపాధివృద్ధికి సంబంధించిన ప్రశ్నపై, దాదాపు 97శాతం కంపెనీలు ఉపాధిని పెంచుతాయని భావిస్తున్నట్లు సూచించాయి. 42 నుంచి 46శాతం సంస్థలు ఉపాధిలో 10నుంచి 20శాతం పెరుగుదలను సూచించాయి. 31శాతం నుంచి 36శాతం మంది ఉద్యోగాలు 10శాతం పెరిగే అవకాశం ఉందని చెప్పారు. సిఐఐ యొక్క సర్వే నివేదిక ప్రకారం వచ్చేయేడాది తయారీ, సేవా రంగాలలో ప్రత్యక్ష ఉపాధి వృద్ధి 15 నుంచి 22శాతం ఉండవచ్చు. అయితే పరోక్ష ఉపాధి వృద్ధి 14శాతంఉండవచ్చు. సీనియర్ మేనేజ్‌మెంట్ పోస్టుల భర్తీలో సవాళ్లను కూడా సర్వే వెల్లడించింది. సీనియర్ మేనేజ్‌మెంట్ స్థానాలనుభర్తీ చేయడానికి ఒకటి నుంచి 6 నెలల మధ్య సమయం పడుతుందని సర్వే చేసిన చాలాసంస్థలు నివేదించాయి. రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులకు ఖాళీలను భర్తీ చేయడానికి తక్కువ సమయం అవసరం.

## అదానీ కేసులో వాదనలకు న్యాయ సంస్థలు రెడీ



**ముంబై, జనవరి 20:** అదానీగ్రూప్ ఇటీవల అమెరికాలో తనపై వచ్చిన ఆరోపణలను న్యాయబద్ధంగా ఎదుర్కొనేందుకు సిద్ధమైంది. ఈమేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ దాఖలు చేసిన సివిల్, క్రిమినల్ కేసులను నిర్వహించడానికి కిర్క్లాండ్ అండ్ ఎల్లిస్, క్విన్ ఇమ్మాన్యుయేల్ ఉర్కుహర్ట్ అండ్ సుల్లివాన్ ఎల్ఎల్పి అనే న్యాయసంస్థలను అదానీగ్రూప్ నియమించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సోలార్ ఎనర్జీ కాంట్రాక్టులు దక్కించుకునేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 250 మిలియన్ డాలర్లకుపైగా లంచాలు చెల్లించిందన్న ఆరోపణలున్నాయి. దాంతో అమెరికాలోని పెట్టుబడిదారులు కూడా ఎజిఆర్ఎల్‌లో ఇన్వెస్ట్ చేయడంతో కంపెనీపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి అమెరికాలోని ఎస్ఇసి, ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ప్రాథమిక దర్యాప్తు జరిపి సివిల్, క్రిమినల్ కేసులు పెట్టింది. వాటిని ఎదుర్కొనేందుకు అదానీ గ్రూప్ తాజాగా రెండు సంస్థలను నియమించింది. ఇవి కంపెనీపై వచ్చిన ఆరోపణలపై న్యాయబద్ధంగా అక్కడి కోర్టుల్లో సమాధానం చెప్పనున్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇసిఐ) నుంచి కాంట్రాక్టులు పొందడానికి ఎజిఇఎల్‌కు అనైతికంగా సాయపడడానికి భారత అధికారులకు లంచం ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, ఇతర ఎగ్జిక్యూటివ్‌లపై 2024 నవంబరు 21న అమెరికా అధికారులు అభియోగాలు మోపారు. ఈ ఆరోపణలు ఉన్నప్పటికీ గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వినీత్ ఎస్ జైన్‌లపై యుఎస్ ఫారిన్ కరప్షన్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సిపిఎ) ఉల్లంఘనలకు సంబంధించి అభియోగాలు మోపలేదని ఎజిఇఎల్ నొక్కి చెప్పింది. షికాగోలో ప్రధాన కార్యాలయం ఉన్న కిర్క్లాండ్‌అండ్‌ఎల్లిస్ అధికంగా వాణిజ్య వివాదాలు, మేధో సంపత్తి వ్యాజ్యాలు, వైట్-కాలర్ కేసుల్లో ప్రత్యేకత కలిగి ఉంది.

## లంచం ఆరోపణలపై మోతీలాల్ ఓస్వాల్ స్పందన



**ముంబై, జనవరి 20:** మోతీలాల్ ఓస్వాల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ కల్యాణ్ జ్యుయెలర్స్‌లో పెట్టుబడులకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా లంచం ఆరోపణలు ఎదుర్కొంటుంది. వీటిపై కంపెనీ స్పందించింది. ఆ ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఇవి నిరాధారమైనవని, దురుద్దేశపూరితమైనవని, పరువు నష్టం కలిగించేవిగా పేర్కొంది. కల్యాణ్ జ్యుయెలర్స్‌లో గణనీయమైన పెట్టుబడులు పెట్టడానికి ఎంఒఎఎంసి అధికారులు లంచం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పుకార్లు కల్యాణ్ జ్యుయెలర్స్ షేరు గణనీయంగా పతనం కావడానికి కారణమైంది. ఇది గత రెండు వారాల్లో సుమారు 37శాతం క్షీణించింది. ఈ తరుణంలో కంపెనీ స్పందించింది. ఈ ఆరోపణలను ఖండిస్తూ మోతీలాల్‌ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. స్వార్థ ప్రయోజనాలున్న వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పింది. ఇటీవల వచ్చిన లంచం ఆరోపణలు కూడా ఇందులో భాగమేనని స్పష్టం చేసింది. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. సమగ్రతకు, అత్యున్నత ప్రమాణాలు నిర్వహించడానికి కంపెనీ నిబద్ధతతో ఉంటుందని పేర్కొంది. ఈ నిరాధార ఆరోపణల వల్ల దశాబ్దాలుగా సంస్థ, నాయకత్వం నిర్మించుకున్న మంచి పేరును చెడగొట్టడానికి స్వార్థ ప్రయోజనాలు ఉన్న వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తెలిపింది. విశ్వసనీయ, అధికారికంగా ధ్రువీకరించిన సమాచార వనరులపైనే ఆధారపడాలని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వాటాదారులందరినీ కోరింది.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో బెంచ్‌మార్క్ సూచీలు రాణించాయి. ఇంట్రాడేలో దాదాపు 700 పాయింట్ల మేర సెన్సెక్స్ లాభపడగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన స్థిరపడింది. సెన్సెక్స్ ఉదయం 76,978.53 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 76,584.84-77,318.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 545.11 పాయింట్ల లాభంతో 77,073.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.55 పాయింట్ల లాభంతో 23,344.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.55 వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. జొమాటో, అదానీ పోర్ట్స్, టిసిఎస్, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 80 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2760 డాలర్ల వద్ద కొనసాగింది.



## లక్ష్మీ డెంటల్ 23% ప్రీమియంతో లిస్టింగ్

**ముంబై, జనవరి 20:** సోమవారం లక్ష్మీ డెంటల్ లిమిటెడ్ ఐపిఒ షేర్ మార్కెట్‌లో మంచి ఎంట్రీ ఇచ్చింది. 27 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అయిన తర్వాత లక్ష్మీ డెంటల్ దాని ఐపిఒ ధర రూ. 428 మించి 33 శాతం పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లక్ష్మీ డెంటల్ షేర్లు దాదాపు 27 శాతం ప్రీమియంతో ఒక్కో షేరుకు రూ.542 చొప్పున ట్రేడవుతున్నాయి. బిఎస్ఇలో ఈ స్టాక్ ఐపిఒ ధర కంటే 23.36 శాతం పెరుగుదలను సూచిస్తూ రూ.528 వద్ద ప్రారంభమైంది. లక్ష్మీ డెంటల్ షేర్లు లిస్టింగ్ అయిన గంటలో మరో 6 శాతం లాభపడ్డాయి. షేర్లు ఒక్కో షేరుకు రూ. 428 ఐపీఓ ధర నుంచి 32.64 శాతం పెరిగి రూ.567.70 వద్ద ట్రేడవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆ సమయంలో షేరు గరిష్టంగా రూ.584ను తాకింది. పబ్లిక్ ఆఫర్ కోసం బిడ్ వేయడానికి పెట్టుబడిదారులు మొగ్గు చూపడంతో లక్ష్మీ డెంటల్ ఐపిఒ 3రోజుల వేలం ప్రక్రియ ద్వారా బలమైన సబ్‌స్క్రిప్షన్ చూసింది. ఈ ఐపీఓకు మొత్తంగా 114 బిడ్లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు మంచి ఆసక్తిని కనబరిచారు ఇంకా వీరికి కేటాయించిన షేర్ల కంటే 75 రెట్లు ఎక్కువ బిడ్ వేశారు. సంస్థాగత పార్టిసిపెంట్లలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ వారి వాటా కంటే 110 రెట్లు ఎక్కువ ధరకు బిడ్ చేశారు. అధిక నికర విలువ కలిగిన నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ రెండు గ్రూపులను అధిగమించారు, వీరికి కేటాయించిన షేర్ల కంటే దాదాపు 148 రెట్లు బిడ్ వేశారు. గ్రే మార్కెట్‌లో అద్భుతమైన స్పందన ఈ ఐపిఒ పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన పొందింది. అలాగే 114.42 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. లిస్టింగ్ ముందు ఈఐపిఒ గ్రే మార్కెట్‌లో ట్రెండ్ అయ్యింది. అయితే లిస్టింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఆదివారం దాని గ్రే మార్కెట్ ప్రీమియం రూ.145. అంటే, గ్రే మార్కెట్ ప్రకారం 33.88శాతం ప్రీమియంతో రూ.573 వద్ద లిస్ట్ చేసి ఉండవచ్చు. అయితే, లిస్టింగ్ జిఎంపి కంటే కొంచెం తక్కువ ప్రీమియంతో జరిగింది. కంపెనీ లోన్స్ తిరిగి చెల్లించడానికి ఐపిఒ నుండి వచ్చిన డబ్బులో కొంత భాగాన్ని ఉపయోగిస్తుంది. కొత్త మెషినరీ కొనుగోలుకు కూడా కంపెనీ కొంత మొత్తాన్ని వెచ్చిస్తుంది. అంతేకాకుండా, కంపెనీ దాని అనుబంధ కంపెనీలో కూడా పెట్టుబడి పెట్టనుంది. మిగిలిన మొత్తం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించబడుతుంది.




## 'నో సిగ్నల్' ప్రసక్తే లేదు..

**ముంబై, జనవరి 20:** దేశంలో మొబైల్ సేవలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చినప్పటికీ మారుమూల గ్రామాల్లో ఇప్పటికీ సిగ్నల్ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్నిచోట్ల ఏదో ఒక నెట్‌వర్క్ సిగ్నల్ మాత్రమే వస్తుంది. వేరే నెట్‌వర్క్ సిమ్‌కార్డు వాడితే ఆ ఫోన్ మూగబోయినట్లే. ఒకపై మారుమూల ప్రాంతాల్లో ఇలాంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ సిమ్ కార్డులు వినియోగదారులు డిజిటల్ భారత్ నిధి కింద ఏర్పాటైన టవర్ల ద్వారా 4జి సేవలను పొందొచ్చు. దేశంలో గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు టెలికం సేవలు అందించాలన్న ఉద్దేశంతో డిజిటల్ భారత్ నిధి కార్యక్రమాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇంతకుముందు యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్‌గా దీన్ని వ్యవహరించే



వారు. దీన్నే డిజిటల్ భారత్ నిధిగా మార్పు చేశారు. ఇలా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు, ఆయా టెలికం సర్వీసు ప్రొవైడరుకు చెందిన వినియోగదారులకే సేవలించేవి. ఈ నేపథ్యంలో టెలికం మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ఇంట్రా సర్కిల్ రోమింగ్ సేవలను తాజాగా ప్రారంభించారు. డిబిఎన్ నిధులతో ఏర్పాటైన మౌలిక సదుపాయాలను పంచుకోవడానికి బిఎస్ఎన్ఎల్, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో ముందుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల వేర్వేరు నెట్‌వర్క్‌కు వేర్వేరు టవర్ల అవసరం లేకుండా, ఒకే టవర్ ద్వారా ఆయా టెలికం సంస్థల వినియోగదారులు 4జి సేవలను పొందొచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్లు దాదాపు 27 వేల టవర్లు ఉన్నాయని, 35,400 మారుమూల గ్రామాలు దీనివల్ల లబ్ధి పొందనున్నాయని చెప్పారు. కేవలం డిబిఎన్ నిధులతో ఏర్పాటైన టవర్ల వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.